

నిష్పక్షపాతం.. సత్యనిష్ఠ..
అంకితభావం..
ప్రజల మేలు కోసం చూపే తెగువ
పత్రికలకు అవశ్యం.



# ఆంధ్రపత్రిక

స్వాతంత్ర్య సమరానికి అక్షరాయుధాలు అందించిన ఏకైక దినపత్రిక - స్థాపితం 1914

విజయవాడ సంపుటి : 60 సంచిక : 33 • పేజీలు : 8 • ఆదివారం 3 నవంబరు 2024 • వెల : రూ. 5.00

Published from : Vijayawada| Visakhapatnam |Srikakulam | Rajahmundry|Kurnool|Guntur|Ongole| Nellore Tirupati


- ◆ రుషికొండలో ఉన్న సౌకర్యాలు ఎక్కడా చూడలేదు..
- ◆ ఒక వ్యక్తి స్వార్థం కోసమే రుషికొండ ప్యాలెస్ కట్టారు..
- ◆ గుండె చెదిరిపోయే నిజాలు బయటికొస్తున్నాయి...
- ◆ ఒక ముఖ్యమంత్రి విలాసం కోసం పర్యావరణం విధ్వంసం
- ◆ ఒక రాష్ట్ర ప్రభుత్వాన్ని అడ్డం పెట్టుకొని ఏ విధంగా చేయగలరో అనే దానికి ఇక్కడి పరిస్థితి ఒక ఉదాహరణ
- ◆ ప్రజాధనంతో ఇలాంటి భవనాలు కట్టుకోవడం దారుణం
- ◆ ఇలాంటి వ్యక్తులు రాజకీయాల్లో పనికివస్తారా? ప్రజలు ఆలోచించాలి





# ఈ భవనాలు అందరూ చూడాలి

◆ రుషికొండపై నిర్మించిన భవనాలను పరిశీలించిన సీఎం చంద్రబాబు

**విశాఖ,నవంబరు 2 (ఆంధ్రపత్రిక):** ఒక ముఖ్య మంత్రి విలాసం కోసం పర్యావర ణాన్ని విధ్వంసం చేసి ప్యాలెస్ కట్టుకోవడం ఎక్కడా చూ డలేదని సీఎం చంద్రబాబు ఆవే దన వ్యక్తం చేశారు.గత వైకాపా ప్రభు త్వం హయాంలో రుషికొండపై నిర్మించిన భవనాలను మంత్రులు, ఎమ్మెల్యేలతో కలిసి సీఎం చంద్ర బాబు పరిశీలించారు. అనం తరం మీడియాతో మాట్లాడా రు."ఎవరూ కలలో కూడా ఊహిం చనిది జరిగింది. ఒక వ్యక్తి విలాసవంతమైన జీవి తం కోసం ఏవి ధంగా కార్యక్రమాలు చేస్తాడనేది ఇక్కడి భవనాలు చూశాకే తెలిసింది. గుండె చెదిరిపోయే నిజాలు బయటకు వస్తున్నాయి. గతంలో.. మీ డియా, ఇతరులు మిగతా 7లో



## 25 నుంచి పార్లమెంట్ సమావేశాలు

- ◆ కీలక బిల్లులకు ఆమోదించే అవకాశం
- ◆ నవంబర్ 25 నుంచి డిసెంబర్ 20 వరకూ..
- ◆ 'వన్ నేషన్, వన్ ఎలక్షన్' ప్రతిపాదనపై చర్చలు..
- ◆ జమిలి ఎలక్షన్‌ను తీవ్రంగా వ్యతిరేకిస్తున్న ప్రతిపక్షాలు
- ◆ వక్ఫ్ సవరణ బిల్లుపై ఆమోద ముద్ర పడే అవకాశం
- ◆ పార్లమెంట్‌లో బిల్లును అడ్డుకుంటామని విపక్షాలు హెచ్చరిక



**న్యూఢిల్లీ,నవంబరు 2 :** పార్లమెంట్ శీతాకాల సమావేశాల నిర్వహణకు కేంద్ర ప్రభుత్వం సమా యత్తమవుతోంది. నవంబర్ 25 నుంచి డిసెంబర్ 20 వరకూ పార్లమెంట్ శీతాకాల సమావేశాలు నిర్వహించాలని కేంద్రం భావిస్తున్నట్లు తెలిసింది. 'వన్ నేషన్, వన్ ఎలక్షన్' ప్రతిపాదనపై ఈ శీతా కాల సమావేశాల్లో కీలకంగా చర్చించ నున్నారు. వక్ఫ్ సవరణ బిల్లు మిగతా 7లో

## బాంబు బెదిరింపుల వేళ..

### - ఎయిర్ ఇండియా విమానంలో పేలుడు పదార్థాలు




**న్యూఢిల్లీ, నవంబరు 2 :** దేశంలో వరుసగా బాం బు బెదిరింపులు వస్తున్న వేళ షాకింగ్ ఘట న చోటుచేసుకుంది. తాజాగా ఓ విమానంలో పేలుడు పదార్థాలు లభించడం తీవ్ర కలకలం సృష్టించింది. దుబాయ్ నుంచి దేశ రాజధాని ఢిల్లీకి వచ్చిన ఎయిర్ ఇండియా విమానంలో మిగతా 7లో

## ఎక్స్ ఉద్యోగులకు మస్క్ షాక్

**న్యూఢిల్లీ, నవంబరు 2 :** ప్రపంచ వ్యాప్తంగా లేఆఫ్స్ పర్వం కొనసాగుతోంది. కరోనా మహ మ్మారి వ్యాప్తి తర్వాత ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక మాంద్యం సంకేతాల నేపథ్యంలో దాదాపు అన్ని సంస్థలు తమ ఉద్యోగుల్ని ఎడాపెడా పీకేసిన విషయం తెలిసిందే. చిన్నా, పెద్ద కంపెనీలన్న తేడా లేకుండా అన్ని సంస్థలూ ఉగ్యోగులకు లేఆఫ్స్ ప్రకటించాయి. ఇప్పుడు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కారణంగా మిగతా 7లో



## కెనడా అధికారికి భారత్ సమన్లు

**న్యూఢిల్లీ, నవంబరు 2 :** ఖలిస్థానీ ఉగ్రవాది హర్దీప్‌సింగ్ నిజ్జర్ హత్య తర్వాత భారత్‌తో కయ్యానికి కాలు దువ్వుతోన్న కెనడా.. తన బుద్ధి మార్చుకోవడం లేదు. తాజాగా మరోసారి భారత్‌పై తీవ్ర వ్యాఖ్యలు చేసి తన అక్కసును వెళ్లగక్కింది.ఆ దేశ మంత్రి ఒకరు కేంద్ర హోం మంత్రి అమిత్ షాపై తీవ్ర ఆరోపణలు చేసింది. కెనడాలోని ఖలిస్తాన్ తీవ్రవాదులను లక్ష్యంగా చేసుకోవాలని మిగతా 7లో



## అమెరికా అధ్యక్ష ఎన్నికలు..






- ◆ జాతీయ అంతర్జాతీయ పరిణామాలపై ప్రకటనలు
- ◆ పోటాపోటీగా విమర్శలతో పదునెక్కుతున్న ప్రచారం
- ◆ మరి కొద్ది రోజుల్లో జరుగనున్న అమెరికా ఎన్నికలు

**వాషింగ్టన్,నవంబరు 2 :** అమెరికా అధ్యక్ష ఎన్ని కలు తారాస్థాయికి చేరుకున్నాయి. మరి కొద్ది రోజుల్లో ఎన్నిక జరుగనున్న నేపథ్యంలో ప్రధాన అభ్యర్థులు ట్రంప్, కమలా హారిస్ ప్రచారం ఉధృ తం చేశారు. తాజాగా దేశ ఆర్థిక విధానాలపై ప్ర కటనలు చేస్తున్నారు. విదేవాంగ మిగతా 7లో



## 11 నెలల్లోనే అభివృద్ధి పరుగులు

- ◆ బిజెపి రాష్ట్రాల్లో చీకట్లు.. మా రాష్ట్రంలో వెలుగులు
- ◆ 48 గంటల్లోనే రెండు వాగ్దానాలను నెరవేర్చాం
- ◆ మోదీ విమర్శలకు రేవంత్ ఘాటు సమాధానం

7లో

## మౌలిక సదుపాయాలన్నీ కల్పిస్తాం..!



- అమరావతి రైతులతో ప్రపంచ బ్యాంకు, ఏడీబీ ప్రతినిధుల భేటీ

**అమరావతి, నవంబరు 2 (ఆంధ్రపత్రిక):** రాజ ధాని అమరావతి రైతులతో సీఆర్‌డీఏ, ప్రపంచ బ్యాంకు, ఏడీబీ ప్రతినిధులు భేటీ అయ్యారు. రాజ ధానిలో చేపట్టే ప్రాజెక్టులపై రైతులతో అవగాహన సదస్సు నిర్వహించారు.రైతుల సందేహాల్లో సగం నివృత్తి చేసినట్లు మిగతా 7లో

## ఆధారాలు ఉంటే చూపండి

- పోలవరం ఎత్తు తగ్గిస్తున్నట్లు ఎవరు చెప్పారు?
- రాష్ట్ర ప్రజలకు జవాబుదారీగా ఉంటాం
- అంబటికి మంత్రి నిమ్మల సవాల్



**అమరావతి, నవంబరు 2 (ఆంధ్రపత్రిక):** అబ ద్ధాలు ఆడటంలో వైకాపా నేత, మాజీ మంత్రి అం బటి రాంబాబుది అందె వేసిన మిగతా 7లో

## గప్పాలు కొట్టడం ఆపండి

- ◆ ప్రజా సమస్యలపై దృష్టి పెట్టండి...
- ◆ విద్యుత్ ఛార్జీలు వెంటనే తగ్గించాలి
- ◆ 5వ తేదీన రాష్ట్రవ్యాప్త ఆందోళనలు
- ◆ కూటమి ప్రభుత్వంపై షర్మిల మండిపాటు



**అమరావతి,నవంబరు 2 (ఆంధ్రపత్రిక):** వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డికి చెందిన సరస్వతి పవర్ ఇండస్ట్రీస్ వ్యవ హారం మొన్నటి వరకు మిగతా 7లో

## ఉభయ తెలుగు రాష్ట్రాల్లో కార్తీక శోభ



- ◆ ఆలయాల్లో కార్తీకమాసం సందర్భంగా ప్రత్యేక పూజలు
- ◆ తెల్లవారు జామునే నదుల్లో భక్తుల పుణ్యస్నానాలు..
- ◆ ప్రముఖ శైవక్షేత్రాలకు పోటెత్తిన భక్తులు...
- ◆ దీపాలతో కళకళలాడుతున్న ముక్కంటి ఆలయాలు

**అమరావతి,నవంబరు 2 (ఆంధ్రపత్రిక):** ఉభయ తెలుగు రాష్ట్రాల్లో కార్తీక శోభ సంతరించుకుంది. శనివారం నుంచి కార్తీక మాసం ప్రవేశంతో శైవా లయాలు కిటకిటలాడాయి. అలాగే నదీతీరాలు, సముద్ర తీరాల్లో పవిత్ర స్నానాలకు ప్రజలు చేరుకున్నారు. నదీతీర మిగతా 7లో



## విజయనగరంలో ఎమ్మెల్సీ ఎన్నికలు

- ◆ ఎమ్మెల్సీ ఎన్నికకు మొదలైన హడావుడి
- ◆ స్థానిక సంస్థల కోటా ఎమ్మెల్సీ ఎన్నికకు షెడ్యూల్ విడుదల
- ◆ 4వ తేదీ నుంచి 11వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ
- ◆ ఈ నెల 28న ఎన్నికలు

**విజయనగరం,నవంబరు 2 (ఆంధ్రపత్రిక):** విజ యనగరం స్థానిక సంస్థల కోటా ఎమ్మెల్సీ ఎన్ని కకు హడావుడి మొదలైంది. శనివారం నుంచి ఎన్నికలకు సంబంధించిన మిగతా 7లో

## లోకేశ్ అమెరికా పర్యటన విజయవంతం




- ◆ త్వరలో ఆంధ్రప్రదేశ్‌కి భారీగా పెట్టుబడులు..
- ◆ వారం రోజులపాటు అమెరికాలో పర్యటించిన లోకేశ్
- ◆ రాష్ట్రానికి పెట్టుబడులే లక్ష్యంగా లోకేశ్ అమెరికా పర్యటన
- ◆ ఎపిలో పెట్టుబడులకు దిగ్గజ కంపెనీలు ముందుకు వస్తాయా...?

**అమరావతి, నవంబరు 2 (ఆంధ్రపత్రిక):** రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అమెరికా పర్యటన విజయవంతంగా ముగిసింది. గత వారం రోజులుగా అమెరికాలో మంత్రి పర్య టించారు. రాష్ట్రా నికి పెట్టుబడులే లక్ష్యంగా లోకే ష్ అమెరికా పర్యటన మిగతా 7లో

ఒరులేయని యొనరించిన నరవర యప్రియము తన మనంబున కగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్

ఆంధ్రపత్రిక

వ్యవస్థాపకులు: దేశోద్ధారక విశ్వదాత శ్రీ కాశీనాధుని నాగేశ్వరరావు పంతులు

# అదానీ - అంబానీ

ఆ మధ్య ఇద్దరు వ్యాపార సామ్రాజ్య సార్వభౌములు కలిశారు.ఇద్దరూ కలిసి వాటాలు పంచుకున్నారు. ఓ ప్రాజెక్టు విషయంలో మొదలైన ఈ భాగస్వామ్య బంధం ముందు ముందు ఎలా సాగుతుందో అనే ఉత్కంఠ వ్యాపార ప్రపంచంలో మొదలైంది.ముఖ్యంగా, మనదేశంలో ఈ అనూహ్య పరిణామం పెద్ద వార్తగా మొదలై,చర్చల పరంపరను సృష్టిస్తోంది.నేడు కలిసిన ఆ ఇద్దరూ నిన్నటి వరకూ వ్యాపార ప్రత్యర్ధులు.నెంబర్ :1 స్థానం కోసం నువ్వా? నేనా? అని పోటీపడినవారు.ఇప్పుడు మొదలైన ఈ బంధంతో కలిసి వ్యాపారం చేయనున్నారు. ఆ ఇద్దరూ అంబానీ -అదానీ.ఓ పవర్ ప్రాజెక్టు విషయంలో వీరిద్దరి మధ్య భాగస్వామ్యం కుదిరింది. మధ్యప్రదేశ్ లోని అదానీకి చెందిన మహాన్ ఎనర్జన్ లిమిటెడ్ లో రిలయన్స్ 5కోట్ల విలువైన ఈక్విటీ షేర్లను కొనుగోలు చేసింది. దీని ద్వారా అదానీ పవర్ ప్రాజెక్టులో రిలయన్స్ 26 శాతం వాటా దక్కించుకుంది.500మెగావాట్ల విద్యుత్ ను తమ సొంత అవసరాలకు రిలయన్స్ వినియోగించుకోనుంది.ఈ ఇద్దరు దిగ్గజాలు ఎన్నో ఏళ్ళుగా వేర్వేరు వ్యాపారాల్లో కొనసాగుతున్నప్పటికీ,అగ్రస్థానాన్ని అధిరోహించడం కోసం ఎవరి శైలిలో వారు పోటీపడుతున్నారు. ఆయిల్, గ్యాస్,రిటైల్,టెలికాం విభాగాలలో ముఖేష్ అంబానీ విజయపరంపరతో ముందుకు వెళ్తున్నారు .ఇన్ఫ్రా, పోర్టులు, ఎయిర్ పోర్టులు, మైనింగ్ వ్యాపారాలలో అదానీ అఖండంగా సాగుతున్నారు. మీడియా, పునరుత్పాదాక ఇంధన రంగాలలో ఇద్దరూ పోటీపడుతున్నారు.ఆసియాలోని సంపన్నులలో అందరి కంటే అగ్ర భాగాన నిలవాలన్నది ఇద్దరి సంకల్పం.ఇప్పుడు ఈ ప్రాజెక్టుతో ఇద్దరికీ వియ్యం కుదిరినా, కయ్యం ఉండదని చెప్పలేం.వీరి వియ్యాలు -కయ్యాలు ఎలా ఉన్నా, వీరి వల్ల మనదేశానికి ఏదైనా మేలు జరిగితేనే జాతికి నిజమైన ప్రయోజనం.భారత్ ను నెంబర్ :1 గా నిలబెట్టడం కోసం వీరిద్దరూ కలిసి ప్రయత్నిస్తే అందరూ హర్షిస్తారు.ఇద్దరూ గుజరాతీలే. ఇద్దరిదీ ఒకటే సామాజిక వర్గం దిల్లీ పెద్దల ఆశీస్సులు ఇద్దరికీ పుష్కలంగానే వుంటాయి. కాకపోతే, నరేంద్రమోదీ సారథ్యంలోని బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, ప్రధాని మోదీ ఆశీస్సులు అదానీకే ఎక్కువ ఉన్నాయనే ప్రచారం బలంగానే వుంది.ఈ పదేళ్ల బిజెపి పాలనలో ఆదానీ అందనంత ఎత్తుకు ఎదిగిపోయారన్నది వాస్తవం.ప్రస్తుతం ఆయన ప్రపంచంలోనే 15వ అత్యంత సంపన్నుడుగా నిలుస్తున్నాడు.అంబానీల వలె ఈయనది కూడా దాదాపు ఒకే రకమైన నేపథ్యం.చిన్న వ్యాపార వాతావరణం నుంచే వచ్చారు.2014 నుంచి 2023 వరకూ బండి బాగానే నడిచింది కానీ, హిండెన్ బర్గ్ రిపోర్ట్ వ్యవహారంతో వివాదాల్లోకి వెళ్లారు.ఈ అంశంలో సుమారు 30శాతం సంపదను ఆయన కోల్పోయారని వార్తలు వచ్చాయి.ఈ అంశం మన పార్లమెంట్ ను కుదిపేసింది.ప్రతిపక్షాలు అధికార పార్టీని నిలదీయడానికి తీవ్ర ప్రయత్నాలు చేశాయి.ఆదానీకి అన్నిరకాలుగా అండగా నిలిచి,అభివృద్ధి చేసిన ప్రధానమంత్రి నరేంద్రమోదీ సమాధానం చెప్పాలని కాంగ్రెస్ నానా యాగీ చేసింది.రిలయన్స్ కు ఒకప్పుడు అధికారంలో వున్న కాంగ్రెస్ పెద్ద అండగా నిలిచిందనే పుకార్లు వున్నాయి.మొత్తంగా చూస్తే రిలయన్స్,అదానీ సంస్థలకు ఏలినవారి అండదండలు మెండుగా వున్నాయని, ఈ నేపథ్యంలో, సంప్రదాయ వ్యాపార సంస్థలుగా ఎన్నో ఏళ్ళ పాటు ఎంతో ప్రతిష్ఠను సొంతం చేసుకున్న టాటా, బిర్లా గ్రూపులు ఈ రేసులో వెనుకబడిపోయాయని ఎందరో అనుకున్నారు.ముఖేష్ అంబానీ కంటే గౌతమ్ అదానీ సుమారు 5ఏళ్ళ చిన్నవారు.ఎం.బి.ఏ.,చదువుతూ,వ్యాపారం కోసం, అంబానీ చదువు మధ్యలో వదిలేశారు.బి.కామ్ చదువుతూ అదానీ రెండో సంవత్సరం తర్వాత చదువు మానేశాడు. చదువుల సంగతి ఎట్లా వున్నా, ఇద్దరూ వ్యాపారంలో బాగా రాణించారు,ఇంకా రాణిస్తూనే వున్నారు. "వ్యాపారంలోనూ, రాజకీయాలలోనూ శాశ్వత శత్రువులు, మిత్రులు ఉండరు " అంటారు.వీరిద్దరి మధ్య మిత్రత్వమే వికసించి వికాస భారతానికి మూలస్థంభాలుగా నిలవాలని ఆకాంక్షిద్దాం.భారతదేశానికి ఏమాత్రం అప్రతిష్ఠ రాకుండా ఆర్థిక సామ్రాజ్యాలు నిర్మించాలని, దేశ ప్రజకు వీరిరువురి కార్యకలాపాలు ఎంతో ఉపయోగపడాలని ఆశిద్దాం.ఎన్డీఏ ప్రభుత్వం మళ్ళీ అధికారంలోకి వచ్చినా, నిన్నటి వరకూ వున్నంత బలం బిజెపికి లేదు,ప్రధాని నరేంద్రమోదీకి లేదు.మరోపక్క విపక్ష ఇండియా కూటమి బలం గణనీయంగా పెరిగింది.మన్ మోహన్ సింగ్ ప్రధానమంత్రిగా వున్న సమయంలో రిలయన్స్ కు కాంగ్రెస్ ప్రభుత్వం, అధినేత్రి సోనియాగాంధీ పెద్దఎత్తున సహకారం అందించారనే ప్రచారం పెద్దఎత్తున సాగింది.ఇప్పుడు వీరిద్దరికీ ఈ పక్షాల సహకారం,సంపదసృష్టి ఎలా ఉండబోతాయో?ముఖ్యంగా తెలుగు రాష్ట్రాలకు, అందునా ఆంధ్రప్రదేశ్ కు ఈ ఇద్దరి వల్ల ఏమేరకు లాభం జరుగుతుందో వేచిచూద్దాం.

# సర్వేలో సమగ్రత లోపించరాదు

ఓ దశాబ్దం క్రితం తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడ్డ తరవాత...కెసిఆర్ ముఖ్యమంత్రి అయ్యాక సమగ్ర సర్వే అనేది ఒకటి చేపట్టారు. అప్పుడు ప్రజలకు సంబంధించిన పూర్తి వివరాలను సేకరించారు. ఇప్పుడు మరోమారు కులగణన చేపట్టబోతున్నారు. ఆనాటి సర్వే వివరాలు ఏమయ్యాయో అని నేటి ప్రభుత్వం చెబుతోంది. సర్వే వివరాలను కూడా ఏం చేశారో నాటి కెసిఆర్ సర్కార్ లోని అధికారులు కూడా చెప్పడం లేదు. ప్రభుత్వం అంటే ఇది కాంగ్రెస్, కెసిఆర్ వ్యవహారం కాదు. ఇది ప్రజలకు సంబంధించిన వ్యవహారం . ఆనాడు సర్వేలో పాల్గొన్న అధికారులు ఉన్నారు. ఆ వివరాలు ఏమయ్యాయో నిలదీయాలి. అలాగే సర్వ ఏ వివరాలను పబ్లిక్ డాక్యుమెంట్ చేయాలి. కంప్యూటర్‌లో నిక్షిప్తం చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకుని రావాలి. ప్రభుత్వాలు తమ ఇష్టానుసారంగా కార్యక్రమాలు చేపట్టడం, దాచి పెట్టడం సరికాదు. రోజు ట్విట్టర్ లేదా, మీడియా ముందు అనేక విషయాలు పంచుకుంటున్న కెటిఆర్, హరీష్ రావులు, వారి అనుచరగణం ఆనాటి సర్వే వివరాలను వెల్లడించాలి. ఎక్కడ ఏం చేశారో చెప్పాలి. ఇది ప్రజల డిమాండ్‌గా గుర్తించాలి. ఎందుకంటే ప్రభుత్వం బిసి కులగణనతో మారో మారు జనంలోకి వెళుతున్న వేళ గతంలో చేపట్టిన సర్వే వివరాలను వెల్లడించాలి. ఇదేమీ రహస్య డాక్యుమెంట్ కాదని గుర్తించాలి. అలాగే ఇది తమ వ్యక్తిగతం అనుకోవడానికి కూడా లేదు. దేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈనెల 6వ తేదీ నుంచి ఇంటింటికి సమగ్ర సర్వే కు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధపడింది. సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కులాల సర్వే ఆధారంగా కులగణనను చేపట్టనుంది. ఈ నేపథ్యంలోనే దీనికోసం ప్రభుత్వం అన్ని ఏర్పాట్లను చేస్తోంది. అందులో భాగంగా ఇప్పటికే బిసి కమిషన్, పిసిసి ఎవరి స్థాయిలో వారు సమావేశాలు నిర్వహిస్తున్నారు. పనిలో పనిగా సర్వేలో అన్న వివరాఉల రాబట్టాలి. కులాలతో పాటు,ప్రజల ఆర్థిక స్థితిగతులు, నిరుద్యోగులు సంఖ్య, అక్షరాస్యుల సంఖ్య, రేషన్ కార్డుల వివరాలు ఇలా మొత్తం వివరాలు సేకరించాలి. దీంతో ప్రజలకు ఏ పథకం అందాలో..అందకూడదో కూడా తెలుసుకునే అవకాశం వస్తుంది. ప్రజల సొమ్ముతో అనేక పథకాలు ప్రవేశ పెట్టిన ప్రభుత్వం..అవి సక్రమంగా పేదలకు అందుతున్నాయో లేదో కూడా తెలుసుకోవాలి. దుబారా అవుతుంటే గుర్తించాలి. ఇందిరమ్మ ఇళ్లు ఇసతామంటున్న క్రమంలో ఇళ్లు లేని వారి ఆర్థిక స్థితిగతులను కూడా గుర్తించాలి. ఈ సర్వే దేశానికి దిక్సూచి కావాలని కోరుకుంటున్న సిఎం రేవంత్ అందుకు అనుగుణంగానే సర్వేకు సంబంధించిన విధివిధానాలు ఉండేలా చూసుకోవాలి.అన్ని జిల్లాల్లో ఈ సర్వేపై సమావేశాలు నిర్వహించి కాంగ్రెస్ శ్రేణులను అందుకు సమాయత్తం చేయాలి. పిసిసి అధ్యక్షుడు ఇప్పటికే అన్ని జిల్లాల డిసిసి అధ్యక్షులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ నేపథ్యంలోనే డిసిసి అధ్యక్షులు, మంత్రులు,ఎంపిలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, పోటీ చేసిన అభ్యర్థులు,టిపిసిసి ఆఫీస్ బేరర్లు, కార్పొరేషన్ చైర్మన్‌లు, వ్యవసాయ మార్కెట్, దేవాలయ, గ్రంథాలయ కమిటీలు, సీనియర్ నాయకులు కూడా సర్వేలో పాల్గొని ఆయా జిల్లాల్లో కులగణన ప్రాధాన్యత, ప్రచార అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి. కులగణన కోసం ప్రభుత్వం ఇప్పటికే జీఓ నెం 199 ద్వారా బిసి కమిషన్ చైర్మన్‌గా నిరంజన్‌ను, రాపోలు జయ ప్రకాశ్, తిరుమలగిరి సురేందర్, బాల లక్ష్మిలను మెంబర్లుగా నియమించింది. ఇక రాష్ట్ర ప్లానింగ్ డిపార్ట్ మెంట్‌ను నోడల్ డిపార్ట్ మెంట్‌గా ప్రకటిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలో వెనుకబడిన తరగతులు, ఎస్సీ, ఎస్టీ పౌరులతో పాటు ఇతర బలహీనవర్గాల అభ్యున్నతి కోసం వివిధ సామాజిక ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ అవకాశాలపై ప్రణాళికలు రచ్చించి వాటిని అమలు చేయడం కోసం ఫిబ్రవరిలోనే శాసనసభలో ఈ సర్వే కోసం ప్రభుత్వం ఏకగ్రీవ తీర్మానం చేసింది. ఇంటింటికి సమగ్ర సర్వే ,కులగణనను సంబంధించిన ప్రశ్నావళిని ప్రభుత్వం విడుదల చేసింది. మొత్తం 56 ప్రధాన ప్రశ్నలతో పాటు 19 అనుబంధ ప్రశ్నలతో కలిపి మొత్తం 75 ప్రశ్నలను ఖరారు చేసింది. పార్ట్-1లో యజమాని, కుటుంబ సభ్యుల వ్యక్తిగత వివరాలకు సంబంధించి 58 ప్రశ్నలుండగా పార్ట్-2లో కుటుంబ వివరాలకు సంబంధించి 17 ప్రశ్నలున్నాయి. మొత్తం 7 పేజీల్లో వీటిని పూరించాల్సి ఉంటుంది. కుటుంబ యజమానితో పాటు కుటుంబంలోని సభ్యుల వ్యక్తిగత వివరాలను ప్రభుత్వం సేకరించనుంది. పార్ట్-1లో వ్యక్తిగత వివరాల్లో మతం, సామాజిక వర్గం, కులం, ఉప కులంతో పాటు మాతృభాష, వైవాహిక స్థితి, పాఠశాల రకం, విద్యార్హత, ఉద్యోగం, ఉపాధి, కుల వృత్తి, వార్షిక ఆదాయం, ఐటి రిటర్న్, స్థిరాస్తులు, ధరణి పాసుబుక్ నెంబర్, రిజర్వేషన్‌తో పొందిన ప్రయోజనాలు, గత ఐదేళ్లలో ప్రభుత్వం నుంచి లబ్దిపొందిన సంక్షేమ పథకాల పేర్లు, రాజకీయ నేపథ్యం, వలస వివరాలను సేకరిస్తారు. ఇందులో ఇంకా ఏమైనా వివరాలు అవసరమో గుర్తించాలి. ఈ గణన తెలంగాణ అభివృద్ధికి కేంద్రంగా కావాలి. ప్రభుత్వానికి ఓ సమగ్రమైన నివేదికలా ఉండాలి. ఏ కార్యక్రమం చేపట్టాలన్నా, పథకాలు రచించాలన్నా ఇదో నిఘంటువులా ఉండాలి. ఇకపోతే కుటుంబ వివరాలు పార్ట్-2లో నమోదు చేస్తారు.

# సామ్యవాదం పసుమర్తి జీవనవేదం

"తప్పులు అందరూ చేస్తారు.అయితే త్యాగాలు మాత్రం అతికొద్ది మంది మాత్రమే చేస్తారని" ప్రఖ్యాత కథ, నవలా రచయిత "రాచకొండ విశ్వనాథ శాస్త్రి" అన్నారు. ఇందులో రెండో కోవకు చెందిన మహానుభావుడు, మానవతామూర్తి మన పసుమర్తి రామారావు."పురుషులందు పుణ్యపురుషులు వేరయా" అన్నట్టు ఆయన ప్రతి వారి హృదయంలో సుస్థిర స్థానాన్ని పదిలపర్చుకున్నారు. అతని త్యాగమయ జీవితమే అతనిని అత్యున్నత శిఖరాలకు చేర్చింది అనటంలో ఎలాంటి సందేహం లేదు. పేదలకు న్యాయం అందించడం కోసమే తన జీవితాన్ని అంకితమొనర్చిన ధన్యజీవి మహామనీషి పసుమర్తి రామారావు."పేద, బడుగు,బలహీన వర్గాల వారికి ఉచితంగా న్యాయ సేవలందించిన న్యాయవాదుల్లో ఎందరెందరికో ప్రేరణగా నిలిచిన మహానుభావుడాయన".ఆ రోజుల్లో కళింగాంధ్రలో పేరు మోసిన న్యాయవాదులలో ఆయనది ఎప్పుడూ అగ్రతాంబూలమే. ఏ కేసును చేపట్టినా సరే విజయకేతనం ఎగరాల్సిందే. ఆయన మేధస్సు,వాదనాపటిమ అలాంటిది. ఇప్పటికీ పాతతరం వారు అడ్వకేట్లు అనే అంశం ప్రస్తావనకు వస్తే పసుమర్తి వారిని తలచుకుంటారు.50 వసంతాల పాటు వకీలు వృత్తిలో ఉండి పెనుసంచలనాలు,ప్రభంజనాలు సృష్టించారు.పౌర హక్కుల అణచివేతలు జరిగినప్పుడు సంబంధిత వ్యాజ్యాలలో ప్రఖ్యాత పౌరహక్కుల న్యాయవాది కన్నాభిరావ్ తో కలిసి వాదించారు. జాతీయ, అంతర్జాతీయ రాజకీయ, ఆర్థిక, సాంఘిక విషయాల గురించి ఎన్నో ప్రామాణిక గ్రంథాలను అధ్యయనం చేసి అవగాహన చేసుకున్నారు. మెడికో లీగల్ కేసులకు సంబంధించి అవసరమైన వైద్య గ్రంథాలను ఆమూలాగ్రం అవుపోశన పట్టిన మేధావి.ఎన్నో క్లిష్టమైన క్రిమినల్ కేసుల్లో తన వాద నైపుణ్యంతో విజయం సాధించారు.ఆంగ్ల భాషలో సైతం అనర్గళంగా మాట్లాడేవారు. సామ్యవాద సిద్ధాంతాలను విశ్వసించడం, సమర్ధించడమే కాకుండా తు.చ తప్పకుండా ఆచరించిన మహానుభావుడాయన. రామారావు 1925 అక్టోబర్ 31న ఒడిశా గంజాం జిల్లా దిగువహండి ఊరిలో జన్మించారు. "లలి తాంబ, కనకరాజుల" నోములపంటగా ఈ భువిపై వెలసిన ధన్యజీవి. విజయనగరం ఎం.ఆర్ కళాశాలలో బి.ఎ డిగ్రీని పూర్తి చేశారు. మద్రాసు ప్రెసిడెన్సీ కళాశాలలో బి.ఎల్ డిగ్రీని చదివి అత్యున్నత శ్రేణిలో ఉత్తీర్ణులయ్యారు.1952 మే 10న సోంపేట వేదికగా వీరమాతతో ఆయనకు పెళ్లయింది. పేరుకి తగ్గట్టుగానే భర్తకి వీరతిలకందిద్ది విజయంతో తిరిగి రమ్మని పంపించిన వీరవనితగా పేరుప్రఖ్యాతులను పొందింది.సార్థక నామధేయురాలు. ఈమె తమ ఇంటికి అతిథులుగా వచ్చిన వారందరికీ ఆకలిని తీర్చి,వారికి గౌరవ, మర్యాదలందించి భర్తకు తగిన భార్యగా పేరు తెచ్చుకున్న మహిళామణి. ఈయనకు మొత్తం ముగ్గురు కుమారులు.కరమ్ చంద్,రామ్ మనోహర్, రాజేష్.వీరంతా తండ్రికి తగిన పుత్రులుగా పేరు తెచ్చుకున్నారు.పసుమర్తి రామారావు ఒడిశాలో జన్మించినా శ్రీకాకుళం వేదికగానే ఆయన జీవితం ఉజ్వలంగా సాగింది. తొలుత పార్వతీపురం లో మేనమామ అయ్యగారి మోహనరావు వద్ద జూనియర్ న్యాయవాదిగా



ప్రాక్టీసు చేశారు.ఆ పిమ్మట శ్రీకాకుళంలో శాశ్వత నివాసం ఏర్పరచుకుని న్యాయస్థానంలో ప్రాక్టీసునుకొనసాగించారు. నైతిక విలువలకు కట్టుబడి, వృత్తిని దైవంగా భావించి, జీవితాన్ని దిగ్విజయంగా కొనసాగించారు.ఆయన హెచ్చు భాగం పీడిత, తాడిత వర్గాలకు చెందిన కేసులకే ప్రథమ ప్రాధాన్యత నిచ్చారు. ఎల్.ఐ.సితో పాటు వాణిజ్య బ్యాంకులకు సంబంధించిన అధికారులు, సిబ్బంది తమ సమస్యల్ని ఆయనకు నివేదించి పరిష్కారం పొందే ఉదాహరణలు ఎన్నో ఉన్నాయి.ఇక విజయనగరం జిల్లా శ్రీరాంసాగర(గరివిడి) కర్మాగారం కార్మికులకు, యాజమాన్యానికి ఎదురైన ఆర్థిక, తదితర వివాదాలకు సంబంధించి శ్రామి కుల పక్షానే నిలబడి వాదించి కృతకృత్యులయ్యారు. ఎంతో మంది జూనియర్ న్యాయవాదులను ప్రముఖ లాయర్లుగా తీర్చిదిద్దిన ఘనత ఆయనకే దక్కుతుంది. ఎన్నెన్నో గుప్తదానాలను చేసి,అభినధ దానకర్ణునిగా పేరు పొందారు. ఆయన అనర్గళంగా ఆంగ్లములో చేసిన వాదోపవాదాలను విని పలువురు జడ్జిలు ఆయన ప్రతిభాపాటవాలను చూసి నివ్వెరపోయేవారు. ఆయన ఆంగ్లభాషలో మాట్లాడిన కొన్ని పదాలు శ్రావ్యంగా ఉండటంతో జడ్జిలు సైతం ఆ పదాలను మరలా అడిగి తిరిగి చెప్పించుకొని వినేవారు అంటే ఆయనకు ఆంగ్లభాషపై ఉన్న పట్టును, సాధికారతను, అభిమానాన్ని అవగతం చేసుకోవచ్చు.ఇలా ఆదర్శ న్యాయవాదిగా ఎనలేని గుర్తింపు పొందిన రామారావు రాజకీయ రంగంలో కూడా తనదైన ముద్ర వేసుకొని గమనం సాగించారు. ప్రముఖ సోషలిస్టు నాయకులైన నాటి జయప్రకాశ్ నారాయణ్,రామ్ మనోహర్ లోహియా పిలుపు మేరకు విద్యార్ధి ఉద్యమాల్లోను, స్వాతంత్ర్య సమరంలో పాల్గొన్నారు.సంస్థానాధీశుల కుటుంబానికి చెందిన పి.వి.జి.రాజు (విజయనగరం)తో కలిసి కళింగ సీమలో సోషలిస్టు ఉద్యమ నిర్మాణానికి, పటిష్టతకు అహర్నిశలు తీవ్రంగా కృషి చేశారు. కాలక్రమంలో పి.వి.జి.రాజు కాంగ్రెస్ పార్టీలో చేరారు.అయితే పసుమర్తి సోషలిస్టు పార్టీలోనే కొనసాగారు. రామమనోహర్ లోహియాతో కలిసి ఎన్నికల ప్రచారాల్లో ముమ్మరంగా పాల్గొన్నారు. మరో విశేషమేమిటంటే జయప్రకాశ్ నారాయణ్ ఆయన ఇంటికి అతిథిగా విచ్చేశారు. కాలగమనంలో సోషలిస్టుపార్టీ జనతా పార్టీలో విలీనమైంది.ఆ తరువాత రామారావు శ్రీకాకుళం జిల్లా జనతాపార్టీ ఉపాధ్యక్షునిగా, అధ్యక్షునిగా పనిచేశారు. రాగద్వేషాలకు అతీతంగా సమర్థుడైన నాయకునిగా పేరు తెచ్చుకున్నారు. జయప్రకాశ్ నారాయణ్ తరహాలోనే అధికార పదవుల కోసం ఎగబడలేదు.కార్మికలోక శ్రేయస్సుకు, శ్రామికలోక సంక్షేమానికి, పౌరహక్కుల సాధనకు రేయింబవళ్ళు కృషి చేశారు. గిరిజనోద్యమాల్లో, నక్సల్స్ ఉద్యమాల్లో ప్రాణాలను కోల్పోయిన పంచాది నిర్మల, కృష్ణమూర్తి వంటి వారి పిల్లలకు విద్యాభ్యాసం, పోషణకు గాను తగు ఆర్థిక సహాయాన్ని ఉదారంగా అందజేసిన గొప్ప వ్యక్తి ఆయన.వీటితో పాటు మరెందరో నిరుపేద విద్యార్థులను ఆదుకున్నారు.నాటి కేంద్ర ప్రభుత్వం అత్యవసర పరిస్థితిని(1975-77)విధించిన నేపథ్యంలో రామారావు తీవ్రంగా ప్రతిఘటించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పలు ఉద్యమాల్లో పాల్గొన్నారు. లౌకిక భావాలను అనుసరించేవారు. మత మౌఢ్యంపై తిరుగుబాటు బావుటా ఎగురవేశారు.మరో విశేషమేమిటంటే..వరకట్న,బాల్య వివాహాలను వ్యతిరేకరించి ప్రజలను చైతన్య పరుస్తూ వివిధ అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. వరకట్నం తీసుకుని పెళ్ళిళ్ళు చేసుకునే వారి కార్యక్రమాలకు వెళ్లేవారు కాదు. ఇలా తన వ్యక్తిగత జీవితంలో కూడా సామ్యవాద సిద్ధాంతాలకు పెద్ద పీట వేసే వారు. మాటల మాంత్రికుడే కాదు చేతలతో ప్రతిభను నిరూపించుకున్న దార్శనికుడు. మంచికి నిలువెత్తు నిదర్శనం మన పసుమర్తి రామారావు.ఒక వీరుడు మరణిస్తే వేయి మంది వీరులు ఉద్భవిస్తారు అన్నట్టు,అలాంటి గొప్ప వారి మరణం రోజున పుట్టి జన్మను సార్థకం చేసుకున్న మహానుభావుడు మన పసుమర్తి రామారావు.2006 జనవరి 12న తూర్పు దిక్కుకు మరో పేరుగా ఖ్యాతి గడించిన, ప్రగతిశీల రచయిత అలిశెట్టి ప్రభాకర్ జయంతి రోజునే పసుమర్తి ఈ దృశ్య ప్రపంచం నుంచి వీడి వెళ్లారు. అయినప్పటికీ అతని సేవలు, త్యాగాల ద్వారా మనం దరి మనస్సుల్లో ఎప్పటికీ చిరస్మరణీయులే. వారి అడుగు జాడ లు నేటి, భవిష్యత్తు సమాజానికి వెలుగు దారులు. ఆ ప్రేరణతో మనం సాగాలి మునుముందుకు.**(నవంబరు 3న ఆదివారం, ఉదయం 10గంటలకు శ్రీకాకుళం హోటల్ బ్లూఎర్త్‌లో పసుమర్తి రామారావు శత జయంతి ఉత్సవాలు ప్రారంభమవుతాయి)..**



వ్యాసకర్త లలితారెడ్డి

# అమూల్య భారతరత్నం అమర్త్య సేన్

భారత దేశం గర్వించదగిన శాస్త్ర వేత్తలలో ప్రముఖులు అమర్త్యసేన్.ఆయన భారతీయ తత్త్వ శాస్త్రవేత్త, ఆర్థిక శాస్త్రంలో నోబెల్ బహుమతి స్వీకరించిన తొలి భారతదేశపు ఆర్థిక శాస్త్రవేత్త. 1998లో కరువు, మానవ అభివృద్ధి సిద్ధాంతము, సంక్షేమ ఆర్థిక శాస్త్రము, పేదరికమునకు కారణములు, పొలిటికల్ లిబరలిజంలలో చేసిన విశేష కృషికి 1999 లో నోబెల్ బహుమతి లభించింది. 1933 నవంబర్ 3న బెంగాల్‌లోని శాంతినికేతన్ లో జన్మించిన అమర్త్య సేన్ 1941లో ఉన్నత పాఠశాల విద్య ఢాకాలో పూర్తి చేసుకొన్నారు. 1947లో దేశ విభజన తర్వాత భారత దేశానికి తిరిగివచ్చి విశ్వభారతి, ప్రెసిడెన్సీ కళాశాలలలో అభ్యసించారు. కేంబ్రిడ్జిలోని ట్రినిటి కళాశాలలో 1956 గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకున్నారు. 1959లో పి.హెచ్.డి పట్టా పుచ్చుకున్నారు.సేన్ మాతామహుడు క్షితిమోహన్ సేన్ మధ్యయుగ చరిత్రలో పండితుడు. ఆయన రవీంద్రనాథ్ టాగూర్ కు సన్నిహితుడు. సేన్ తల్లి అమితా సేన్, తండ్రి అశుతోష్ సేన్. తండ్రి ఢాకా విశ్వ విద్యాలయంలో రసాయన శాస్త్రము బోధించేవారు. 1971 లో ఆయన లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్‌లో ఎకనామిక్స్ ప్రొఫెసర్‌గా చేరారు. అక్కడ 1977 వరకు బోధించాడు. 1977 నుండి 1988 వరకు, ఆక్స్ఫర్డ్ విశ్వ విద్యాలయంలో బోధించారు. అక్కడ మొదట ఎకనామిక్స్ ప్రొఫెసర్, నఫీల్డ్ కాలేజీ ఫెలో, తరువాత పొలిటికల్ ఎకానమీ ప్రొఫెసర్, ఫెలో ఆల్ సోల్స్ కళాశాల, ఆక్స్ఫర్డ్ 1980 నుండి 1987 లో, సేన్ థామస్ డబ్ల్యూ. లామోంట్ యూనివర్సిటీ ఎకనామిక్స్ ప్రొఫెసర్‌గా హార్వర్డ్‌లో చేరారు. 1998 లో కేంబ్రిడ్జ్‌లోని మాస్టర్ ఆఫ్ ట్రినిటీ కాలేజీగా నియమించ బడ్డారు. ఆక్స్ఫర్డ్ కళాశాల యొక్క మొదటి ఆసియా వాసిగా అధిపతి అయ్యారు . జనవరి 2004 లో, సేన్ హార్వర్డ్‌కు తిరిగి వచ్చారు.సంక్షేమ ఆర్థిక శాస్త్రం, సామాజిక ఎంపిక సిద్ధాంతం , ఆర్థిక మరియు సామాజిక న్యాయం, కరువు యొక్క ఆర్థిక సిద్ధాంతాలు , నిర్ణయ సిద్ధాంతం, అభివృద్ధి ఆర్థిక శాస్త్రం, ప్రజారోగ్యం మరియు దేశాల శ్రేయస్సు యొక్క చర్యలకు సేన్ కృషి చేశారు. సంక్షేమం వైపు, పేదరికం, నిరుద్యోగం వైపు అమర్త్య సేన్ కృషి అమోఘమైనది. సంక్షేమ అర్థశాస్త్రం వైపు దృష్టి సారించి ప్రజలకు కనీస అవసరాలు ఎలాగో ప్రజాస్వామిక హక్కులు కూడా అంతే ముఖ్యమని ఉద్ఘాటించాడు. ప్రపంచంలోని అన్ని దేశాలు తమతమ రక్షణ బడ్జెట్‌ను తగ్గించాలని హితవు పలికారు. పేదరిక స్థాయిని నిర్ధారించడానికి అమర్త్య సేన్ సోషల్ ఛాయిస్ అనే నూతన సూత్రీకరణను ప్రవేశపెట్టారు. పేదరికానికి, కరువుకు ప్రధాన కారణం ఆహార ధాన్యాల కొరత కాదని, ఉపాధి లేక పోవడంతో ప్రజల వద్ద కొనుగోలు శక్తి లేక పోవడమే ప్రధాన కారణమని



తమ అధ్యయనాల ద్వారా నిరూపించారు. ప్రాథమిక విద్య, ఆరోగ్యం ఏ దేశ అభివృద్ధిలో నైనా కీలక పాత్ర వహిస్తాయని ఉద్ఘాటించారు. నీతిశాస్త్రం, తత్వశాస్త్రాల వెలుగులో అభివృద్ధి అర్థశాస్త్రానికి కొత్త రూపం చేర్చారు.1943లో బెంగాల్ లో కరువు సంభవించి నప్పుడు అప్పటి బ్రిటీష్ ప్రభుత్వం నియమించిన ఎంక్వైరీ కమిషన్... సకాలంలో వర్షాలు లేక పోవడం, బర్మా నుండి ధాన్యం దిగుబటి కాకపోవడం వంటి కారణాలను చూపించగా, అమర్త్యసేన్ దానికి పూర్తిగా విరుద్ధమైన కారణాలను అర్థశాస్త్ర పరంగా విశ్లేషించారు. కరువు అనేది ఆహారం లేకపోవడం వల్లనే కాదు, ఆహారాన్ని పంపిణీ చేసే యంత్రాంగాల్లో నిర్మించిన అసమానతల నుండి అని వాదించారు. ఆహార ధరలను పెంచిన పట్టణ ఆర్థిక వృద్ధి కారణంగా బెంగాల్ కరువు ఏర్పడిందని, తద్వారా వేతనాలు అందనపుడు లక్షలాది మంది గ్రామీణ కార్మికులు ఆకలితో చనిపోతారని సేన్ వాదించారు.సంక్షేమ అర్థశాస్త్రానికి కొత్త రూపం ఇచ్చారు. కరువు కారణాలపై ఆయన చేసిన ముఖ్యమైన పనితో పాటు, ఐక్యరాజ్య సమితి అభివృద్ధి కార్యక్రమం ప్రచురించిన " మానవ అభివృద్ధి నివేదిక " ను రూపొందించడంలో అభివృద్ధి ఆర్థిక శాస్త్రంలో సేన్ చేసిన కృషి గణనీయమైన ప్రభావాన్ని చూపింది. పౌరులు ఓటు వేసే సామర్థ్యాన్ని కలిగి ఉండాలంటే, వారు మొదట "విధులు" కలిగి ఉండాలని, ఈ "విధులు" విద్య లభ్యత వంటి చాలా విస్తృతమైనవని, ఎన్నికలకు రవాణా వంటి ప్రత్యేకమైనవి ఉండాలని, అలాంటి అడ్డంకులు తొలగించ బడినప్పుడు మాత్రమే పౌరుడు స్వేచ్ఛా వాతావరణంలో మనగలరని వివరించారు. జిడిపి లేదా తలసరి ఆదాయం వంటి కొలమానాలపై దృష్టి పెట్టడం కంటే, వ్యక్తులు అనుభవించే నిజమైన స్వేచ్ఛను అభివృద్ధి చేసే ప్రయత్నంగా అభివృద్ధిని చూడాలని సేన్ వాదించారు. రాజకీయ స్వేచ్ఛలు, ఆర్థిక సౌకర్యాలు, సామాజిక అవకాశాలు, పారదర్శకత హామీలు మరియు రక్షణ భద్రత అనే ఐదు నిర్దిష్ట రకాల స్వేచ్ఛలను సేన్ వివరించారు.రాజకీయ స్వేచ్ఛలు ప్రభుత్వంలో స్వరం కలిగి ఉండటానికి, అధికారులను పరిశీలించగల సామర్థ్యాన్ని సూచిస్తాయి. ఆర్థిక సౌకర్యాలు మార్కెట్‌లోని వనరులు మరియు మార్కెట్ విధానం రెండింటికీ సంబంధించినవి. దేశంలో ఆదాయం మరియు సంపదపై ఏదైనా దృష్టి పెడితే ప్రజలకు ఆర్థిక సౌకర్యాలు పెరుగుతాయి. సామాజిక అవకాశాలు ప్రజలకు ఆరోగ్య సంరక్షణ లేదా విద్య వంటి ప్రయోజనాలను అందించే సంస్థలతో వ్యవహరిస్తాయి, వ్యక్తులు మంచి జీవితాలను గడపడానికి వీలు కల్పిస్తాయి. పారదర్శకత హామీలు వ్యక్తులు కొంతవరకు నమ్మకంతో మరియు పరస్పర పరిజ్ఞానం గురించి సంభాషించడానికి అనుమతిస్తాయి. రక్షణ భద్రత అనేది సామాజిక భద్రత వలల వ్యవస్థ, ఇది పేదరికంతో బాధపడుతున్న సమూహాన్ని భయంకరమైన దు:ఖానికి గురిచేస్తుంది. అని నిర్దిష్ట స్వేచ్ఛలను సేన్ వివరించారు. పేదవారికి ఆర్థిక పరిస్థితులను మెరుగు పర్చడానికి ఉపయోగ కరమైన సమాచారాన్ని అందించే పేదరికాన్ని కొలిచే పద్ధతులను సేన్ రూపొందించారు.ప్రేమ పునాదిగా పంచబడే న్యాయం ఒడంబడిక ద్వారా పంచబడే న్యాయం కంటే విలువైనదని, అశోకుడు బుద్ధిస్టు సూత్రాలపై ఏర్పరచిన రాజ్యంలో 'ప్రజాసంక్షేమం బలంగా అంతర్లీనమై ఉంటుందని, అక్బర్ సెక్యులర్ న్యాయ పునాదులు వేసిన చక్రవర్తి అని, సర్వమత సమానత్వ సూత్రీకరణను రూపొందించిన తాత్వికుడని, ఇటలీలో 1600 సంవత్సరంలో బ్రూనోను మత విశ్వాసాలను ధిక్కరిస్తూ హేతుబద్ధ ఆలోచనలను ప్రకటించినందుకు సజీవంగా కాల్చి చంపుతున్న కాలంలోనే... అక్బరు అద్భుత లౌకిక జాతీయ వాదానికి పునాదులు వేసాడని, భగవద్గీత లోని కృష్ణుని యుద్ధ నీతి పాజిటివ్ న్యాయ సిద్ధాంతం కాగా. గాంధీ అహింసలోనే హింసావాదం దాగి ఉందని అమర్త్య సేన్ అభిప్రాయాలు వ్యక్తం చేశారు.1998లో అత్యున్నతమైన నోబెల్ బహుమతి స్వీకరించారు.1999లో భారత ప్రభుత్వపు భారత రత్న అవార్డుకు ఎంపికైనారు. 2000లో లియోంటీఫ్ ప్రైజ్, 2000లో అమెరికా దేశపు ఐసెన్ హోవర్ మెడల్ పొందారు.

రామ కిష్టయ్య సంగనభట్ల

# భయం వద్దు ఆత్మవిశ్వాసమే హద్దు

మనిషి భయం వీడాలి నమ్మకమే జీవితానికి పునాది కావాలి ఆత్మవిశ్వాసం మనచేతుల్లోనే ఉంటుందిఅది అదృశ్య శక్తి కాదు ఆకస్మికంగా రాదుకొంటే మార్కెట్లో దొరకదుమనం చేసే పనులతో అది క్రమంగా పెరుగుతుందిఆత్మవిశ్వాసం పెంచే మార్గాలు సానుకూల దృక్పథం ఉన్నవ్యక్తులతో కలిసి వుండడంభయాన్ని వీడాలి ముందడుగు వేయాలినిరాశ నిస్పృహలకు తావియ్యకు పట్టుదలే పెట్టుబడి కావాలి చిన్న చిన్న విజయాలకు సన్నిహితులతో స్నేహితులతో కలిసిసంబరాలు చేసుకోండిప్రతిదానికీ నో చెప్పే వారిని విస్మరించండిమీ వైఫల్యాలకు కారణాలు మీలోనే వెతకండి వైఫల్యాలనుపరులపై తోయద్దునిందలు అభినందనలుగా స్వీకరించండిఎవరో వస్తారని ఏదో చేస్తారని ఎదిరిచూసి వెనుకబడద్దు కన్న కలలునిజం చేసుకునేఅవకాశం మన చేతుల్లోనే వుందిమన మీద నమ్మకమేమన విజయానికి ఆయుధం మన విశ్వాసమేమనలో దాగి వున్ననిద్రాణమై ఉన్న ప్రతిభను ఆసక్తులను పెంచిమనం ముందడుగువేసేలా చేస్తుంది





స్వశక్తిని నమ్ముకోనేను చేయగలనుఅని మనసుకు చెప్పుకోఫీల్ గుడ్ హార్మోన్ ఇచ్చేఉత్సాహంతో కార్యాచరణకు ఉపక్రమిస్తే ఊహలునిజమౌతాయి"వాట్ యూ థింక్ ""యూ బికమ్"అంటే అర్థం అదేమన గురించి మనంఎలా ఆలోచిస్తే అలాజరుగుతుందివిశ్వాసమే విజయానికిపునాదినిన్ను నీవు నమ్ముకోప్రగతి పథంలో ముందుకు సాగిపో..

నేదునూరి కనకయ్య

# గ్రామీణ ప్రాంత విద్యార్థులు జూడో ఆటలో జాతీయ స్థాయికి చేరడం చాలా సంతోషంగా ఉంది

## జాతీయస్థాయి జూడో క్రీడాకారులకు నగదు పురస్కారం రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత





**చెన్నేకొత్తపల్లి నవంబరు 2 (ఆంధ్రపత్రిక) :** గ్రామీణ ప్రాంత విద్యార్థులు జూడో క్రీడలో జాతీయ స్థాయికి వెళ్లడం చాలా సంతోషంగా వున్నదని, నా వంతు సహాయకరంగా రూ, 20 వేళా రూపాయులను జూడో క్రీడలో ఎంపికైన విద్యార్థుల కు నగదును ఇచ్చానని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ అన్నారు. శనివారం రాప్తాడు నియోజకవర్గ ములోని రామగిరి మండలంలోని నసనకోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల తో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా ఆమె హాజరయ్యారు. ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ మాట్లాడుతూ మా సొంత మండల మైన రామగిరి మండలములోగల మాయొక్క సొంత గ్రామ పం చాయతీ కేంద్రమైన నసనకోట లో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు జూడో క్రీడలో జాతీయ స్థాయికి చేరుకోవడం చాలా గర్వంగా వున్నదని అన్నారు.గత రెండు సంవత్సరాల నుండి జాతీయ స్థాయి జూడో పోటీలలో పాల్గొన్న నసనకోట జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులను ప్రోత్సహించటానికి రాప్తాడు ఎమ్మెల్యే శ్రీమతి పరిటాల సునీతమ్మ రూ, 20వేల రూపాయలు నగదును అందించి ఉదారతను చాటుకున్నారు. అదే విదంగా జూడో మాట్స్, జూడో డ్రెస్ లను అందించేందుకు సహకరి స్తామని మాటిచ్చారు. అందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సిబ్బంది కృతజ్ఞతలు తెలియచేసారు. జాతీయస్థాయి జూడో పోటీలలో అక్టోబర్ నెల 4 నుండి 8వరకు గుజరాత్ లో జరిగిన అండర్14 స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన పోటీలలో 25కేజీల విభాగంలో జయసింహ రజత పథకం, 40కేజీల విభాగంలో కావ్య నాల్గవ స్థానంలో నిలిచి నసనకోట పాఠశాల కీర్తిని జాతీయస్థాయిలో మారుమ్రోగేలా చేసారు. అదేవిధంగా అండర్17స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో శ్రీకాళహస్తిలో జరిగన రాష్ట్రస్థాయి పోటీలలో ం90కేజీల విభాగంలో ముద్దుకృష్ణ బంగారు పతకాన్ని సాధించి జాతీయస్థాయిలో జమ్మూ కాశ్మీర్ లో నవంబర్ 5నుండి 8వరకు జరిగే జూడో పోటీలలో పాల్గొంటున్నాడు. 73కేజీల విభాగంలో విజయరాజు వెండి పథకాన్ని సాధించాడు. వీరితో పాటు గత రెండు సంవత్సరాల నుండి నసనకోట విద్యార్థులు తేజస్విని, మేనక, రఘురామ్ తదితరులు జాతీయస్థాయి జూడో పోటీలలో పాల్గొన్నారు.వీరందరినీ అభినందించారు.

# రైల్వే బ్రిడ్జి క్రింద ఉన్న నీటిని వెంటనే తొలగించాలి

## సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన

## మున్సిపాలిటీ ఆర్వోకు వినతిపత్రం ఇచ్చిన సీపీఎం పార్టీ నాయకులు



**ధర్మవరం నవంబరు 2 (ఆంధ్ర పత్రిక) :** ధర్మవరం మున్సిపాలిటీ పరిధిలోని రైల్వే బ్రిడ్జి క్రింద నిల్వ ఉన్న నీటిని వెంటనే తొలగించాలని డిమాండ్ చేస్తూ శనివారం సి పి ఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమా న్ని సీపీఎం పార్టీ పట్టణ కార్యదర్శి ఎ మారుతి ఆధ్వర్యంలో నిర్వహించారు. వారు మాట్లాడుతూ గాంధీనగర్ రైల్వే అండర్ గ్రౌండ్ బ్రిడ్జి దగ్గర వాటర్ నిలవడంతో ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారని ప్రజలు ఇబ్బంది పడుతున్న అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు పట్టించుకోకపోవడంతో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన తెలియజేయడం జరిగింది అన్నారు.గాంధీ నగర్ రైల్వే అండర్ గ్రౌండ్ బ్రిడ్జి కింద వాటర్ నిలిచిపోయి మురిగిపోయిన వాటర్ లో వాసన వస్తున్న ప్రజలకు వేరే దారిలేక తప్పనిసరి పరిస్థితుల్లో అదే దారిలో ప్రయాణించడం జరుగుతుంది. దుర్వాసనకి చాలామంది వాహనదారులు చాలా ఇబ్బంది పడుతున్నారు అయినా కూడా వేరే దారి లేక ఆ దారి వైపే కొత్తపేట. రామ్ నగర్. రైల్వే స్టేషన్ తారకరామాపురం. గుట్టకింద పల్లి. అదే రోడ్డు గుండానే అనంతపురం కూడా పోవడానికి మెయిన్ రోడ్ కాబట్టి ఇప్పుడైనా అధికారులు నిర్లక్ష్యం చేయకుండా వెంటనే ధర్మవరం పట్టణ రైల్వే అండర్ గ్రౌండ్ రోడ్డు లలో నీటి నిలువ లేకుండా చూడవలసిన బాధ్యత అందుకు సంబంధించినటువంటి ప్రభుత్వాధికారులదే ఇప్పటికైనా పట్టణంలోని ప్రధానమైనటువంటి రైల్వే అండర్ బ్రిడ్జి లు మీద దృష్టి పెట్టి ప్రజలకు ఇబ్బంది లేకుండా చేయాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన తెలియజేస్తూ మున్సిపల్ అధికారి ఆర్ఓ రాజేశ్వరి గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి ఏ మారుతి సీనియర్ నాయకులు ఎస్హెచ్ భాష జేవీ రమణ. అయూబ్ ఖాన్. ఎస్ఎఫ్ఐ నాగార్జున. హరి. వెంకట స్వామి. లాజర్. వాహనదారులు తదితరులు పాల్గొన్నారు

# ప్రయాణికులు అకాల మృత్యువాత పడితే కుటుంబాలు వీధిన పడతాయి

## ప్రజల ప్రాణ రక్షణ కొరకే తారు రోడ్ల గుంతలు పూడ్చివేత

## ప్రభుత్వ ధ్యేయం ప్రజల సంక్షేమమే..

## రాష్ట్ర ముఖ్యమంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు

## రాష్ట్ర వైద్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్






**ధర్మవరం నవంబరు 2 (ఆంధ్రపత్రిక) :** ప్రజలు వాహన చోదకులు, గుంతల మయమైన రోడ్లలో ప్రయాణం చేయడం వలన ఎంతో మంది అకాల మృత్యువాత పడుతున్నారని, మరికొంతమంది అవిటీ వారిగా అవుతున్నారని, వీరి కుటుంబాలు వీధిన పడడంతో పాటుగా ఆర్థికంగా, మానసికగా ఎంతగానో దిగజారుతున్నారని రాష్ట్ర వైద్య శాఖామంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. శనివారం. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా రోడ్లలో ఏర్పడిన గుంతలను పుడ్చే పనిని ఎన్ను కున్నారు. అందులో భాగంగానే రాష్ట్ర వైదే శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ కూడా తన నియోజకవర్గ కేంద్రమైన ధర్మవరం పట్టణములో ఉన్న మార్కెట్ యార్డు వద్ద, అలాగే దామాజిపల్లి నుండి తాడిపత్రి కి వెళ్లే ఆర్ అండ్ బి శాఖ అధికారులు వేసిన తారు రోడ్డులలో ఏర్పడిన గుంతలను పూడ్చే పనిని ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి పాత్రికేయుల తో మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి కుటుంబం ఎంతో సంతోషంగా ఉండాలని, ఏ ఒక్కరు కూడా రోడ్డు ప్రమాధాలలో మృతి చెందకుడదన్న ఉద్దేసంతో, రాష్ట్రంలో ఆర్థిక లేమి ఉన్నప్పటికీ ,ప్రజల ప్రాణ రక్షణ కొరకు, రోడ్లలో ఏర్పడిన గుంతలును పూడ్చి, ప్రయాణిం చడానికి ప్రయాణీకులు నరక కూపం నుండి తప్పించి, వారు సురక్షితంగా ప్రయాణం చేసి, కుటుంబాలకు చేరుకొని కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలన్న ఉద్దేసంతో ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు వెంటనే రూ 820 కోట్ల రూపాయలను విడుదల చేసారని , ఆయన యొక్క మానవీయ గుణానికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలువు తున్నానని అన్నారు. గుంతల మయమైన రోడ్డు ప్రమాధాలలో ఎంతో మంది తమ ప్రాణాలను పోగొట్టుకున్నారని వారి కుటుంబ సభ్యుల దుఃఖం నివారించేలేనిదని మంత్రి అన్నారు. మరి కొంతమంది ప్రమాదాల కారణంగా అవిటీ వారిగా తయారు అయ్యారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ పాపం గత ప్రభుత్వానిదే అన్నారు. రాష్ట్రంలో ఏర్పడిన ఎన్డీఏ కూటమి ప్రభుత్వ లక్ష్యం ప్రజల సంక్షేమమే అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైద్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్,అలాగే జనసేనపార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి, అలా వివిధ శాఖలకు చెందిన అధికారులు, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కార్మిక సంక్షేమ బోర్డును పునరుద్ధరించా

## ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్. నాగ సుబ్బారెడ్డి. జిల్లా అధ్యక్షులు గుంటి వేణుగోపాల్. డిమాండ్ చేశారు

## కడప లేబర్ ఆఫీస్ లో సీనియర్ అసిస్టెంట్ సుప్రియకు వినతి పత్రం ఏఐటీయూసీ నాయకులు సమర్పించారు



**కడప నవంబరు 2 (ఆంధ్రపత్రిక) :** శనివారం కడప నగరంలోని డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ ఆఫీస్ లో సీనియర్ అసిస్టెంట్ సుప్రియ వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్ నాగ సుబ్బారెడ్డి. జిల్లా అధ్యక్షులు గుంటి వేణుగోపాల్ మాట్లాడుతూ కనీసవేతన బోర్డు, ఈఎస్ఐ బోర్డు పిఎఫ్ బోర్డు భవననిర్మాణ కార్మిక బోర్డు మొదలగు బోర్డులు ఏర్పాటు చేయలేదన్నారు. 2020 నుండి అన్ని రకాల కార్మిక బోర్డులు ఏర్పాటు చెయ్యక పోవడం వల్ల 73 రకాల షెడ్యూలలో పనిచేస్తున్న లక్షలాది కార్మికులకు కనీస వేతనం అందక వేలాది రూపాయలు నష్టపోతున్నారన్నారు. భవననిర్మాణ కార్మికులకు వేలాది క్లెయిమ్స్ పరిష్కారం కాకుండా లక్షలాది రూపాయలు నష్టపోతున్నారు. అనేక మంది కార్మికులకు పిఎఫ్ ఈఎస్ఐ అందక జీవితానికి భద్రత లేకుండ పోయిందన్నారు.లేబర్ సంక్షేమ బోర్డు లేక పోవడం వల్ల ఉద్యోగ బద్రత లేకుండా సంక్షేమ ఫలాలు అందకుండా అనేక ఇబ్బందు పడుతున్నారు. సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రత్యక్ష ఆందోళనకు దిగుతామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ కడప నగర ప్రధాన కార్యదర్శి ఉద్దె.మద్దిలేటి. తదితరులు పాల్గొన్నారు.

# పలు పోలీస్ స్టేషన్లను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు




**కడప నవంబరు 2 (ఆంధ్రపత్రిక) :** జిల్లాలోని కడప తాలూకా, సైబర్ క్రైమ్ సెల్, సెంట్రల్ క్రైమ్ స్టేషన్, పెండ్లిమర్రి పోలీస్ స్టేషన్లను జిల్లా ఎస్.పి వి.హర్షవర్ధన్ శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు.కడప తాలూకా పోలీస్ స్టేషన్ లో సిబ్బందితో మాట్లాడి వారి విధుల గురించి అడిగి తెలుసుకున్నారు. సి.సి.టి.ఎన్.ఎస్, కోర్ట్ కానిస్టేబుళ్ల తో మాట్లాడి వారి వృత్తి పరంగా ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకుని మరింత సమర్ధవంతంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. పలుసూచన లు చేశారు.స్టేషన్ లో ఉన్న సిబ్బంది లో నైపుణ్యాలను గుర్తించి వారికి తగిన విధులు కేటాయించాలని తాలూకా సి.ఐ వెంకటేశ్వర్లు ను ఆదేశించారు. విచారణలో ఉన్న కేసుల పురోగతిని కడప తాలూకా సి.ఐ వెంకటేశ్వర్లును అడిగి తెలుసుకున్నారు. త్వరితగతిన విచారణ పూర్తిచేయాలని ఆదేశించారు. మహిళలపై నేరాలు, సైబర్ నేరాలపై విద్యా సంస్థల్లో అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు.స్టేషన్ లో రికార్డులను పరిశీలించారు. రికార్డులను అప్ డేట్ గా ఉంచుకోవాలని ఆదేశించారు.జిల్లా పోలీస్ శాఖ రూపొందించిన చెక్ లిస్టు మేరకు ప్రతి కేసుకు సంబంధించిన వివరాలు సి.డి ఫైల్ లో ఉంచి దర్యాప్తు ప్రక్రియ సజావుగా జరిగేలా, దర్యాప్తు నైపుణ్యం పెంపొందించుకునేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.సైబర్ క్రైమ్ సెల్ ను తనిఖీ చేశారు. సిబ్బంది విధుల గురించి అడిగి తెలుసుకున్నారు. సోషల్ మీడియా లో అసత్యాలు, అభ్యంతరకర పోస్టులు పెట్టేవారిపై నిఘా ఉంచి చర్యలు తీసుకోవాలని సోషల్ మీడియా ఇంచార్జ్ ఇన్స్పెక్టర్ ఎస్.ఎం.అలీ ని ఆదేశించారు. సైబర్ నేరాలపై బాధితుల ఫిర్యాదులపై సత్వరం స్పందించాలని ఆదేశించారు. సెంట్రల్ క్రైమ్ స్టేషన్ ను తనిఖీ చేశారు. చోరీ కేసులను త్వరితగతిన ఛేదించాలని ఆదేశించారు. సస్పెక్ట్ షీట్ రికార్డులను అప్ డేట్ చేసి డేటా ను కంప్యూటర్ లో నిక్షిప్తం చేయాలని ఆదేశించారు.పెండ్లిమర్రి లోని కడప రూరల్ సర్కిల్ కార్యాలయం, పెండ్లిమర్రి పోలీస్ స్టేషన్ లో రికార్డులను పరిశీలించారు.బహిరంగ మద్యపానం జరిగే ప్రదేశాలను గుర్తించి దాడులు నిర్వహించి కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. బహిరంగ మద్యపానం జరిగే ప్రదేశాలను క్రీడలకు అనువుగా తయారు చేసి యువతను షటిల్, వాలీబాల్, క్రికెట్ తదితర క్రీడలు ఆడేలా ప్రోత్సహిస్తే ఆయా ప్రదేశాల్లో బహిరంగంగా మద్యం సేవించేందుకు ఎవరూ సాహసించరని జిల్లా ఎస్.పి గారు పేర్కొన్నారు. బహిరంగ మద్యపానం అరికట్టడం వల్ల నేరాల శాతం గణనీయంగా తగ్గిందన్నారు. రోడ్డు భద్రత నిబంధనలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, హెల్మెట్, సీట్ బెల్ట్ ప్రాధాన్యత వాహనదారులు గుర్తించి వాహనాలు నడిపే సమయంలో వాటిని తప్పనిసరిగా ధరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఫిర్యాదు దారుల ఫిర్యాదులపై సరైన రీతిలో క్షుణ్ణంగా విచారణ జరిపి నిర్దిష్ట సమయంలో పరిష్కరించాలని ఆదేశించారు.పెండింగ్ కేసులను త్వరితగతిన విచారణ పూర్తి చేయాలని ఆదేశించారు.కేసుల పరిశోధనలో సిబ్బందిని కూడా భాగస్వాములను చేసి వారిలో నైపుణ్యాలను పెంపొందించాలని సూచించారు.అసాంఘిక కార్యకలాపాలైన మట్కా గ్యాంబ్లింగ్ లలో పాల్గొనేవారిపై బైండ్ ఓవర్ కేసులతో పాటు పి.డి యాక్ట్ ప్రయోగించేందుకు తగిన ప్రతిపాదనలు పంపాలని ఆదేశించారు. కొత్తగా రూపొందించిన బి.ఎన్.ఎస్ చట్టాల మేరకు రికార్డులను నిర్వహించాలని ఆదేశించారు. పాత నేరస్థులు, సస్పెక్ట్ ల తో వ్యక్తిగతంగా మాట్లాడి వారి జీవన విధానం, డబ్బు ఎలా సంపాది స్తున్నారో అడిగి తెలుసుకోవాలన్నారు. నేరాల్లో పాల్గొంటున్నారా లేదా అనే సమాచారాన్ని వారితో మాట్లాడి తెలుసుకోవాలని ఆదేశిం చారు. వారి కార్యకలాపాలపై నిఘా ఉంచాలన్నారు. నేర సమీక్షా సమావేశంలో, ప్రతి రోజు తాము ఇచ్చే ఆదేశాలను క్రింది స్థాయి సిబ్బందికి తెలియచేయాలని ఆదేశించారు. ఆదేశాలకు అనుగుణం గా సిబ్బంది విధులు నిర్వర్తించేలా చూడాలని ఎస్.ఐ లను ఆదేశించారు. స్టేషన్ ఆవరణను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పారిశుధ్యంపై తగిన చర్యలు తీసుకోవాలన్నారు. వారంలో ఒక రోజు పిటిక్ వర్క్ లో భాగంగా స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చూడాలన్నారు.విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా ప్రతి రోజు గ్రామాలకు వెళ్లి రోజులో సగ భాగం ప్రజలతో ముఖాముఖి మాట్లాడి సమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకు కృషి చేసి ప్రజలకు మరింత మెరుగైన సేవలందించాలని ఆదేశించారు. ఆయా గ్రామాలలో అసాంఘిక కార్యక్రమాల కు పాల్పడే వారి కార్యకలాపాలపై నిఘా ఉంచాలని జిల్లా ఎస్.పి ఆదేశించారు.జిల్లా ఎస్.పి వెంట కడప డి.ఎస్.పి ఎ.వెంకటేశ్వర్లు, కడప తాలూకా సి.ఐ వెంకటేశ్వర్లు, ఎస్.ఐ తాహిర్ హుసేన్, సోషల్ మీడియా ఇంచార్జ్ ఇన్స్పెక్టర్ ఎస్.ఎం.అలీ, సి.సి.ఎస్ ఇన్స్పెక్టర్ చాంద్ బాషా, కడప రూరల్ సి.ఐ చల్లని దొర, పెండ్లిమర్రి ఎస్.ఐ జి.మధుసూదన్ రెడ్డి, సిబ్బంది ఉన్నారు.

# ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి విరాళం అందజేత



**హిందూపురం, నవంబరు 2 (ఆంధ్రపత్రిక) :** పట్టణ పరిధిలోని సడ్లపల్లిలో నిర్మిస్తున్న ఆంజనేయస్వామి ఆలయ నిర్మాణానికి సడ్లపల్లి కి చెందిన బుస శ్రీనివాస్ రెడ్డి రూ.25,116లు, బస వనపల్లి నారాయణ రెడ్డి రూ. 10,116లు, సడ్లపల్లి శ్రీరామి రెడ్డి రూ. 11,116ల విరాళం ఆలయ కమిటీ సభ్యులకు శనివారం అంద జేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ఆంజనేయ స్వామి ఆలయాన్ని పునరుద్ధరిస్తూ నూతనంగా నిర్మించడం ఆనందదాయకంగా ఉందన్నారు. భవిష్యత్ లో ఆలయ నిర్మాణం అయ్యేలోపు సాధ్యమైనంత సహాయం అందజేస్తామని తెలిపారు.శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయానికి ఎంతో చారిత్రక చరిత్ర గలదని, గత 500 సంవత్సరాల క్రితం వ్యాసరాయల మహర్షి చేతుల మీదుగా ఆంజనేయ స్వామి మూలవిరాట్ విగ్రహం ప్రతిష్టించినట్లు పూర్వికులు పేర్కొంటున్నారు. కోరిన కోరికలు తీర్చే దైవంగా భావించే ఈ ప్రాంత ప్రజలకు అపారమైన నమ్మకం, అప్పటి నుండి ఇప్పటి వరకు ప్రతి శనివారం ఆయా పండుగల పర్వదినాల్లో ప్రత్యేక పూజలు నిర్వహిస్తుంటారు. ఎంతో చారిత్రక చరిత్ర గల ఆలయం పున ప్రతిష్ట గావించి( జీర్ణోద్ధారణ) స్వామి యొక్క మహిమ నలుమూలాల చాటాలని గ్రామస్తులు నిర్ణయించుకున్నారు. అందులో భాగంగా పెద్ద ఎత్తున విరాళాలు అందజేస్తున్నారు.ఈ కార్యక్రమంలో శివారెడ్డి, నిఖిల వెంకటేష్ రెడ్డి, హనుమంతప్ప, ప్రశాంత్ రెడ్డి,బసప్పతో పాటు ఆలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# టిడిపి సభ్యత్వం ప్రజలకు భరోసా...

## డాక్టర్ సురేంద్రబాబు



**హిందూపురం, నవంబర్ 2 (ఆంధ్ర పత్రిక) :** టిడిపి ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పార్టీ సభ్యత్వ నమోదు కార్య క్రమం ప్రజలకు ఎంతగానో ఉపయోగపడు తుందని ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శి డాక్టర్ సురేంద్రబాబు పేర్కొన్నారు.ఈ సందర్భంగా హిందూపురం కిరికెర పంచాయతీలోని సిరికల్చర్ కాలనీలో శనివారం మాజీ సర్పంచ్ రాము ఆధ్వర్యంలో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ సురేంద్రబాబు మాట్లాడుతూ అన్ని రాజకీయ పార్టీల కన్నా టిడిపి అమలు పరుస్తున్న టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం పార్టీలో గుర్తింపునిస్తూ సభ్యత్వం తీసుకున్న వారు ప్రమాదానికి గురైతే అట్టివారికి ఇన్సూరెన్స్ మంజూరు చేసి వారి కుటుంబానికి ఆదుకోవడం జరుగుతుందన్నారు. ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. ఓ ప్రక్క ప్రజా సంక్షేమ, మరోప్రక్క ప్రజాభివృద్ధికి పాటుపడుతున్నారు.టిడిపి నాయకులు,కార్యకర్తలు ఎంతో ఉత్సాహంతో టిడిపి సభ్యత్వం నమోదుచేసుకున్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చిలకం మధుసూదన్‌ను సన్మానించిన చిన్నూరు గ్రామ ప్రజలు







**ధర్మవరం నవంబరు 2 (ఆంధ్రపత్రిక) :** ధర్మవరం మండలం, చిన్నూరు రోడ్డు వంక దగ్గర. శనివారం నిర్వహించిన శ్రీశ్రీశ్రీ నాగుల బావి గంగమ్మ తల్లి శ్రీ వీరదిమ్మమ్మ, శ్రీ భైరవ స్వాముల వారి కి చిన్నూరు గ్రామస్థులు జల్ది పూజ జాతర అలాగే అచ్చు ఎత్తుట, గుండు ఎత్తు పోటీ కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతితులుగా జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డిని అలాగే జనసేన పార్టీ 9వ వార్డు ఇంచార్జ్ కొండా దుర్గమ్మ అలాగే జనసేన పార్టీ నాయకులు అడ్డగిరి శ్యామ్ కుమార్ లను ఆహ్వానించారు. గ్రామస్తుల ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.వీరిని చిన్నూరు గ్రామస్తులు ఘనంగా సన్మానించారు.

# వైభవంగా గోవర్ధనగిరి పూజ,దామోదర్ కార్తీక దీపోత్సవం

**హిందూపురం, నవంబరు 2 (ఆంధ్రపత్రిక) :** పట్టణంలోని ఇస్కాన్ వారి అద్వర్యంలో శ్రీ వాసవి ధర్మశాల సత్రంలో అంగ రంగ వైభవంగా విశేష పూజలు నిర్వహించారు.వైభవంగా గోవర్ధనగిరి పూజ, దామోదర్ కార్తీక దీపోత్సవం నిర్వహించారు. హిందూపురం ఇస్కాన్ ఇన్చార్జ్ శ్రీ కృష్ణ మాధవదాస్ ప్రభు భక్తులందరికీ ఇస్కాన్ వారి ఆధ్వర్యంలో హరేకృష్ణ హరే కృష్ణ కృష్ణ కృష్ణ హరే హరే హరే రామ హరే రామ రామ రామ హరే హరే అనే ప్రవచనములు చేశారు.భక్తులకు ప్రసాద పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పామిశెట్టి శేఖర్, కౌన్సిలర్ జయరాములు, మంచాల రూపమారుతి, సురువు రామాంజనేయులు, నామాల రవి, డిసి రఘునాథ్ ,ప్రసన్న, కిషోర్, సుధాకర్ , పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# సనాతన ధర్మం నరసింహ వారాహి గణం



**కడప, నవంబర్ 2 (ఆంధ్ర పత్రిక):**హిందూ దేవాలయాలను సందర్శించే టప్పుడు,సనాతన ధర్మాన్ని ఆచరిస్తున్న ప్పుడు, కొన్ని విలువలను పాటించాలని జనసేన పార్టీ పులివెందుల నియోజక వర్గ సీనియర్ నేత డా దాసరి రవిశంకర్ ఒక ప్రకటనలో తెలిపారు.దేశానికే కాకుం డా ప్రపంచానికి మార్గ దర్శకమైందన్నారు సనాతన ధర్మం లేకపోతేదేశం ఇలాగే ఉండదని అర్థం చేసుకోవాలని ఏపి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యా ణ్ సనాతన ధర్మాన్ని పరిరక్షించేందుకు ఏర్పాటు చేయబడ్డ జనసేన ప్రత్యేక విభాగం"నరసింహ వారాహి గణం"దీన్ని శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆశీస్సులతో ప్రకటించారని డాక్టర్ దాసరి రవిశంకర్ తెలిపారు.

# ఘనంగా డిగ్రీ కళాశాలలో ఫ్రెషర్స్ డే







**హిందూపురం, నవంబర్ 2 (ఆంధ్ర పత్రిక) :** స్థానిక బాలయేసు డిగ్రీ కళాశాలలో ఫ్రెషర్స్ డేను ప్రిన్సిపల్ డాక్టర్ జియావుల్లా ఖాన్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మున్సిపల్ వైస్ చైర్మన్ బలరామిరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మునిసిపల్ వైస్ చైర్మన్ బలరామిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులందరూ కూడా బాధ్యతతో మెలిగి సమాజానికి, తల్లిదండ్రులకి, అధ్యాపకులకి, విద్యాసంస్థకి మంచి పేరు తీసుకురావాలని కోరారు. అంతేకాకుండా ప్రస్తుత సమాజంలో జరుగుతున్నటువంటి సంఘటనలను దృష్టిలో పెట్టుకొని మీరు ఎలాంటి చెడు వ్యసనాలకు బానిస కాకుండా సమాజం కోసం మీ ఉజ్వల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని అందరికీ ఆదర్శంగా మెలగాలన్నారు. ?

ఈ కార్యక్రమంలో బాలయేసు జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శౌరి రెడ్డి, సీనియర్ అధ్యాపకులు సుందరేష్, తన్వీర్ అహ్మద్ లు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థినీ, విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అందరినీ అలరింప చేశారు.

# గుంతలు లేని రహదారుల నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యం

## పుట్టపర్తి నియోజకవర్గం లో కోటి 48 లక్షలతో రోడ్ల నిర్మాణం

## పుట్టపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి






**పుట్టపర్తి, నవంబర్ 2 (ఆంధ్రపత్రిక):** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు.గుంతల రహిత ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా శనివారం కొత్తచెరువు మండల కేంద్రంలోని తలమర్ల రోడ్డు తిప్పాభట్లపల్లి వద్ద రూ.25 లక్షల రూపాయలతో రోడ్డు పనులను జిల్లా కలెక్టర్ చేతన్,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వంలో రోడ్లకు కనీసం మట్టి కూడా వేయలేకపోయారని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే నియోజకవర్గంలో కోటి 48 లక్షలతో రోడ్ల మరమ్మత్తుల కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. చంద్రబాబు నాయుడు సాహిత్యంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో ముందడుగు వేస్తోందని పేర్కొన్నారు.అటు ప్రజల సంక్షేమంతో పాటు గ్రామాల అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు.ఇప్పటికే నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో 20 కోట్లతో సిసి రోడ్ల నిర్మాణాన్ని చేపట్టినట్లు వెల్లడించారు.కరువు ప్రాంతమైన రాయలసీమ జిల్లాలోని సత్యసాయి జిల్లాలో 2014లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక చొరవతో కియా అంతర్జాతీయ కార్ల పరిశ్రమ తీసుకురావడంతో స్థానికంగా వేలాదిమంది నిరుద్యోగులకు ఉపాధి తోపాటు ఉద్యోగ అవకాశాలు లభించాయన్నారు.ఈ ప్రాంతానికి దేశ విదేశాల నుంచి ఎంతోమంది పారిశ్రామిక వేత్తలు పరిశ్రమలు ఏర్పాటు చేయడంతో రాష్ట్ర అభివృద్ధి తోపాటు వెనుకబడిన జిల్లా అభివృద్ధి జరుగుతుందని చెప్పారు.జగన్ ఐదేళ్ల పాలనలో కనీసం వీధిలైట్లు కూడా వేయలేకపోయారని గుర్తు చేశారు.పరిశ్రమలు ఏర్పాటుకు చంద్రబాబు నాయుడు కృషి చేస్తే జగన్ పాలనలో ఆ పరిశ్రమలు కూడా తిరిగి వెనక్కి వెళ్లిపోయాయని పేర్కొన్నారు.రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు కూటమి ప్రభుత్వానికి ప్రజలు మద్దతు ఇవ్వాలని కోరారు.మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ...గత వైసిపి పాలనలో గుంతలు పడిన రోడ్లకు తట్టెడు మట్టి కూడా వేయలేనీ అసమర్థులని పేర్కొన్నారు.2014లో తాను మంత్రిగా పుట్టపర్తి నియోజకవర్గంలో 71 కొత్త రహదారులు 51 కోట్లతో మంజూరు చేసిన విషయాన్ని గుర్తు చేశారు.నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలతో పాటు సంక్షేమ పథకాలు కొనసాగుతున్నాయని తెలిపారు. నియోజకవర్గంలో మరో 25 కోట్లతో పుట్టపర్తి డివిజన్లో రహదారి పనులు కొనసాగుతున్నాయని వెల్లడించారు.అదే విధంగా కదిరి ఆర్ అండ్ బి డివిజన్లో రహదారుల విస్తరణ కార్యక్రమం తోపాటు రహదారుల నిర్మాణ పనులు జరుగుతున్నాయని తెలిపారు.జిల్లా కలెక్టర్ చేతన్ మాట్లాడుతూ...శ్రీ సత్యసాయి జిల్లాలో 6 కోట్లతో రోడ్ల నిర్మాణం కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు.గుంతలు లేని ఆంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దడమే ప్రభుత్వము లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు.బీటీ రోడ్లు పంచాయతీ రోడ్లు ఎక్కువగా గుంతలుపడి తీవ్రంగా దెబ్బతిన్నాయని వాటికి మరమ్మత్తులు వెంటనే చేపట్టి ప్రజలకు ఇబ్బంది లేకుండా చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం నిధులను మంజూరు చేసినట్లు తెలిపారు.కొత్తచెరువు నుంచి తలమర్ల మీదుగా గుట్టూరు కియాకు వెళ్లే రహదారిని రెండు లైన్ల రహదారిగా మంజూరు చేయాలని కొత్తచెరువు మండలం ప్రజలు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డిని జిల్లా కలెక్టర్ చేతన్ ను కోరారు.తప్పకుండా రోడ్డు నిర్మాణ పనులను మంజూరుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిస్తామని జిల్లా కలెక్టర్ హామీ ఇచ్చారు.అదేవిధంగా కొత్తచెరువు నుంచి పెనుగొండకు వెళ్లే ప్రధాన రహదారిలో రైల్వే బ్రిడ్జి కింద అండర్ పాస్ రహదారిలో వర్షం వస్తే నీళ్లు భారీగా నిలిచి వాహనాలు నిలిచిపోతున్నాయని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు.ఈ విషయంపై రైల్వే అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో సువర్ణ,తహసిల్దార్ నీలకం రెడ్డి,ఆర్ అండ్ బి ఇంజనీర్ వన్నూరు స్వామి,స్థానిక ప్రజాప్రతినిధులు టిడిపి బిజెపి జనసేన కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వాల్మీకి గుహలను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతాం

### రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్

### ఎమ్మెల్యే కోట్ల సూర్య ప్రకాష్ రెడ్డి






**డోన్, నవంబర్ 2 (ఆంధ్ర పత్రిక):** నంద్యాల జిల్లా డోన్ నియోజకవర్గం లోని ప్యాపిలి మండలం బోయవాండ్లపల్లి గ్రామంలో వెలసిన వాల్మీకి గుహలను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, మాజీ కేంద్ర మంత్రి డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డిలు స్పష్టం చేశారు. నియోజకవర్గంలోని ప్యాపిలి మండలం బోయవాండ్ల పల్లెలో గత కొన్నేళ్ల క్రితం వెలుగు చూసిన వాల్మీకి గుహలలో శని వారం వాల్మీకి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం ఎంతో వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి కర్ణాటక రాష్ట్రంలోని హరిహర వాల్మీకి గురు పీఠాధిపతి వాల్మీకి ప్రసన్నుందాపురి స్వామీజీ ఆధ్వర్యంలో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని ఎంతో వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర మంత్రి సత్య కుమార్ యాదవ్ తో పాటు డోన్ ఎమ్మెల్యే కోట్ల సూర్య ప్రకాష్ రెడ్డి, ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి, టిడిపి యువ నేత కేఈ రుద్రఫణి గౌడ్, టిడిపి రాష్ట్ర కార్యదర్శులు వై.నాగేశ్వరరావు యాదవ్, వలసల రామకృష్ణ, మాజీ ఎంపీపీ శ్రీనివాసులు ,సరస్వతి లతోపాటు వాల్మీకి సంఘం రాష్ట్ర నాయకులు వార్తా మద్దిలేటి లతోపాటు ఉమ్మడి కర్నూలు జిల్లాకు చెందిన వివిధ ప్రాంతాల్లోని రాజకీయ పార్టీలకతీతంగా నాయకులు భారీగా తరలివచ్చారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని బోయవాల్లపల్లిలో వాల్మీకి గుహలను అన్ని రంగాల్లో అభివృద్ధిపరిచి పర్యాటక రంగంగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ రామాయణాన్ని రచించి శ్రీరాముని గొప్పతనాన్ని దశదిశల వ్యాప్తింపజేసిన వాల్మీకి గ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి తాము రావడం ఎంతో అదృష్టమని కోట్ల అన్నారు. ఎమ్మెల్యే పార్థసారథి మాట్లాడుతూ వాల్మీకులు రాజకీయంగా ఆర్థికంగా ఎంతో వెనుకబడి ఉన్నారని, వాల్మీకుల అభివృద్ధికి అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేడీసీఎంఎస్ మాజీ చైర్మన్ లక్క సాగరం లక్ష్మిరెడ్డి, టిడిపి ప్యాపిలి మండలం ఇంచార్జ్ ఎద్దులదొడ్డి ప్రభాకర్ రెడ్డి, బిజెపి నాయకులు వడ్డే మహారాజ్, దివాకర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఐ.ఓ.సి.ఎల్ సంస్థ సహకారంతో కె, గొల్లపల్లి పాఠశాలలో మౌలిక వసతుల కల్పన

### దాదాపు యాభై లక్షలతో పలు రకాల అభివృద్ధి పనులు పూర్తి... త్వరలో ప్రారంభం..






**యాదమరి, నవంబర్ 2 (ఆంధ్రపత్రిక):** ఐ.ఓ.సి.ఎల్ అధ్వర్యంలో యాదమరి మండలంలోని కె.గొల్లపల్లె హైస్కూల్ ప్లస్ నందు విద్యార్థులకు కావాల్సిన పలు అభివృద్ధి కార్యక్రమాలకు దాదాపు 50 లక్షల వ్యయం తో ఫుడ్ అండ్ న్యూట్రిషియన్ కింద, వంట గది, విద్యార్థులకు డైనింగ్ హాల్,బాలికల మరుగు దొడ్లు, వాలీ బాల్ కోర్టు, షటిల్ కోర్టు నిర్మించారు. ఈ భోజన శాల డైనింగ్ హాల్ నందు ఒకే సారి 300 మంది విద్యార్థులు భోజనాలు చేయవచ్చును. గతంలో స్వచ్చత పక్వాడ లో భాగంగా సుమారు 15 చెత్త బుట్టలు, పచ్చదనం పరిశుభ్రత కింది జామ,కొబ్బరి,టేకు మామిడి చెట్లు మొదలగు పదిరకాల చెట్లు కూడ ఐ .ఓ.సి.ఎల్. అందించారని అని .ప్రిన్సిపాల్ ఎ.పి.లలిత తెలిపారు. పాఠశాల విద్యార్థుల చే ప్రదర్శించ బడే సాంస్కృతిక కార్య క్రమాలు ఐ.ఓ.సి.ఎల్. అధికారులు ముగ్దులైనారు. గ్రామ ప్రాంతంలోని ప్రభుత్వ బడులలోని విద్యార్థులు ఎంతోచక్కగా మంచి నైపుణ్యాలతో, క్రమశిక్షణ కలిగి ఉన్నారని వారు ప్రశంసించారు. ప్రస్తుత ప్రధానోపాధ్యారాలు ఎ.పి.లలిత పాఠశాలను అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తోందని ఉపాధ్యాయులు విద్యార్థులు భాగస్వామ్యం తో అభివృద్ధి పథంలో తీసుకు వెళుతున్నారని తల్లిదండ్రులు,కమీటి సభ్యులు,ఉపాధ్యాయులు కొనియాడుతున్నారు. బాధ్యులు చేపట్టిన కొద్ది రోజులకే 1.5 లక్షల వ్యయంతో సరస్వతి దేవి మందిరం నిర్మించాలని పునుకోవడం ఆమె సేవలు పట్ల అంకితభావం నిజాయతీ వెలకట్టలేనివని ప్రశంసించారు.ఉపాధ్యాయులు సహకారంతో హెచ్.యం. 70వేల రూపాయులతో విద్యార్థులకోసం త్రాగు నీటి బోర్ మోటర్ తెప్పించారు. పాఠశాల ప్రాంగణంలో పచ్చని చెట్లలతో ,నిత్యం మంచి చల్లని గాలితో,పరిశుభ్రత తో పాఠశాల చూడ ముచ్చట గొలుపుతూ ఉంటుంది. ఇక్కడ పని చేస్తున్న ఉపాధ్యాయ బృందం అందరు మంచి బోధన అనుభవం కలిగిన సీనియర్ ఉపాధ్యాయులే ఉన్నారు. విద్యార్థులకు హైందవ,భారతీయ సాంస్కృతి, సంప్రాదాయలతో ప్రతి పండుగ యొక్క విశిష్టతను తెలియజేసే కార్యక్రమాలు నెలలో ఓ రోజు సాయంత్రం కొంత సేపు వివరిస్తూఉంటారు. సుమారుగా 430విద్యార్థులతో పాఠశాల కళకళ లాడుతుంటుంది. ఐ.ఓ.సి.ఎల్. డి.జి.యం అమితాబ్ సర్దార్, అధికారులు కైలాష్ కాంత్,అరుణ్ ప్రసాద్ మొ దలైన వారు బడి అభివృద్ధికి సహకరిస్తున్నారు. జిల్లాలోనే ఈపాఠశాలకు ప్రత్యేక స్థానం కలిగి ఉన్నది అనడం లో ఏలాంటి సందేహం లేదు.అన్ని హంగులు పూర్తి చేసుకుని ముస్తాబై పాఠశాల ప్రారంభోత్సవానికి సన్నద్ధమవుతోంది రాష్ట్రంలో జిల్లాలో నే కాక మరి ఎక్కడైనా ఇలాంటి పాఠశాల అభివృద్ధికి దాతలు స్వతహాగా ముందుకొచ్చి చేయూతనివ్వాలని విద్యార్థులు తల్లిదండ్రులు ప్రజలు కోరుకుంటున్నారు.

## జిల్లాలో అక్రమంగా మద్యం విక్రయిస్తే

# కఠిన చర్యలు తీసుకుంటాం

### వారం రోజుల్లో 284 బెల్ట్ షాపులను గుర్తించి దాడులు

### 371.1 లీటర్ల అక్రమ మద్యం స్వాధీనం

### 119 మంది అరెస్ట్, 115 కేసుల నమోదు

### అక్రమంగా మద్యం విక్రయిస్తూ గతంలో పట్టుబడ్డ 213 మంది పాత నేరస్థుల బైండోవర్

### జిల్లా ఎస్.పి వి.హర్షవర్ధన్ రాజు



కడప నవంబర్ 2(ఆంధ్రపత్రిక): జిల్లాలో చట్ట విరుద్ధంగా మద్యం అక్రమంగా విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్.పి వి.హర్షవర్ధన్ రాజు హెచ్చరించారు.గత వారం రోజుల్లో జిల్లా వ్యాప్తంగా 284 బెల్ట్ షాపులను గుర్తించి దాడులు నిర్వహించడం జరిగిందన్నారు. 115 కేసులను నమోదు చేసి 371.1 లీటర్ల మద్యాన్ని స్వాధీనం చేసుకుని 119 మందిని అరెస్ట్ చేయడం జరిగిందని జిల్లా ఎస్.పి తెలిపారు.అక్రమంగా మద్యం విక్రయిస్తూ గతంలో పట్టుబడ్డ పాత నేరస్థులైన 213 మందిని బైండోవర్ చేయడం జరిగిందని జిల్లా ఎస్.పి గారు తెలిపారు. కేవలం ప్రభుత్వ అనుమతి పొందిన షాపుల్లోనే మద్యం విక్రయించాలని, నిబంధనలు ఉల్లంఘించి విక్రయాలు జరిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలో ఎక్కడైనా నిబంధనలు ఉల్లంఘించి మద్యం విక్రయాలు జరిగితే డయల్ 100 ద్వారా పోలీస్ శాఖకు సమాచారమందించాలని జిల్లా ఎస్.పి వి.హర్షవర్ధన్ రాజు సూచించారు.

## చౌడేపల్లి మండల యుటిఎఫ్ అధ్యక్షుడిగా సహదేవయ్య




**చౌడేపల్లి, నవంబర్ 2 (ఆంధ్రపత్రిక):** మండల ఐక్య ఉపాధ్యాయ సంఘ అధ్యక్షుడుగా సహదేవయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. స్థానిక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నందు ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ సంఘం మండల కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు రఘుపతి రెడ్డి, ఆధ్వర్యంలో మండల నూతన కార్యవర్గ ఏకగ్రీవ ఎన్నికలు జరిగాయి. ప్రధాన కార్యదర్శిగా లోకనాథ్ రెడ్డి, కోశాధికారుగా రమేష్, లను ఎన్నుకున్నారు. ఉపాధ్యాయ సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తామని. ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ సంఘం ఎల్లప్పుడూ ఉపాధ్యాయుల పక్షపాతిగా ఉంటుందని నూతనంగా ఎన్నికైన సహదేవయ్యా అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి జగన్ మోహన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సేంద్రియ ఎరువులతో సత్ఫలితాలు

### వ్యవసాయ శాఖ జిల్లా ట్రైనింగ్ కో ఆర్డినేటర్ భాస్కరయ్య




**గూడూరు నవంబర్ 2 (ఆంధ్రపత్రిక):** రబీ వరి సాగులో సేంద్రియ ఎరువులు అధికంగా వాడడం వలన మంచి దిగుబడులు వస్తాయని వ్యవసాయ శాఖ జిల్లా ట్రైనింగ్ కో ఆర్డినేటర్ భాస్కరయ్య తెలిపారు. గూడూరు డివిజన్ పరిధిలో పనిచేస్తున్న గ్రామ విస్తరణ సిబ్బంది శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పొలాలకి పశువుల ఎరువు, పచ్చిరొట్ట అధికంగా వాడడం వలన నేల గుల్లబారి, వేర్లు బాగా వృద్ధిచెంది అధికంగా పిలకలు వచ్చి మంచి దిగుబడులు వస్తాయని తెలిపారు. విస్తరణ సిబ్బంది ఎప్పటికప్పుడు సాగులో సాంకేతిక అంశాలు తెలుసుకుని రైతులకు సహకారం అందించాలని కోరారు. వృత్తి పట్ల నిబద్ధత కలిగి, భాద్యతలు నిర్వర్తిస్తే రైతులు సంతోషంగా ఉంటారని వివరించారు. వరిలో శాస్త్రీయంగా నారు పెంపకం, పొలంలో ఎరువుల యాజమాన్యం గురించి వ్యవసాయ అధికారి వేణుగోపాల రావు వివరించారు. వరిలో అధికంగా యూరియా వాడకం వలన చీడలు అధికమై రైతుకు నష్టం వస్తుందని తెలిపారు. వరిలో పొటాష్ వాడకం వలన పంట నాణ్యత పెరుగుతుందని , జింకు వరికి తప్పక వేయాలని తెలిపారు. . ఈ శిక్షణ లో సిబ్బంది నేర్చుకున్న అంశాలను, రైతులకు చెరవేసి వారి అభివృద్ధికి దోహదపడాలని కోరారు. శాస్త్రీయంగా నిర్వహిస్తున్న శిక్షణా కార్యక్రమములు రైతులకు ఉపయోగకరంగా ఉందని అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ విస్తరణ సిబ్బంది,డివిజన్ వ్యవసాయాధికారి గోపి నాయక్ మండల వ్యవసాయ అధికారులు రమేష్,చెంచు రెడ్డి భవాని, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్టాండ్ పారిశుద్ధ్య చర్యల్లో జనసేన నాయకులు



**చౌడేపల్లి, నవంబర్ 2 (ఆంధ్రపత్రిక):** స్థానిక ఆర్టీసీ బస్టాండ్ లో జనసేన నాయకులు పారిశుధ్య చర్యలు చేపట్టారు. దశాబ్దాల తరబడి ఆర్టీసీ బస్టాండులో పారిశుద్ధ్యం లోపించడంతోపాటు మరుగుదొడ్లు నిరుపయోగంగా మారాయి. దీంతో స్పందించిన ఆర్టీసీ అధికారులు ఇటీవల కాలంలో సిబ్బంది తరలివచ్చి కొంతమేర పారిశుధ్య చర్యలు చేపట్టారు. అయితే స్థానిక జనసేన నాయకుడు గందోడి చరణ్ రాయల్, మరుగుదొడ్లను వాడుకలోకి తేవాలని తన సొంత నిధులతో పలు కార్యక్రమాలు చేపట్టాడు.శనివారం మరొక అడుగు ముందుకేసి ఆర్టీసీ బస్టాండ్ లో సంపూర్ణ పారిశుధ్య చర్యలు చేపట్టాడు. ఆయనతోపాటు జనసేన నాయకులు ఘన శ్యామ్, రాఖి, నరేష్, తదితరులు పారిశుద్ధ్య చర్యల్లో పాల్గొన్నారు.

## అధిక దిగుబడులకు ఉద్యానవన శాఖ అధికారుల సలహాలు అవసరం



**కల్లూరు, నవంబర్ 2 (ఆంధ్రపత్రిక):** అధిక దిగుబడులు కుఉద్యానవన శాఖ అధికారుల సూచనలు సలహాలు పాటించాలని అప్పుడే పంట రక్షణతో పాటు నాణ్యమైన దిగుబడులు సాధ్యమవుతాయని జిల్లా ఉద్యానవన శాఖ అధికారి మధుసూదన్ రెడ్డి అన్నారు. చిత్తూరు జిల్లా పులిచెర్ల ఎంపీడీవో కార్యాలయంలో శనివారం మామిడి రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మామిడి లో పూత దశలో తీసుకోవాల్సిన జాగ్రత్త లు గురించి రైతులకు చాలా విపులంగా జిల్లా ఉద్యాన అధికారి శ్రీ మధుసూదన్ రెడ్డి శాస్త్రవేత్త బాలా హుస్సేన్ సమగ్రంగా వివరించారు.

మామిడి రైతులు అధికారులు తెలిపి విధంగా సూచనలు పాటించాలని కోరారు. అందులో భాగంగా

1. పూత నిలబడటానికి అర్కా మాంగో స్పెషల్ అనేది ఐ. ఐ. హెచ్. ఆర్ బెంగళూరు వారిచే కొత్తగా కనుగొనబడిన పోషకం ని ఒక లీటర్ నీటిలో 8 గ్రాములు లు కలిపి పిచికారీ చేయాలి.
2. పూత మొదలవటానికి ముందు 13.0.45(%ఎబశ్రీఅ ఖ%) 8 గ్రాములు మరియు బోరాన్ 2 గ్రా ములు ఒక లీటర్ నీటిలో కలిపి పిచికారీ చేసుకోవాలి తద్వారా పూత బాగా తయారవుతుంది.
3. పురుగుమందు లు పిచికారీ చేసినపుడు మొక్క యొక్క కాండం నుండి చిగురు వరకు తడిచేలా పిచికారీ చేయవలెను.
4. పురుగుమందులను వాడేటప్పుడు ఒకేరకం మందును మరల మరల వాడకుండా మార్చుకుంటూ పిచికారీ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవన శాఖ అధికారిణి సంతోషి కుమారి, వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాసులు రైతులు పాల్గొన్నారు.

## ఎగువ మత్యంలో ఘనంగా సమాధుల పండగ



**బంగారుపాళ్యం నవంబర్ 2 (ఆంధ్రపత్రిక):** చిత్తూరు జిల్లా తవణంపల్లి మండలం ఎగుమత్యం గ్రామంలో సమాధుల పండుగను శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా శని వారం సాయంత్రం ఎగువ మత్యం గ్రామ పెద్దలు పాస్టర్ శ్యాం ప్రసాద్ ఉపదేశకులు ఆధ్వర్యంలో పురుషులు మహిళలు యువకులు పిల్లలు ప్రజలు గ్రామం నుండి స్మశాన సమాధుల వరకు భజన పాటలతో ఊరేగింపుగా వెళ్లి సమాధులకు పూల మాలలు వేసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ శ్యాంప్రసాద్ గ్రామ పెద్దలు స్టీఫెన్ సురేష్ సురేంద్రబాబు,రాజా ప్రజలు పాల్గొన్నారు.

## వృద్ధురాలి మెడలోంచి చేను లాక్కెళ్ళిన దుండగులు

### పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితులు



**చౌడేపల్లి, నవంబర్ 2 (ఆంధ్రపత్రిక):** చిరునామాను అడుగుతూ వృద్ధురాలి మెడలోంచి బంగారు గొలుసును లాక్కెళ్ళిన సంఘటన శనివారం చౌడేపల్లెలో చోటుచేసుకుంది. బాధితుల కథనం మేరకు... చౌడేపల్లి పట్టణ పరిధిలోని గడ్డంవారి పల్లి రోడ్డు నందు నివసించే రాజమ్మ (85) రాజమ్మ ఇంటి వద్దకు వెళ్లి ఓ వ్యక్తి చిరునామాను అడిగాడు. ఆమె వివరణ ఇస్తుండగా మరొక వ్యక్తి వెనుకనే వచ్చి తన మెడలో ఉన్న 42 గ్రాముల బంగారం గొలుసును లాక్కుని టూ వీలర్ పై కూర్చుని ఇద్దరూ ఊడాయించారు. పరిగిదొన వైపు వెళ్లిన వారిని కొందరు వెంబడించగా అతివేగంగా వెళ్లిపోయినట్లు చూపరులు తెలిపారు. ఈ మేరకు బాధితురాలు రాజమ్మ కుమారుడు శివశంకర్, స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

## అనారోగ్యంతో బాధపడుతున్న

# వృద్ధురాలికి పింఛను అందజేత




**చౌడేపల్లి, నవంబర్ 2 (ఆంధ్రపత్రిక):** అనారోగ్యంతో బాధపడుతున్న వృద్ధురాలికి ఎన్టీఆర్ భరోసా పింఛను అందించారు. చౌడేపల్లి పరిధిలోని చిట్రెడ్డిపల్లికి చెందిన మునెమ్మ, తీవ్ర అనారోగ్యంతో చిత్తూరు దగ్గర గల పుత్తూరులో చికిత్స పొందుతోంది. ఈ క్రమంలో చౌడేపల్లి సచివాలయ అధికారి చంద్రశేఖర్, ఎన్టీఆర్ భరోసా పింఛన్ ను వృద్ధురాలికి అందించాడు. కష్టకాలంలో పింఛన్‌ను అనారోగ్యంతో బాధపడుతున్న మునెమ్మకు అందించారు. దీంతో పలువురు అభినందించారు.

# టీడీపీ సభ్యత్వ నమోదులో వంద శాతం నమోదు చేద్దాం



## టీడీపీ కార్యకర్తల సంక్షేమమే చంద్రన్న ధ్యేయం

### మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి



**పుట్టపర్తి, నవంబర్ 2 (ఆంధ్రపత్రిక):** తెలుగుదేశం పార్టీ సభ్యత్వాన్ని వంద శాతం నమోదు చేసేలా బూత్ స్థాయి ఇన్చార్జ్‌లు పనిచేయాలని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పిలుపునిచ్చారు.పుట్టపర్తి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజక వర్గం లోనీ టిడిపి క్లస్టర్ బూత్ గ్రామస్థాయి ఇన్చార్జిలతో టిడిపి సభ్యత్వంపై ఎమ్మెల్యే తోపాటు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ...సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పుట్టపర్తి నియోజకవర్గాన్ని రాష్ట్రంలో నెంబర్ వన్ స్థానంలో నిలపాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.సభ్యత్వం ఉన్నవారికి పార్టీలో గాని ప్రభుత్వంలో గాని ప్రాధాన్యత ఉంటుందన్నారు.100 రూపాయల సభ్యత్వంతో కార్యకర్తకు ఐదు లక్షల వరకు ప్రమాద బీమా సౌకర్యం పార్టీ అధిష్టానం కల్పించిందన్నారు.ఎవరైతే తెలుగుదేశం పార్టీ సభ్యత్వం పొందుతారో అలాంటి వారికి భవిష్యత్తులో అన్ని విధాలుగా ప్రాధాన్యత కల్పిస్తామని ఆమె పేర్కొన్నారు.ప్రతి ఒక్కరూ సభ్యత్వం పొందేలా చూడాలన్నారు.మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ...దేశంలోని అత్యధికంగా 65 లక్షల మంది కార్యకర్తలు ఉన్న ప్రాంతీయ పార్టీ ఏదైనా ఉందంటే అది తెలుగుదేశం పార్టీనే అన్నారు.టీడీపి అంటే క్రమశిక్షణకు మారుపేరని పేర్కొన్నారు.టీడీపీలో ఎంతో క్రమశిక్షణ కలిగిన కార్యకర్తలు ఉన్నారని వారు పార్టీకి చేసిన త్యాగాలు మరువలేనివన్నారు.పార్టీ నిర్వహించిన ముఖ్య కార్యక్రమాలతో పాటు పార్టీ అధినేత ముఖ్య నేతలు విచ్చేసిన కార్యక్రమానికి టిడిపి సభ్యత్వం ఉన్న కార్యకర్తకు అత్యంత ప్రాధాన్యత ఉంటుందన్నారు.ప్రతి ఒక్కరూ తెలుగుదేశం పార్టీ సభ్యత్వాన్ని తీసుకొని ఐదు లక్షల వరకు ప్రమాద బీమా సౌకర్యాన్ని పొందవచ్చునని అన్నారు.సభ్యత్వం ఉన్నవారికి స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రాధాన్యతను ఇస్తామన్నారు.అదేవిధంగా సభ్యత్వం ఉన్న కార్యకర్త ఏదైనా ప్రమాదవశాత్తు మరణిస్తే ఆ కుటుంబంలో ఉన్న పిల్లలకు పార్టీ పరంగా విద్యతోపాటు కొంత ఆర్థిక సాయం కూడా పొందే అవకాశం ఉంటుందన్నారు.టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు అలాగే పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు ప్రత్యేక చొరవతో రాష్ట్రంలో టీడీపీ కార్యకర్తల సంక్షేమం కోసం పెద్దపీట వేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టిడిపి ముఖ్య నాయకులు క్లస్టర్ బూత్ గ్రామ కమిటీ ఇన్చార్జులు తదితరులు పాల్గొన్నారు.

# వికోట నుంచి తిరువన్నామలై గిరిప్రదక్షిణకు ప్రత్యేక బస్సు సర్వీసు: ఆర్టీసీ డిఎం




**వి.కోట నవంబర్ 2 (ఆంధ్రపత్రిక):** తమిళనాడులోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన తిరువణ్ణామలై( అరుణాచలం)నకు వి.కోట మండల కేంద్రంనుంచి ఆంధ్రప్రదేశ్ ఆర్టీసీ కుప్పం డిపో వారిచే నూతన బస్సు సర్వీసును ప్రారంభిస్తామని కుప్పం డిపో మేనేజరు గోపినాథ్ తెలిపారు. పవిత్ర కార్తీకమాస పౌర్ణమిని పురస్కరించుకుని మూడు రాష్ట్రాల కూడలి అయిన వికోట పరిసరాలను పెద్దఎత్తున భక్తాదులు అరుణాచల స్వామి గిరి ప్రదక్షిణను అత్యంత భక్తి శ్రద్దలతో చేస్తారు. భక్తుల విన్నపాలమేరకు వికోట నుంచి ప్రారంభమై పేర్నంబట్ ,గుడియాత్తం , వేలూరు బంగారు దేవాలయం వెళ్లే ఈ ఒక్కరోజు ప్రత్యేక ప్యాకేజీ సర్వీసును ప్రతినెలా పౌర్ణమికి నడిపాలని డిపోవారు నిర్ణయించారు. మొదటి సర్వీసు ఈ నవంబర్ 15వ తేదీ వికోటలోని శ్రీవిరాంజనేయ స్వామి వారి దేవాలయం వద్ద నుంచి బయలుదేరునని ,బస్సు బయలుదేరు సమయం తదితర వివరాలకు భక్తులు అసిస్టెంట్ మేనేజర్ 7382875002, డిఎంఈ 9177621118 లకు సంప్రదించాలని కోరారు.

# పొదుపు గ్రూపుల ద్వారానే మహిళల ఆర్థికాభివృద్ధి : జిల్లా మెప్మా డైరెక్టర్





**ఎమ్మిగనూరు. నవంబర్ 2 (ఆంధ్రపత్రిక):** పొదుపు సంఘాల గ్రూపుల ద్వారా మహిళలు ఆర్థికాభివృద్ధి సాధ్యమని జిల్లా మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీమతి నాగ శివ లీల పేర్కొన్నారు. శనివారం జిల్లా కు సంబంధించి అన్ని మున్సిపాలిటీ లకు సంబందించిన మెప్మా సిబ్బంది, అర్ పి లకు న్యూ మున్సిపల్ కౌన్సిల్ హాల్ నందు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది. ఇందులో భాగంగా ఉదయం కర్నూలు నగర పాలక సంస్థ కు సంబందించిన సిబ్బంది అర్ పి లు మరియు మధ్యహ్నం ఆదోని, ఎమ్మిగనూరు మరియు గూడూరు మునిసిపాలిటీ లకు సంబంధించిన సిబ్బంది మరియు అర్ పి లు హాజరయ్యారు . ఈ సందర్భంగా జిల్లా మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు రాష్ట్ర స్థాయి లో జిల్లా స్థాయి ప్రాజెక్టు డైరెక్టర్ లు మరియు సిబ్బందికి గౌరవ మిషన్ డైరెక్టర్ వారు అవగాహన కల్పించడం జరిగిందన్నారు.ఇంత వరకు సంఘాల లో ఉన్నటువంటి సభ్యులకు సంబందించి ఒక నిర్దిష్టమైన డాటా లేని కారణం చేత ఇప్పుడు ఎస్ జి హెచ్ ప్రొఫైల్ యాప్ ద్వారా ప్రతి అర్ పి తన పరిధిలో ఉన్న అన్ని సంఘాల వివరాలు , సభ్యుల వివరాలు ఎటువంటి పొరపాట్లు లేకుండా సేకరించవలెనని తెలియ చేయడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరూ ఈ శిక్షణ తరువాత ప్రతి రోజు రెండు సంఘాల చొప్పున ఖచ్చితమైన వివరాలు తీసుకోవాలన్నారు నవంబర్ చివరి నాటికి జిల్లా లో ఉన్న అన్ని సంఘాలు పూర్తి చేయవలెనని తెలియ చేయడం జరిగింది. ఈ విధమైన డాటా వలన ఫీల్డ్ లో ఎటువంటి డూప్లివేషన్ కు తావు లేకుండా ఉంటుందని తెలియ చేసారు. ఈ కార్యక్రమం లో ఏవో ఆసిఫ్ బాషా, ఎమ్మిగనూరు సి ఓ లు అర్ పి లు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు శ్రీకారం

### రోడ్లు గుంతల పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే సునీల్ కుమార్



**గూడూరు నవంబర్ 2 (ఆంధ్రపత్రిక):** గూడూరు పరిధిలో ఉన్నసుమారు 60 కిలోమీటర్ల మేర రహదారుల్లో గుంటలను పూడ్చేందుకు ఐదు కోట్ల 28 లక్షల రూపాయలు నిధులు 18 పనుల ద్వారా ఖర్చు చేస్తున్నామని గూడూరు ఎమ్మెల్యే సునీల్ కుమార్ తెలిపారు . గూడూరు గ్రేడ్ వన్ మున్సిపాలిటీ పరిధిలోని చెన్నూరు గ్రామం నుండి మండల పరిధిలోని తిప్పవరప్పాడు గ్రామం వరకు ఉన్న రహదారిలో గుంతలను పూడ్చే పనులను గూడూరు ఎమ్మెల్యే సునీల్ కుమార్ శనివారం ప్రారంభించారు. మిషన్ పాట్ హెూల్ ఫ్రీ ఏపీ కార్యక్రమంలో భాగంగా 65 లక్షల రూపాయల నిధులతో గూడూరు రాజంపేట రహదారి మార్గంలో సుమారు ఆరు కిలోమీటర్ల రహదారిలో గుంతలను పూడ్చే పనులను గూడూరు ఎమ్మెల్యే సునీల్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ గడచిన ఐదు సంవత్సరాల వైసీపీ హయంలో ఆర్ అండ్ బి శాఖ ద్వారా ఒక రూపాయి నిధులు కూడా ఖర్చు చేసి అభివృద్ధి పనులు చేయలేదని విమర్శించారు . తన నియోజకవర్గ పరిధిలో సుమారు 19 కోట్ల రూపాయల నిధులతో పలు అభివృద్ధి పనులు ప్రారంభమయ్యాయని తెలిపారు . కాంట్రాక్టర్లు నాణ్యత ప్రమాణాలను పాటించి పదికాలాలపాటు ప్రజలకు ఉపయోగపడే విధంగా పనులు చేయాలని అధికారులు పూర్తిస్థాయిలో పర్యవేక్షణ చేయాలని సూచించారు . ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు భాస్కర్ రెడ్డి వెంకటేశ్వరరాజు, అల్లూరు కరుణాకర్ రెడ్డి, ఎస్.ఎస్ రెడ్డి, శ్రావణి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# యురేనియం బాధిత గ్రామాలకు మద్దతు పలికిన

# ఆలూరు ఎమ్మెల్యే భూషణ విరుపాక్షి

## పచ్చని పంట పొలాలే ముద్దు - యురేనియం తవ్వకాలు మాకొద్దు




**దేవనకొండ నవంబర్ 2 (ఆంధ్రప్రత్రిక):** యురేనియం తవ్వకాలు నిలిపివేయాలని కప్పట్రాళ్ల గ్రామంలో నిరసన జ్వాలలు వెలువెత్తాయి. దేవనకొండ మండల పరిధిలోని కప్పట్రాళ్ల గ్రామం సమీపంలో కర్నూలు బళ్లారి జాతీయ రహదారి నందు 15 గ్రామాల ప్రజలు రోడ్డు నెక్కి నిరసన వ్యక్తం చేశారు.. రోడ్డుపై పార్టీలకతీతంగా ప్రజా సంఘాలతో కలిసి సుమారుగా కిలోమీటర్ల మేరకు వాహనాలు నిలిచిపోయి భారీగా ట్రాఫిక్ అంతరాయం నిలిచి పోయాయి. యురేనియం బాధితులకు నిలిచేందుకు వైఎస్ఆర్సిపి ఆలూరు ఎమ్మెల్యే భూసిన వీరపాక్షి వారి సోదరులు మండల జడ్పిటిసి ఎంపిటిసిలు సర్పంచులు పాల్గొనడానికి వస్తారన్న సమాచారంతో భారీగా చేరుకొని అరెస్టు చేయడానికి సన్నద్ధమయ్యారు. ఆయన వేరే మార్గంలో నిరసన కార్యక్రమానికి చేరుకొని యురేనియం బాధితులకు మద్దతునిచ్చారు. ఈ యురేనియం వలన పచ్చగా ఉండే పల్లెటూరులో యూరో నియం అనే బాంబుతో మహిళలు సైతం పురుగుల మందు డబ్బాలు పట్టుకొని యురేనియం తవ్వకాలు నిలిపివేయకుంటే మా గ్రామాల ప్రజలు పురుగు మందులు సేవించి ఆత్మహత్యలు చేసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆలూరు ఎమ్మెల్యే భూసేని విరుపాక్షి మాట్లాడుతూ దేవనకొండ మండలంలో గత కొన్ని సంవత్సరాల క్రితం ఫ్యాక్షన్ కూరల్లో కూరకపోయి వారి జీవితాలు చిన్న భిన్నంగా ఉండేవని ప్రస్తుతం గత ఐదు సంవత్సరాల నుండి ప్రజలంతా వ్యవసాయంపై ఆధారపడి ప్రశాంత జీవనం కొనసాగిస్తున్న తరుణంలో యురేనియం అనే బాంబుతో ప్రజలంతా భయ బ్రాంతులకు గురవుతున్నారని కూటమి ప్రభుత్వం ప్రజలకు మాయ మాటలు చెప్పి అధికారం చేపట్టిందని ఈ నిరసన జ్వాలాలు వెళ్ళవెతున్న సమయంలో కేంద్ర ప్రభుత్వంతో జత కట్టిన చంద్రబాబు ఈ ప్రజల గోడు వినిపించదా అని సూటిగా ప్రశ్నించారు. ప్రజలకు ఇబ్బంది కలిగించే ప్రజా వ్యతి రేకచర్యలను అడ్డుకుంటామని మోసపు హామీలతో ప్రభుత్వంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా దోచుకో దాచుకో తినుకో అన్న రీతిగా నిరంకుశ పాలన చేస్తూ ప్రజల యొక్క జీవన ప్రమాణాలను దిగజారుస్తోంది




ఇప్పుడు కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గం దేవనకొండ మండలం కప్పట్రాల్ల గ్రామం మరియు చుట్టుపక్కల 15 గ్రామాల పచ్చని పొలాల మీద ఈ కూటమి ప్రభుత్వం విషం చిమ్ముతుందన్నారు. యూరోనియం తవ్వకాలతో పచ్చని వ్యవసాయ పొలాలను నాశనం చేయాలని చూస్తున్నార న్నారు 15 గ్రామాలు ప్రజలు ప్రజల ఆస్తులు యురేనియం దాదాపు 30 కిలోమీటర్లు రేడియేషన్ పెరిగి ప్రజల ఆరోగ్యం దెబ్బతినే పరిస్థితి వస్తుందన్నారు. కావున వెంటనే జిల్లా కలెక్టర్ ఇక్కడ జరుగుతున్న నిరసన సంఘటనలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి యురేనియం తవ్వకాల ను ఉపసంహరించుకోవాలని కోరారు. ఈ కూటమి ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నా ము. ప్రజల తరపున పోరాటం చేస్తున్న మమ్ములను పోలీసులతో నిర్బంధించినా, అక్రమ కేసులు పెట్టినా, అరెస్టులు చేసినా కూడా ప్రజల తరఫున ప్రజల కోసం ప్రజా సంక్షేమం కోసం వైఎస్ఆర్సీపీ పార్టీ తరపున ప్రజల మనిషిగా పోరాటం చేస్తానని అయన తెలిపారు.ఈ ధర్నా కార్యక్రమంలో బుసినే శ్రీరాములు బుసినే వెంకటేష్ ఆలూరు నియోజకవర్గం



వైఎస్ఆర్సీపీ యువనేత బుసినే చంద్రశేఖర్,రైతు సంఘాలు, ప్రజా సంఘాలు దివాకర్ నాయుడు, దేవనకొండ మండల జడ్పిటిసి కిట్టు లుముంబా మండల కన్వీనర్ తపాలా శ్రీనివాసులు దేవనకొండ మండల ఎంపిటిసిలు, అన్ని గ్రామాల సర్పంచులు, వార్డు మెంబర్లు, సచివాలయ కన్వీనర్లు, రైతులు, ప్రజలు, వైయస్సార్సీపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.









# నవంబరు 13న శ్రీవారి ఆలయంలో కైశికద్వాదశి ఆస్థానం



తిరుమల, నవంబర్ 2 ,(ఆంధ్ర పత్రిక) : నవంబరు 13వ తేదీన కైశిక ద్వాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీవారి ఆలయంలో సాలకట్ల కైశిక ద్వాదశి ఆస్థానాన్ని టిటిడి ఘనంగా నిర్వహించనుంది. వేంకటతురైవార్, స్నపనబేరంగా పిలిచే ఉగ్రశ్రీనివా సమూర్తిని శ్రీదేవి భూదేవి సమేతంగా ఒక్క కైశిక ద్వాదశి రోజు మాత్రమే సూర్యోదయానికి ముందు మాడవీధులలో ఊరేగిస్తారు. చారిత్రక వివరాలలోనికి వెళితే కైశిక ద్వాదశిని ప్రబోధనోత్సవం అని, ఉత్తానద్వాదశి అని కూడా వ్యవహరిస్తారు. వివిధ గ్రంథాల్లో పేర్కొన్న విధంగా స్థితికారుడైన శ్రీమహావిష్ణువును మేల్కొల్పే పర్వదినాన్ని కైశికద్వాదశిగా వ్యవహరిస్తారు. శ్రీమహావిష్ణువు ఆషాఢశుక్ల ఏకాదశినాడు గాఢ నిద్రలోకి వెళ్ళారు. కైశికద్వాదశినాడు ఆయనను మేల్కొల్పు చేయడం రివాజు. సాక్షాత్తు శ్రీ మహావిష్ణువు స్వరూపంగా భావించే కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీవేంకటేశ్వరస్వామి కొలువైవున్న శ్రీవారి ఆలయంలో కైశికద్వాదశి మహోత్సవాన్ని ప్రతిఏటా టిటిడి ఘనంగా నిర్వహిస్తుంది. ప్రాశస్త్యం .. పురాణాల ప్రకారం శ్రీవైష్ణవ క్షేత్రాల్లో నిర్వహించే ముఖ్యమైన పర్వదినాల్లో కైశికద్వాదశి ఒకటి. శ్రీ వరాహ స్వామి కైశికపురాణంలోని 82 శ్లోకాలతో శ్రీ భూదేవికి కథగా చెప్పిన రోజును కైశిక ఏకాదశిగా పిలుస్తారు. ఈ కథ ఆధారంగా కైశిక ద్వాదశి ప్రత్యేకతను సంతరించుకుంది. నంబదువాన్ కథ కైశికద్వాదశి పురాణ నేపథ్యం విశేష ఘట్టాలతో కూడుకున్నది. శ్రీనంబదువాన్ (సత్యమూర్తి) అనే భక్తుడు స్వామివారికి కైశిక రాగంలో అక్షరమాలను నివేదించడానికి వెలుతుండగా మార్గమధ్యంలో ఒక బ్రహ్మరాక్షసుడు తారసపడి తినేస్తానన్నాడు. అందుకు నంబదు వాన్ సమాధానంగా తాను ప్రస్తుతం శ్రీవారికి సంకీర్తనార్చన చేయడానికి వెళుతున్నానని తప్పక తిరిగివచ్చి ఆ బ్రహ్మరాక్షసుని క్షుద్బాధను తీరుస్తానని ప్రమాణం చేశాడు. అన్న ప్రకారం స్వామివారికి కైశిక రాగంలో అక్షరమాలను నివేదించి బ్రహ్మరాక్షసుని చెంతకు వచ్చాడు. భక్త నంబదువాన్ భక్తికి, సత్యనిరతికి ముగ్ధుడై స్వామివారు మోక్షం ప్రసాదించారు. ఈ విధంగా ఉత్తానద్వాదశికి కైశికద్వాదశి అనే నామకరణం కలిగింది. సూర్యదయానికి ముందే లిఎందుకు 14వ శతాబ్దంలో ఉగ్రశ్రీనివాసమూర్తి ఊరేగింపు జరుగుతూ ఉండగా సూర్య కిరణాలు స్వామివారి విగ్రహం మీద పడగానే భాగీ అగ్ని ప్రమాదం జరిగింది. అప్పటి నుండి సూర్యోదయానికి ముందే ఊరేగింపు నిర్వహిస్తున్నారు. ఆస్థానం ఉగ్రశ్రీనివాసమూర్తిని శ్రీదేవి భూదేవి సమేతంగా సూర్యోదయానికి ముందే తెల్లవారురుఝామున ఆలయ అర్చకులు తిరుమాడ వీధులలో ఊరేగిస్తారు. అనంతరం ఆలయం లోపల ఉదయం 6 నుండి ఉదయం 7.30 గంటల వరకు కైశిక ద్వాదశి ఆస్థానాన్ని పురాణ పారాయణం ద్వారా ఘనంగా నిర్వహిస్తారు. దీనితో సాలకట్ల కైశికద్వాదశి ఉత్సవం పూర్తవుతుంది.

# శ్రీ కపిలేశ్వరాలయంలో కార్తీక మహోత్సవాలు ప్రారంభం



తిరుపతి, తిరుమల, నవంబర్ 2 ,(ఆంధ్ర పత్రిక) : తిరుపతి శ్రీ కపిలేశ్వరస్వామివారి ఆలయంలో శనివారం గణపతి హోమంతో విశేషపూజహోమ మహోత్సవాలు వైభవంగా ప్రారంభ మయ్యాయి. కార్తీక మాసాన్ని పురస్కరించుకుని ఆలయంలో నెల రోజుల పాటు హోమ మహోత్సవాలు నిర్వహిస్తున్నారు. గణపతి హోమం చేయడం వల్ల జీవితంలో ఎదురయ్యే విఘ్నాలు తొలగుతాయని అర్చకులు తెలిపారు. ఈ సందర్భంగా ఉదయం పంచమూర్తులకు పాలు, పెరుగు, తేనె, చందనం, విభూదితో విశేషంగా స్నపన తిరుమంజనం నిర్వహించారు. సాయంత్రం గణపతిపూజ, పుణ్యాహవచనం, వాస్తుపూజ, పర్యగ్ని కరణం, మృత్సంగ్రహణం, అంకురార్పణ, కలశస్థాపన, అగ్నిప్రతిష్ఠ, గణపతి హోమం, లఘుపూర్ణాహుతి నిర్వహించనున్నారు. నవంబరు 3, 4వ తేదీలలో కూడా గణపతి హోమం జరుగనుంది. నవంబరు 5వ తేదీ నుంచి శ్రీ సుబ్రమణ్యస్వామివారి హోమం : నవంబరు 5 నుండి 7వ తేదీ వరకు శ్రీసుబ్రమణ్య స్వామివారి హోమం మూడు రోజుల పాటు ఘనంగా జరుగనుంది. నవంబరు 7న సాయంత్రం 5.30 గంటలకు శ్రీ సుబ్రమణ్యస్వామివారి కల్యాణం నిర్వహిస్తారు. అదేవిధంగా నవంబరు 8న శ్రీ దక్షిణామూర్తి స్వామివారి హోమం, నవంబరు 9న శ్రీ నవగ్రహ హోమం జరుగనున్నాయి. నవంబరు 10 నుంచి 18వ తేదీ వరకు శ్రీ కామాక్షి అమ్మవారిహోమం(చండీహోమం), నవంబరు 19 నుంచి 29వ తేదీ వరకు శ్రీ కపిలేశ్వర స్వామివారి హోమం(రుద్రహోమం) నిర్వహించనున్నారు. నవంబరు 29న శ్రీ శివపార్వతుల కల్యాణం చేపడతారు.

నవంబరు 30న శ్రీకాలభైరవ స్వామివారి హోమం, డిసెంబరు 1న శ్రీచండికేశ్వరస్వామివారి హోమం, త్రిశూలస్నానం, పంచమూర్తుల తిరువీధి ఉత్సవం నిర్వహించనున్నారు. గృహస్తులు రూ.500/- చెల్లించి ఒక రోజు హోమంలో పాల్గొనవచ్చు. గృహస్తులకు ఒక ఉత్తరీయం, ఒక రవికె, అన్నప్రసాదం అందజేస్తారు. పవిత్రమైన కపిలతీర్థంలోని శ్రీకపిలేశ్వరస్వామివారి క్షేత్రంలో హోమాల్లో పాల్గొనడం ఎంతో పుణ్యఫలమని అర్చకులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో దేవేంద్రబాబు, ఏఈవో సుబ్బరాజు, సూపరిం టెండెంట్లు కృష్ణవర్మ, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ బాలక్రిష్ణ, ఆలయ అర్చకులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఘోర రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతి






ఎమ్మిగనూరు, తిరుమల, నవంబర్ 2 ,(ఆంధ్ర పత్రిక) : నందవరం మండలం హలహర్వి గ్రామ పంచాయతీ ధర్మాపురం సమీపంలో ఇటుకల బట్టిల దగ్గర శనివారం ఘోర రోడ్డు ప్రమాదంలో చోటు చేసుకున్న అక్కడికక్కడే ఒక మహిళ మృతి మరో ఇద్దరు విషయంగా వున్న మహిళలు కర్నూలు ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందారని ఎస్సైఐ శ్రీనివాసులు పేర్కొన్నారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. పోలీసులు తెలిపిన వివరాలు మంత్రాలయం నేషనల్ హైవే రోడ్డు పై స్వగ్రామాలకు ప్రయాణిస్తున్న హలహర్వి గ్రామ పంచాయతీ ధర్మాపురం గ్రామ సమీపంలో ఇటుకల బట్టిల దగ్గర బెంగళూరు నుంచి మంత్రాలయం అతివేగంగా వస్తున్న కారు ముందుగా వెళ్తున్న ఆటో ను ఢీ కొట్టిగా రోడ్డు ప్రమాదం చోటు చేసుకొని ముగ్గురు మహిళలు మృతి చెందన సంఘటన జరిగింది. మరో ఇద్దరు చిన్నారులను చికిత్స నిమిత్తం కర్నూలు ఆస్పత్రికి తరలించారు. రోడ్డు ప్రమాదానికి గురైన ముగ్గురు మహిళలు హలహర్వి గ్రామానికి చెందిన ఇద్దరు మహిళలు కురవ వీర నాగమ్మ 60 సం. గౌరమ్మ 50 సం. మంత్రాలయం మండలం కేంద్రానికి చెందిన బీబి 32 సం. మరో ఇద్దరు రోడ్డు ప్రమాదానికి గురై విషమంగా వున్న చిన్నారులు నాజీయా 8 సం. ఖాజా వలి 3 సం. మెరుగైన చికిత్స నిమిత్తం కర్నూలు ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# స్విమ్స్‌నిర్మాణంలో ఉన్న భవనాలను వేగంగా పూర్తి చేయాలి

## వైద్య సౌకర్యాలపై రోగులతో మాట్లాడిన టీటీడీ ఈవో జె.శ్యామలరావు

## టీటీడీ అందిస్తున్న సేవలపై సంతృప్తి వ్యక్తం చేసిన రోగులు





తిరుపతి, తిరుమల, నవంబర్ 2 ,(ఆంధ్ర పత్రిక) : స్విమ్స్ ఆసుపత్రిలో నిర్మాణంలో ఉన్న శ్రీ బాలాజీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆంకాలజీ, సెంట్రల్ డ్రగ్ స్టోర్, ఇతర భవనాలను వేగవంతంగా పూర్తి చేసి రోగులకు అందుబాటులోనికి తీసుకురావాలని ఇంజనీరింగ్ అధికారులను టీటీడీ ఈవో జె.శ్యామలరావు ఆదేశించారు. స్విమ్స్ డైరెక్టర్ డాక్టర్ ఆర్ వి. కుమార్ తో కలిసి శనివారం సాయంత్రం స్విమ్స్‌లోని వివిధ విభాగాలలో రోగులకు అందుతున్న వైద్య సౌకర్యాలపై ఈవో సమీక్షించారు. ఇందులో ప్రధానమైన విభాగాలతో పాటు, జనరల్ సర్జరీ, జనరల్ మెడిసిన్, న్యూరాలజీ తదితర విభాగాధిపతులతో వారి వారి విభాగాలలో జరుగుతున్న చికిత్సలు, మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు, రోగుల సంఖ్య పెంచేందుకు తీసుకోవలసిన చర్యలపై సమీక్షించారు. అనంతరం జనరల్ వార్డ్, పద్మావతి ఆసుపత్రిలోని మూడవ అంతస్తులోని ఆపరేషన్ థియేటర్లు పరిశీలించి పలు సూచనలు చేశారు. తరువాత అత్యవసర చికిత్స విభాగంలో వైద్యులు రోగులకు అందిస్తున్న వైద్య సేవలు, ఇతర సౌకర్యాలు, ఎన్ టిఆర్ ఆరోగ్యశ్రీ వైద్య సేవలు, ఓపి రిజిస్ట్రేషన్ తదితర అంశాలను రోగులను అడిగి తెలుసుకున్నారు. రోగుల సహాయకుల గదిని పరిశీలించి అక్కడ వేచి ఉన్న వారితో టీటీడీ అందిస్తున్న భోజనం, వైద్య సౌకర్యాల గురించి ఈవో మాట్లాడి తెలుసుకున్నారు. ఇందులో భాగంగా చిత్తూరు జిల్లా వి.కోటకు చెందిన దొరస్వామి(గుండె ఆపరేషన్), కడప జిల్లా జమ్మలమడుగుకు చెందిన శ్రీ సుబ్బారావు ( హెర్నియా ఆపరేషన్), చిత్తూరుకు చెందిన శ్రీ చక్రవర్తి (హార్ట్ ఆపరేషన్), జనరల్ సర్జరీ చేయించుకున్న శ్రీ సాయినాథ్ తదితర రోగులతో ఈవో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సహాయం గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రోగులు, వారి సహాయకులు టీటీడీ అందిస్తున్న నాణ్యమైన వైద్యం, ఇతర సౌకర్యాలపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిఈ సత్యనారాయణ, ఎస్ఈ మనోహరం, ఎస్ఈ ఎలక్ట్రికల్ వెంకటేశ్వర్లు, ఈఈలు శ్రీ ప్రసాద్, శ్రీ మల్లికార్జున్, స్విమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రామ్, ఆర్ఎంఓ డాక్టర్ కోటిరెడ్డి, నర్సింగ్ డిప్యూటీ డైరెక్టర్ శ్రీమతి ప్రభావతి,పలువురు వైద్యులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# నకిలీ ఇంటి పట్టా సృష్టించే వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి



ఎమ్మిగనూరు. నవంబర్ 2 ,(ఆంధ్ర పత్రిక) : ఇంటి స్థలాన్ని నకిలీ పట్టాలను సృష్టించే కబ్జా దారుల వ్యక్తులపై సంబంధిత రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకొని నిజమైన పట్టా దారునికి న్యాయం చేయాలని ఏపి ఎమ్మార్పీఎస్ తాలుకా అధ్యక్షులు జయరాజు. ప్రసన్న లు పేర్కొన్నారు. శనివారం విలేకరుల సమావేశంలో ఏపి ఎమ్మార్పీ ఎస్ అధ్యక్షులు మాట్లాడుతూ నందవరం మండలం హలహర్వి గ్రామంలో ఇంటి స్థలాలు లేని నిరుపేదలకు మాజీ మంత్రి వర్యులు స్వర్గీయ బివి మోహన్ రెడ్డి హయాంలో బివి కాలనీలో మంగళ సుజాత భర్త మోగప్ప కు 1999 సంవత్సరంలో సర్వే నెంబరు ఎ2. 278 / బి1లో ప్లాట్ నెంబర్ 405. మూడు సెంట్ల ఇంటి స్థలాన్ని ప్రభుత్వం మంజూరు చేసింది. అయితే ప్రభుత్వం ఇచ్చిన ఇంటి పట్టా స్థలంలో ఇచ్చినప్పటికీ నుంచి ఆ స్థలంలోనే దిబ్బను ఏర్పాటు చేసుకొన్నాం. అందులో చిన్న కొట్టాన్ని వేసుకోవడం జరిగింది. అయితే ఇప్పుడు కుటుంబం సభ్యులు పెరగడంతో ఇల్లు కట్టుకోవాలని ఉద్దేశంతో ఆ ఇంటి ఖాళీ స్థలంలో ఇంటి నిర్మాణం చేపట్టడానికి వెళితే అక్కడ ఉన్నటువంటి బోయజయమ్మ, బోయ రాఘవేంద్ర ,బోయ నారాయణ వీరందరూ వీరి ఇంటి స్థలము పైకి వచ్చి వీరి పై దౌర్జన్యంగా దాడి చేసి వీరిఇంటి స్థలాన్ని కబ్జా చేసి నకిలీ ఇంటి పట్టాను ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయం లో వారి పేరు మీదుగా సృష్టించుకున్నారు .కాబట్టి నిజమైన లబ్ధిదారులకు న్యాయం చేయాలని కోరారు న్యాయం జరగలేని పక్షంలో ఏపీ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున తాహశీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎమ్మార్పీఎస్ నాయకులు కేజ్రీయ, దేవాపాల్ , గోనెగండ్ల మండల అధ్యక్షుడు మునియప్ప తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 6 తేదీ టీటీడీ నూతన పాలకమండలి ప్రమాణ స్వీకారం




తిరుమల, నవంబర్ 2 ,(ఆంధ్ర పత్రిక) : కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారి సన్నిధిలో బుధవారం ఆరవ తేదీ ఉదయం తిరుమల తిరుపతి దేవస్థానం నూతన పాలకమండలి ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ముందుగా బి ఆర్ నాయుడు టీటీడీ అధ్యక్షులుగా ప్రమాణ స్వీకారం చేస్తారు. అనంతరం వరుసగా 15 మంది పాలక మండలి సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. నూతనంగా ఏర్పాటైన కూటమి ప్రభుత్వం 24 మంది సభ్యులతో తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి ఏర్పాటు చేసింది. పాలకమండలి ప్రమాణస్వీకారోత్సవానికి తిరుమల తిరుపతి దేవస్థానం ఇప్పటినుండి ఏర్పాట్లను ముమ్మరం చేస్తుంది. ఈ ప్రమాణ స్వీకారోత్సవానికి కేంద్ర రాష్ట్ర మంత్రులు హాజరవుతారని తెలుస్తోంది. ఈ పాలకమండలిలో తెలుగుదేశం పార్టీ, జనసేన, భారతీయ జనతా పార్టీ వీళ్లకు చోటు కల్పించారు. ఆంధ్రప్రదేశ్ కే కాకుండా, తెలంగాణ, మహారాష్ట్ర, కర్ణాటక, రాష్ట్ర సభ్యులకు పాలక మండలి లో స్థానం కల్పించారు. ప్రమాణ స్వీకారం ముగియగానే తొలుత పాలక మండలి సమావేశం తిరుమల అన్నమయ్య భవన్లో ఏర్పాటు కానుంది. నూతన పాలక మండలి పరిమితి రెండు సంవత్సరాలు. ఈ కాలంలో పాలక మండలి సభ్యులు భక్తులకు ఇతోదిక సౌకర్యాలు కల్పిస్తారని ఆశిద్దాం.

# అక్రమ కర్ణాటక మద్యం స్వాధీనం

## ద్విచక్ర వాహనం సీజ్



మంత్రాలయం , నవంబర్ 2 ,(ఆంధ్ర పత్రిక) :మంత్రాలయం మండల పరిధిలోని మాధవరంలో శనివారం అక్రమ కర్ణాటక మద్యం తరలిస్తున్న కొసిగి మండలము డి.బెలగల్ గ్రామానికి చెందిన డి.తిరుమలేశు, డి. చెన్న కేశవరెడ్డి అనే ఇద్దరు వ్యక్తులను జిల్లా ఎస్పి బిందూ మాధవ్ ఆదేశాల మేరకు మాధవరం ఎస్ ఐ, సిబ్బంది మాధవరం గ్రామం ఊరి బయట అక్రమంగా కర్ణాటక మద్యం తరలిస్తున్న వారిని అరెస్టు చేసి వారి వద్ద నుంచి కర్ణాటక రాష్ట్రానికి చెందిన 384 ఒరిజినల్ ఛాయిస్ డీలక్స్ విస్కీ టెట్రా ప్యాకెట్లను నాలుగు బాక్సులతో పాటు పల్సర్ ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు మాధవరం ఎస్ ఐ విజయ్ కుమార్ తెలిపారు.ఎవరైనా అక్రమంగా కర్ణాటక మద్యం తరలిస్తే కేసులు నమోదు చేస్తామని తెలిపారు.

# ప్రమాదరహిత రోడ్లే మన కూటమి ప్రభుత్వ లక్ష్యం

## మిషన్ పాత్ హోల్ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రాలయం టీడీపీ ఇంచార్జ్ రాఘవేంద్ర రెడ్డి



మంత్రాలయం నవంబర్ 2 ,(ఆంధ్ర పత్రిక) :ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు రాష్ట్రంలో గుంతలు లేని రోడ్లను పూర్తి చేయాలని,అందులో బాగంగా కోసిగి-పెద్దతుంబలం రహదారి మరమ్మత్తుల పనులు ప్రారంభించిన టీడీపి ఇంచార్జి రాఘవేంద్ర రెడ్డి మంత్రాలయం నియోజకవర్గానికి సంబంధించి రహదారి మరమ్మత్తులు రెండు కోట్ల రూపాయలతో పనులను చేపట్టనున్నట్లు అందులో శనివారం కోసిగి - పెద్దతుంబలం రహదారి మరమ్మతు పనులకు భూమి పూజ చేసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రజలకు సులభతరం మరియు ప్రమాద రహిత రోడ్లు అందించడమే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లక్ష్యంమని,గత వైసీపీ ప్రభుత్వంలో భారీ గుంతలతో అధ్వానంగా మారిన పల్లెల రహదారులను మరమ్మతులు చేయడానికి దాదాపు రెండు కోట్ల రూపాయల నిధులు మంజూరు చేశారని, ఆర్ అండ్ బి రోడ్లుకు చంద్రబాబు 600 కోట్లు మంజూరు చేశారని, అవసరమైతే ఇంకా 300 కోట్లు ఇవ్వడానికి కూడా సిద్ధంగా ఉన్నారని. అలాగే రాష్ట్రవ్యాప్తంగా 500 కిలోమీటర్ల తారు రోడ్ల మరమ్మత్తుల పనులను ఒకేసారి ప్రారంభించామని టిడిపి ఇంచార్జ్ అన్నారు. ఈ కార్యక్రమంలో ముత్తురెడ్డి రామిరెడ్డి,,జ్ఞానేష్, బిజెపి రాముడు,,వక్రని వెంకటేష్ నర్సిరెడ్డి,అరివిలి వీరేష్, కోసిగియ్య, సొట్టన్నా,వీరారెడ్డి మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఈనెల 5న పెద్ద శేష వాహనంపై

# మలయప్ప స్వామి దర్శనం

తిరుమల, తిరుమల, నవంబర్ 2 ,(ఆంధ్ర పత్రిక) : తిరుమలలో నవంబరు 5వ తేదీన నాగుల చవితి పర్వదినం సందర్భంగా పెద్దశేష వాహనంపై రాత్రి 7 నుండి 9 గంటలవరకు శ్రీ మలయప్పస్వామివారు ఉభయ దేవేరులతో కలిసి దర్శనమివ్వనున్నారు. సర్పరాజైన ఆదిశేషువు జగన్నాథునికి నివాస భూమిగా, తల్పంగా, సింహాసనంగా స్వామివారికి విశేష సేవలందించినట్లు పురాణాలు చెబుతున్నాయి.శ్రీ వేంకటేశ్వరస్వామి సహస్రనామాలతో శేషసాయి, శేషస్తుత్యం, శేషాద్రి నిలయం అంటూ నిత్య పూజలు అందుకుంటున్నారు. అటు రామావతారంలో లక్ష్మణుడిగా, కృష్ణావతారంలో బలరామునిగా స్వామివారికి అత్యంత సన్నిహితునిగా వ్యవహరించే ఆదిశేషువు శ్రీ వైకుంఠంలోని నిత్యసూరులలో ఆద్యుడు. ఈ విధంగా స్వామివారు, దాసభక్తికి మారురూపంగా నిలిచే తన ప్రియ భక్తుడైన శ్రీ ఆదిశేషుడిపై ఉభయదేవేరులతో కూడి తిరువీధులలో విహరిస్తూ భక్తులకు అభయమివ్వడమే కాకుండా శరణాగతి ప్రపత్తిని కూడా సాక్షాత్కరింపచేస్తాడు. అందుకే బ్రహ్మోత్సవ వాహన సేవలలో కూడా తొలి ప్రాధాన్యత ఆదిశేషునికే ఆ భగవంతుడు కల్పించాడు.

## తీవ్ర ఉద్రిక్తతల నడుమ

# రైల్వే ఆక్రమణలు తొలగింపు

### కనీసం నివేసిన స్థలాలు కూడా కేటాయించలేదు...

### రోడ్డున పడ్డ 35 కుటుంబాలు..



పెడన, నవంబర్ 2 ,(ఆంధ్ర పత్రిక) : నిరుపేద కూలీలకు పలు శాఖల అధికారులకు మధ్య ఉద్రిక్తతల నడుమ రైల్వే స్థలాన్ని ఆక్రమణ నుంచి తొలగించారు. దాదాపు 50 ఏళ్లకు పైగా అక్కడే నివాసం ఉంటున్న 35 కుటుంబాలు రోడ్డున పడ్డాయి. దీంతో పెడన పట్టణం ఒక్కసారిగా వేడెక్కింది. బాధితులకు అధికారులకు మధ్య వాగ్వాదం చోటు చేసుకున్న సంఘటన కూడా జరిగింది. పెడనలోని స్థానిక 18 వ వార్డులోని ఇందిరా కాలనీ వద్ద రైల్వే శాఖకు చెందిన ఎకరం 48 సెంట్లు భూమిని ఆక్రమణల నుంచి శనివారం ఉదయం తొలగించారు. ఈ ప్రాంతంలో దాదాపు 50 సంవత్సరాలుగా కూలీలు నివాసం ఉంటున్నారు. అయితే ఏడాదిన్నరలో రెండుసార్లు ఈ స్థలాన్ని ఖాళీ చేయాలని నోటీసులు కూడా జారీ చేశారు. వీరిలో సగానికి పైగా పైడమ్మ ఆలయం వద్ద ఉన్న జగనన్న కాలనీలో నివేసిన స్థలాలను గత రాష్ట్రప్రభుత్వం కేటాయించింది. తదనంతరం స్థలాల్లో కట్టడాలు చేపట్టుగా బిల్లులు మంజూరు కాకపోవడంతో వివిధ దశలోనే ఉన్నాయని బాధితులు వాపోతున్నారు. ఈ నేపథ్యంలో గత వారం రోజుల క్రితం రెండోసారి రైల్వే అధికారులు నోటీసులు జారీ చేశారు. వీటిపై స్పందించిన బాధితులు తమ గృహాలు నిర్మించుకుంటున్నామని ఆరు నెలలు గడువు కోరారు. అధికారులు ససేమిరా అనడంతో ఉద్రిక్తతలు నడుమ నివేసిన గృహాలను యంత్రాలతో కూల్చివేశారు. బాధితుల వద్ద నుంచి ఘర్షణ తలెత్తుతుందని ముందుగానే గ్రహించిన రైల్వే ఉన్నతాధికారులు శనివారం ఉదయాన్నే విజయవాడ, భీమవరం, గుడివాడ సెక్షన్లకు చెందిన రైల్వే ఉన్నత స్థాయి ఉద్యోగులు, క్రింది స్థాయి సిబ్బంది, అలాగే రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్, గవర్నమెంట్ రైల్వే పోలీస్, రైల్ ఫోర్ మాస్, స్థానిక పోలీసులు, రెవెన్యూ, మున్సిపల్ అధికారులు, భారీ బలగాలతో ఘటన స్థలానికి చేరుకుని ఆక్రమణలను కూల్చివేశారు..

# కర్నాటక మద్యం స్వాధీనం



ఎమ్మిగనూరు, నవంబర్ 2 ,(ఆంధ్ర పత్రిక) : నందవరం మండల పరిధిలోని కైరవాడి గ్రామ శివారులో బైక్ పై కర్నాటక మద్యం తీసుకెళ్ళుతుండగా పట్టుబడిన వ్యక్తులపై కేసు నమోదు చేసి కర్నాటక మద్యం స్వాధీనం చేసుకొన్నట్లు ప్రొహిబిషన్ ఎక్సైజ్ సీఐ రమేష్ రెడ్డి పేర్కొన్నారు. పట్టుబడిన వ్యక్తి నందవరం మండల ఇబ్రహీం పురం గ్రామానికి చెందిన మహేష్ తండ్రి శివరాం బైక్ పై అక్రమ కర్నాటక మద్యం 672 ఏడు బాక్సులు ఒరిజినల్ ఛాయిస్ విస్కీ ట్రెక్టా ప్యాకెట్లు ను స్వాధీనం చేసుకొని రిమాండ్ కు పంపించినట్లు తెలిపారు. కర్నాటక మద్యం విలువ రూ 28 వేల రూపాయలు అంచనా వేశారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్ఐ ఇస్మాయిల్. హెడ్ కానిస్టేబుల్. కాన్ స్టేబుల్స్. సిబ్బంది పాల్గొన్నారు.

## ఉభయ తెలుగు రాష్ట్రాల్లో కార్తీక శోభ

(మొదటి పేజీ తరువాయి)

శైవ క్షేత్రాలు కార్తికమాసం శోభను సంతరించుకున్నాయి. కార్తికమాసం తొలిరోజు కావడంతో శనివారం తెల్లవా రుజాము నుంచి మహిళలు, భక్తులు ఆలయాలకు పోటెత్తారు. మహాశివునికి ప్రత్యేక పూజలు చేస్తున్నారు. ముక్కంటి సన్నిధిలో దీపాలు వెలిగిస్తున్నారు. భద్రాచలంలో పవిత్ర గోదావరిలో పుణ్య స్నానాలు ఆచరించిన భక్తులు.. కార్తిక దీపాలు వదులుతున్నారు. శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్నారు. వేములవాడలోని రాజరాజేశ్వరస్వామి వారి ఆలయంలో కార్తిక వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. స్వామివారి కల్యాణ మండపంలో కార్తిక పురాణ ప్రవచనం గావిస్తున్నారు. రాజన్న దర్శనానికి భక్తులు బారులు తీరారు. సాయంత్రం సామూహిక కార్తిక దీపోత్సవం, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. గోదావరి, కృష్ణా తీరంలోని శైవాలయాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. వేకువజామునే స్వామివారిని దర్శించుకున్న భక్తులు, కార్తిక దీపాలు వెలిగించారు. కాగా, కార్తికమాసం సందర్భంగా భక్తుల కోసం పంచారామాలకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడుపుతున్నది. వివిధ డిపోల నుంచి అన్నవరం, కాళేశ్వరం, శ్రీశైలం, అరుణాచలం, వేములవాడతోపాటు ప్రసిద్ధ శివాలయాలకు ప్రత్యేక సర్వీసులు ఏర్పాటుచేసింది. శ్రీశైలం, శ్రీకాళహస్తి, అన్నవరం, పట్టిసీమ, ద్రాక్షారామం, సామర్లకోట తదితర క్షేత్రాల్లో భక్తులు ఉదయం నుంచే దర్శనాలకు వచ్చారు.

## విజయనగరంలో ఎమ్మెల్సీ ఎన్నికలు

(మొదటి పేజీ తరువాయి)

ప్రక్రియ ప్రారంభమైంది. పట్టభద్రులైన ఓటర్ల నమోదు ప్రక్రియ ఆరంభమైంది. దీంతో ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఉవ్విళ్లూరుతున్న వివిధ రాజకీయ పార్టీలకు చెందిన ఆశావహులైన అభ్యర్థులు ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధమవుతున్నారు. స్థానిక సంస్థల కోటా ఎమ్మెల్సీ ఎన్నికకు శనివారం షెడ్యూల్ విడుదల అయింది ఈరోజు నుంచి విజయనగరం జిల్లాలో ఎన్నికల నియమావళి అమలు కానుంది. ఈ నెల 28వ తేదీన విజయనగరం జిల్లా స్థానిక సంస్థల కోటా ఎమ్మెల్సీ ఎన్నిక జరగనుంది. ఈ నెల 4వ తేదీ నుంచి 11వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ, 12న నామినేషన్ల పరిశీలన ఉంటుంది. ఈ నెల 14వ తేదీ వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఉంటుంది. ఈ నెల 28న ఉదయం 8 నుంచి సాయంత్రం 4 వరకు ఎమ్మెల్సీ ఎన్నికకు ఓటింగ్ జరుగుతుంది. రఘురాజుపై అనర్హత వేటుతో విజయగనరం జిల్లా ఎమ్మెల్సీ స్థానం ఖాళీగా ఉన్న విషయం తెలిసిందే.

## అమెరికా అధ్యక్ష ఎన్నికలు..

(మొదటి పేజీ తరువాయి)

విధానంపైనా మాట్లాడుతున్నారు. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో తాను విజయం సాధించి అధికారంలోకి వస్తే దేశంలో సరికొత్త ఆర్థిక అద్భుతాన్ని సృష్టిస్తానని రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ అన్నారు. మిచిగాన్‌లోని డెట్రాయిట్‌లో జరిగిన ప్రచార ర్యాలీలో ఆయన మాట్లాడుతూ డెమోక్రటిక్ అభ్యర్థి కమలాహారిస్ ఆర్థిక విధానాల్లో పూర్తిగా వైఫల్యం చెందారని విమర్శించారు. ఆమె విఫల ఆర్థిక అజెండా కారణంగా ఇటీవలే ప్రైవేటురంగంలో 30 వేల ఉద్యోగాలు తుడిచిపెట్టుకుపోయాయన్నారు. తయారీ రంగంలోనూ దాదాపు 50వేల ఉద్యోగాలు కోల్పోయామని పేర్కొన్నారు. హారిస్ అధికారంలోకి వస్తే ఆర్థికవ్యవస్థ విపత్తులను ఎదుర్కోవాల్సి వస్తుంద న్నారు. 'హారిస్ విధానాలు దేశాన్ని నాశనం చేసేలా ఉన్నాయి. వాటివల్ల అమెరికన్ కార్మికులు మునిగిపోతున్నారు. ఆమె ఒక రాడికల్ లెఫ్ట్ మార్క్సిస్ట్, ఎఅఇని రద్దు చేస్తానని, మా తుపాకులు జప్తు చేస్తానని ప్రతిజ్ఞ చేసింది. కాని నేను మాత్రం దేశంలో ఉన్న ద్రవ్యోల్బణాన్ని అంతం చేస్తానని, పన్నులు తగ్గిస్తానని ప్రతిజ్ఞ చేస్తున్నాను. వేలకొద్దీ కర్మాగారాలను అభివృద్ధి చేస్తాను. నా పాలనలో హింసాత్మక నేరాలు జరగకుండా అణచివేస్తాను' అని పేర్కొన్నారు. దేశ సమస్యలే కాకుండా ప్రపంచదేశాల పరిస్థితులను నిరంతరం గమనిస్తుంటానని డొనాల్డ్ ట్రంప్ అన్నారు. పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతలను నివారించడానికి, రష్యా- ఉక్రెయిన్‌కు మధ్య జరుగుతున్న యుద్ధాన్ని ఆపడానికి ప్రయత్నిస్తానన్నారు. మూడో ప్రపంచయుద్ధం రాకుండా నిరోధిస్తానని హామీ ఇచ్చారు. అమెరికా సైన్యాన్ని బలోపేతం చేయడానికి, ఆధునికీకరించడానికి తగిన చర్యలు తీసుకుంటామని ట్రంప్ అన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద క్షిపణి రక్షణ కవచాన్ని నిర్మిస్తామన్నారు. పిల్లలు, యువతకు దేశాన్ని, మన చరిత్రను, జెండాను గౌరవించడం నేర్పిస్తానన్నారు. జెండాను అగౌరవపరిచినవారికి ఒక ఏడాది జైలు శిక్ష విధిస్తానని పేర్కొన్నారు. దేశ పౌరుల మతపరమైన స్వేచ్ఛను, వాక్ స్వాతంత్ర్యాన్ని పునరుద్ధరిస్తానన్నారు. దేశ సరిహద్దులను కాపాడుకుంటూ అక్రమ వలసలను నివారిస్తామని ట్రంప్ అన్నారు. ఇకపోతే ట్రంప్ విధానాలను కమలా ఎండగుడుతున్నారు. అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అమెరికా ప్రజల్లో విద్వేషాలు రేకెత్తిస్తున్నారని డెమోక్రాటిక్ అభ్యర్థి కమలాహారిస్ అన్నారు. అమెరికాకు ట్రంప్ కంటే మెరుగైన అధ్యక్షుడు అవసరమని అభిప్రాయం వ్యక్తంచేశారు. ఇక్కడి ప్రజల పాత్ర, బాధ్యతలను అర్థం చేసుకొనే వ్యక్తి వారికి కావాలని, ప్రపంచానికే ఆదర్శంగా కనిపించే నాయకుడు అమెరికా అధ్యక్షుడిగా ఉండాలని ఆమె పేర్కొన్నారు. కానీ ట్రంప్ అమెరికన్ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై కాకుండా తన రాజకీయ ప్రత్యర్థులపై ప్రతీకారం తీర్చుకోవడంపై దృష్టిపెడతారని హారిస్ అన్నారు.

## 11 నెలల్లోనే అభివృద్ధి పరుగులు

**హైదరాబాద్,నవంబరు 2 (ఆంధ్రపత్రిక):** కాంగ్రెస్ హయాంలో చీకట్లను తరిమేసి వెలుగులు నింపామని సిఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఉచిత బస్సు ప్రయాణం, రైతు భరోసా, రుణమాఫీ, తక్కువ ధరకే గ్యాస్ సిలిండర్ ఇలా తదితర అంశాలను వివరిస్తూ ఎక్స్‌లో పోస్టు చేశారు. ఈ మేరకు ప్రధాని మోడీ విమర్శలకు ఘాటు సమాధానం ఇచ్చారు. కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలో ఆనందం వెల్లువిరుస్తోందన్నారు. ముఖ్య మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన 48 గంటల్లోనే రెండు వాగ్దానాలను నెరవేర్చామని.. 11 నెలల్లోనే దాదాపు 50వేల మంది యువతకు ఉద్యోగాలు కల్పించామని సీఎం రేవంత్ ఎక్స్‌లో పోస్టు చేశారు. 'ప్రియమైన నరేంద్ర మోదీ జీ. నా రాష్ట్రం, నా ప్రభుత్వం గురించి మీరు చేసిన ప్రకటనలలో అనేక అపోహలు, అవాస్తవాలపై స్పష్టత ఇవ్వడానికి నేను సంతోషిస్తున్నాను. డిసెంబర్ 7న తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రమాణ స్వీకారం చేసినప్పటి నుంచి రాష్ట్రంలో ఆనందం ఆశలు వెల్లువెత్తాయి. దశాబ్దం బీఆర్ఎస్ దుష్పరిపాలన పోయి ప్రజల్లో సంతోషం వెల్లివిరిసిందన్నారు. బాధ్యతలు స్వీకరించిన రెండు రోజుల్లోనే, తెలంగాణ ప్రభుత్వం మొదటి, రెండవ వాగ్దానాన్ని నెరవేర్చింది. అన్ని టీజీఎస్ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద 10 లక్షల ఆరోగ్య సంరక్షణ, ఆసుపత్రి కవరేజీని విడుదల చేసింది. గత 11 నెలల్లో తెలంగాణాలోని సోదరీమణులు, తల్లులు ఒక్క రూపాయి కూడా చెల్లించకుండా ప్రయాణించారు. రాష్ట్రవ్యాప్తంగా 101 కోట్ల మంది మహిళలు ఉచిత బస్సు ప్రయాణం చేశారు.

## బాంబు బెదిరింపుల వేళ..

(మొదటి పేజీ తరువాయి)

క్యాట్రిడ్జ్(పేలుడు పదార్థం) దొరకడం పలు అనుమానాలకు తావిస్తోంది.వివరాల ప్రకారం.. అక్టోబర్ 27వ తేదీన దుబాయ్ నుంచి ఢిల్లీకి ఎయిర్ ఇండియా విమానం చేరుకుంది. ప్రయాణీకులందరూ విమానం దిగిన తర్వాత విమానంలోని ఓ సీటులో క్యాట్రిడ్జ్‌ను సిబ్బంది గుర్తించారు. ఈ క్రమంలో ఎయిర్ ఇండియా సంస్థలకు చెందిన అధికారులు మాట్లాడుతూ.. ఢిల్లీకి వచ్చిన ఎయిర్ ఇండియా ఫ్లైట్ సీటు జేబులో క్యాట్రిడ్జ్(పేలుడు పదార్థం) దొరికింది. అయితే, అప్పటికే ప్రయాణికులంతా సురక్షితంగా దిగారు. భద్రతా ప్రొటోకాల్‌ను పాటిస్తూ ఈ విషయంపై ఎయిర్‌పోర్ట్ పోలీసులకు ఫిర్యాదు చేశామని చెప్పుకొచ్చారు. ఈ ఘటనపై దర్యాప్తు చేపట్టినట్టు పోలుసులు కూడా వెల్లడిం చారు.ఇదిలా ఉండగా.. ఇటీవలి కాలంలో విమానాలు, స్కూల్స్, హెూటల్స్‌కు బాంబు బెదిరింపు కాల్స్ పెరిగిన విషయం తెలిసిందే. పలు వురు ఆకతాయిలు.. ఫేక్ బెదిరింపు కాల్స్ చేయడంతో ఈ ఘటనపై అధికారులు, పోలీసులు కూడా దృష్టిసారించారు. ఇక, గడిచిన 20 రోజుల్లో మొత్తం 600కుపైగా దేశీయ, అంతర్జాతీయ విమానాలకు బెదిరింపులు రాగా.. అవన్నీ ఫేక్ అని తేలింది. ఈ బెదిరింపులన్నీ సోషల్ మీడియా ద్వారానే ఎక్కువగా వచ్చినట్లు అధికార వర్గాలు తెలిపాయి. మరోవైపు ఇలాంటి బెదిరింపులపై కేంద్రం తీవ్రంగా స్పందించింది. ఇలాంటి ఘటనలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది.

## కెనడా అధికారికి భారత్ సమన్లు

(మొదటి పేజీ తరువాయి)

హెూం మంత్రి అమిత్ షా ఆదేశించారని ఆరోపించింది.అయితే అమిత్‌షాపై కెనడా మంత్రి చేసిన ఆరోపణలను భారత్ కొట్టిపారేసింది. ఇవి అవాస్తవమని, నిరాధారమైనవని పేర్కొంది. ఈ మేరకు కెనడియన్ హైకమిషన్ ప్రతినిధిని పిలిపించి ఆయనకు నోటీసులు అందించింది. ఆరోపణలను నిరసిస్తూ ఒక నోట్‌ను అధికారికి అందజేసింది.ఈ మేరకు విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ మాట్లాడుతూ.. కెనడా చేసిన తాజా ఆరోపణలపై.. ఆదేశ హైకమిషన్ ప్రతినిధిని పిలిపించామని తెలిపారు. 'కమిటీ ముందు కెనడా డిప్యూటీ మినిస్టర్ డేవిడ్ మారిసన్ కేంద్ర హెూం మంత్రిపై చేసిన ఆరోపణలు అసంబద్ధమైనవి, నిరాధారమైనవి. ఈ ఆరోపణలపై భారత్ తీవ్ర నిరసన వ్యక్తం చేస్తోంది.' అని ఆయను జారీ చేసిన నోట్‌లో పేర్కొన్నట్లు తెలిపారు.

## ఎక్స్ ఉద్యోగులకు మస్క్ షాక్

(మొదటి పేజీ తరువాయి)

ఖర్చులు తగ్గించు కోవడంలో భాగంగా ఉద్యోగులకు ఉద్వాసన పలుకుతున్నాయి. విడతల వారీగా ఉద్యోగులను ఇంటికి పంపుతున్నాయి. తాజాగా బిలియనీర్ ఎలాన్ మస్క్ ఆధీనంలోని మైక్రోబ్లాగింగ్ సైట్ ఎక్స్ తన ఉద్యోగులకు షాక్ ఇచ్చింది. నవంబర్ 5న జరగున్న అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ అధ్యక్ష అభ్యర్థిగా బరిలోకి దిగిన మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను ప్రమోట్ చేయడంలో బిజీగాఉన్న మస్క్.. తన ఎక్స్ ప్లాట్‌ఫామ్‌లో ఉద్యోగులకు ఉద్వాసన పలికినట్లు తెలిసింది. తాజా రౌండ్‌లో ఎక్స్‌లోని ఇంజినీరింగ్ విభాగం ఉద్యోగులను తొలగించినట్లు అంతర్జాతీయ మీడియా పేర్కొంది. అయితే ఎంతమంది ఉద్యోగులను తొలగిస్తున్నది ఇంకా స్పష్టత రాలేదని సదరు నివేదిక తెలిపింది. రెండు నెలల క్రితం కంపెనీకి సంబంధించిన విషయాలపై ఉద్యోగులకు ఓ పేజీ నివేదిక ఇవ్వాలని ఎక్స్ కోరింది. దాని ఆధారంగా ఉద్వాసన పలికినట్లు సదరు నివేదిక పేర్కొంది. ఉద్యోగులకు మెయిల్స్ ద్వారా లేఆఫ్స్ సమాచారం అందించినట్లు తెలిసింది.

# ఈ భవనాలు అందరూ చూడాలి

(మొదటి పేజీ తరువాయి)

ఎంత ప్రయత్నించినా రుషికొండపై ఏం చేస్తున్నారో తెలియకుండా చేశారు. ఎన్జీటీ, హైకోర్టు, కేంద్ర ప్రభు త్వాన్ని మభ్యపెట్టారు. ఒక రాష్ట్ర ప్రభుత్వాన్ని అడ్డం పెట్టుకొని ఏ విధంగా చేయగలరో అనే దానికి ఇక్కడి పరిస్థితి ఒక ఉదాహరణ. నేను, నా మిత్రుడు పవన్ కల్యాణ్ కూడా ఇక్కడకు రావాలని ప్రయత్నించాం. ఎవరినీ రానీయకుండా చేశారు. ఇవాళ ఇక్కడ ఏం జరిగిందో ప్రజ లకు చెప్పాల్సిన అవసరం ఉంది.. ఆ అధికారం ప్రజలే మాకు ఇచ్చారు. రుషికొండ బీచ్.. విశాఖలోనే అత్యంత అందమైన ప్రాంతం. భవనాల్లో ఎక్కడ కూర్చున్నా సముద్రం వ్యూ కనిపించేలా కట్టారు. పూర్వం రాజులు, చక్రవర్తులు కూడా ఇలాంటి భవనాలు నిర్మించుకోలేదు""ఒక వ్యక్తి తన స్వార్థం కోసం ఇలాంటి పనులు చేశారు. ఇలాంటి విలాసవంతమైన భవనాలు నిర్మిస్తున్నారని ఊహించలేం. ప్రజాధనంతో ఇలాంటి భవనాలు కట్టుకోవడం దారుణం. ఈ భవనాలు చూసి ఆశ్చర్యం, ఉద్వేగం కలిగింది. బాత్ టబ్ కోసం రూ.36లక్షలు ఖర్చు చేశారు. ఫ్యాన్సీ ఫ్యాన్లు పెట్టారు. ఇలాంటి షాండ్లియర్లు కూడా నేనెక్కడా చూడలేదు. భవనాలకు మార్బుల్స్ విదేశాల నుంచి తీసుకొచ్చారు. చాలా దేశాలు తిరిగా.. ఎంతో మంది నేతలను చూశాను కానీ, ఎవరూ ఇలాంటి ప్యాలెస్‌లు కట్టుకోలేదు. దిల్లీ పెద్దలు కూడా విశాఖలోని నేవీ గెస్ట్‌హౌస్‌లోనే ఉన్నారు. పర్యాటకశాఖ కోసమే నిర్మించామని అనేకసార్లు చెప్పారు. పేదలను ఆదుకుంటామనేవారు ఇలాంటివి కట్టుకుంటారా""గత ప్రభుత్వం ఉత్తరాంధ్ర ప్రాజెక్టులకు రూ.400 కోట్లు కూడా ఖర్చు చేయలేదు. ఈ నిధులు ఖర్చు పెడితే రోడ్లపై గుంతలు పూడ్చటం పూర్తయ్యేది. ఇలాంటి వ్యక్తులు రాజకీయాల్లో పనికివస్తారా? ప్రజలు ఆలోచించాలి. ఈ భవనాలు అందరికీ చూపిస్తాం. వీటిని దేనికి వాడుకోవాలో నాకు అర్థం కావడం లేదు. ఇక్కడ క్యాంప్ ఆఫీస్ కట్టడం ఏమిటో అర్థం కాలేదు. ప్రజలంటే ఎంతో కొంత భయం ఉంటే సమాధానం చెప్పాలి. ప్రజాధనం దోచుకుని గతంలో ఊరికొక ప్యాలెస్ కట్టుకున్నారు. అధికారంలో శాశ్వతంగా ఉంటాననే భ్రమలతో ఇలాంటివి కట్టారు. విశాఖ ప్రజలను మోసం చేసేందుకు ఇలాంటి తప్పుడు పనులు చేశారు" అని చంద్రబాబు విమర్శించారు.

## 25 నుంచి పార్లమెంట్ సమావేశాలు

(మొదటి పేజీ తరువాయి)



2024కు కూడా ఈ పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో ఆమోద ముద్ర పడే అవకాశం ఉంది. 'వన్ నేషన్, వన్ ఎలక్షన్' ప్రతిపాదన, వక్ఫ్ సవరణ బిల్లు.. ప్రధానంగా ఈ పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ఈ రెండు అంశాల చుట్టూనే వాడీవేడిగా సాగనున్నాయి. 'వన్ నేషన్ -వన్ ఎలక్షన్' ప్రతిపాదనకు కేంద్ర కేబినెట్ ఇప్పటికే ఆమోదం తెలిపిన సంగతి తెలిసిందే. జమిలి ఎన్నికలపై మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ కమిటీ ఇచ్చిన నివేదికను మంత్రివర్గం ఏకగ్రీవంగా ఆమోదించింది. జమిలి ఎన్నికల నిర్వహణ కోసం 18 రాజ్యాంగ సవరణలను ఈ హైలెవల్ కమిటీ సిఫార్సు చేసింది. కాగా, వన్ నేషన్ వన్ ఎలక్షన్‌ను ప్రతిపక్షాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. పార్లమెంట్‌లో బిల్లును అడ్డుకుంటామని 15 విపక్ష పార్టీలు ఇప్పటికే హెచ్చరించాయి.దేశంలోని ఓటర్లు అందరూ లోక్ సభ, అసెంబ్లీ, స్థానిక సంస్థల ఎన్నికల కోసం ఒకేసారి ఓటు హక్కును వినియోగించు కోవడం. కేంద్ర, రాష్ట్ర, స్థానిక ప్రతినిధులను ఎన్నుకునేందుకు ఒకే సమయంలో కాకపోయినా... ఒకే ఏడాదిలో ప్రజలు ఓటేస్తారు.

## కొనసాగుతున్న ఉగ్రవాదులు ఏరివేత

- ఇద్దరు ఉగ్రవాదులను మట్టుబెట్టిన ఆర్మీ - కశ్మీర్ లోయలో ఉగ్రవాదుల కోసం తీవ్రంగా గాలింపు



**న్యూఢిల్లీ, నవంబరు 2 :** జమ్ము కశ్మీర్‌లో ఉగ్రవాదుల ఏరివేత కొనసాగుతోంది. తాజాగా అనంత్‌నాగ్ జిల్లాలో శనివారం ఉదయం ఎన్‌కౌ ంటర్ చోటు చేసుకుంది. ఇద్దరు ఉగ్రవాదులను భద్రతా బలగాలు మట్టుబెట్టాయి. ఈ ప్రాంతంలో ఉగ్రవాదులు నక్కి ఉన్నారన్న సమా చారంతో హాల్కన్ గలి ప్రాంతంలో భద్రతా బలగాలు, స్థానిక పోలీసులు సంయుక్త ఆపరేషన్ చేపట్టాయి. ఈ క్రమంలో ఉగ్రవాదులకు భద్రతా బలగాల మధ్య ఎదురు కాల్పులు చోటు చేసుకున్నాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు ఉగ్రవాదులు హతమయ్యారు. కాగా, కశ్మీర్ లోయలో శుక్రవారం ఉత్తరప్రదేశ్‌కు చెందిన వలస కార్మికులపై ఉగ్రవాదులు కాల్పులకు తెగబడిన చేసిన విషయం తెలిసిందే. ఈ కాల్పుల ఘటనలో ఇద్దరు కార్మికులు చనిపోగా.. ఇద్దరు గాయపడ్డారు. గాయపడిన వారిని శ్రీనగర్‌లోని జేవీసీ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనతో అప్రమత్తమైన భద్రతా బలగాలు కశ్మీర్ లోయలో ఉగ్రవాదుల కోసం తీవ్రంగా గాలింపు చేపడుతున్నారు. మరోవైపు శనివారం ఉదయం నుంచి శ్రీనగర్‌లోని ఖాన్యార్ ప్రాంతంలో తుపాకుల మోత మోగుతోంది. ఇక్కడ ఉగ్రవాదులకు, భద్రతా బలగాలకు మధ్య ఎదురుకాల్పులు జరుగుతున్నట్లు కశ్మీర్ జోన్ పోలీసులు తెలిపారు. శుక్రవారం యూపీకి చెందిన ఇద్దరు వలస కార్మికులపై ఉగ్రవాదులు కాల్పులు జరిపిన విషయం తెలిసిందే. దీంతో అప్రమత్తమైన భద్రతా బలగాలు, పోలీసులు సంయుక్తంగా ఆ ప్రాంతంలో కార్డన్‌సెర్చ్ ఆపరేషన్ ప్రారంభించాయి. ఈ క్రమంలో భద్రతా బలగాలపై ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. అప్రమత్తమైన భారత దళాలు.. వారిపై ఎదురు కాల్పులకు దిగారు. ప్రస్తుతం అక్కడ ఎదురుకాల్పులు కొనసాగుతున్నట్లు పోలీసులు తెలిపారు. ఇప్పటి వరకూ ఇరువైపులా ఎలాంటి ప్రాణ నష్టం జరిగినట్లు నివేదికలు లేవని వెల్లడించారు.

# ఆధారాలు ఉంటే చూపండి

(మొదటి పేజీ తరువాయి)

చెయ్యి అని మంత్రి నిమ్మల రామానాయుడు ఎద్దేవా చేశారు. పోలవరం ప్రాజెక్టు ఎత్తుని 41.15 మీటర్లకు కుదించేలా కేంద్రంతో చంద్రబాబు రహస్య ఒప్పందం చేసుకున్నారని..ఆ విషయాన్ని గోప్యంగా ఉంచినట్టు అంబటి ఆరోపించడం చూస్తే ఆయన మానసిక స్థితి సరిగా లేదేమోననే అనుమానం కలుగుతోందన్నారు. పోలవరం ప్రాజెక్టు ఎత్తు తగ్గించినట్లు ఆధారాలుంటే చూపించాలని నిమ్మల సవాల్ చేశారు. నిద్రపోయే వాళ్లను లేపొచ్చు కానీ.. నిద్ర నటించే వారిని ఎవరూ లేపలేరని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. అంబటికి అన్నీ తెలుసు.. అయినా వాళ్ల పార్టీ అధినేత మెప్పుకోసం చెప్పిన అబద్ధాలనే పదేపదే చెబుతున్నారని మండిపడ్డారు. ఈ మేరకు 'ఎక్స్'లో అంబటి రాంబాబు చేసిన ట్వీట్‌కు నిమ్మల కౌంటర్ ఇచ్చారు."పోలవరం ఎత్తు తగ్గిసు_న్నట్లు ఎవరు చెప్పారు? ప్రభుత్వానికి తెలియకుండా వైకాపా నేతలకు మాత్రమే సమాచారం పంపించారా? పోలవరం ప్రాజెక్టు ఎత్తు 45.72 మీటర్లకు పెంచి పూర్తి చేస్తామని మేం చెబితే సరిపోదా. ప్రధాని మోదీ, కేంద్ర జల్ శక్తి మంత్రితో చెప్పించాలా? కేంద్రం, రాష్ట్రంలోనూ ఎన్డీఏ ప్రభుత్వాలే ఉన్నాయి. కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలది ఒకటే మాట.. ఒకటే బాట. మా పార్టీ అధినేత చంద్రబాబుకి పోలవరం, అమరావతి రెండూ రెండు కళ్లు. ప్రగతి, సంక్షేమం ఆయనకు సమప్రాధాన్యమైనవి. పోలవరాన్ని సాంకేతిక సలహా మేరకు ముందుకు తీసుకెళ్తాం. పోలవరం ప్రాజెక్టుపై మాకు నూటికి నూరు శాతం చిత్తశుద్ధి ఉంది. ప్రాజెక్టును నిర్దేశిత సాంకేతిక ప్రమాణాల మేరకు నిర్మించి తీరుతాం. రాష్ట్ర ప్రజలకు జవాబుదారీగా ఉంటాం. వైకాపా నేతలు అబద్ధాలు, డైవర్షన్ పాలిటిక్స్ మానుకోవాలి" అని నిమ్మల హితవు పలికారు.

## లోకేశ్ అమెరికా పర్యటన విజయవంతం

(మొదటి పేజీ తరువాయి)

కొనసాగింది. వారం రోజుల పర్యటనలో 100కు పైగా దిగ్గజ కంపెనీల ప్రతినిధులతో వరుసగా భేటీ అయ్యారు. పరిశ్రమదారుల్లో నమ్మకం కలిగించడంలో మంత్రి సక్సెస్ అ య్యారు. రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకు గల అనుకూలతలతో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబు విజన్‌ను ఆవిష్కరించారు. ఐదేళ్ల విధ్వంసక పాలనలో దెబ్బతిన్న బ్రాండ్ ఏపీని పునరుద్ధరించడమే లక్ష్యంగా లోకేష్ టూర్ సాగింది. మంత్రి లోకేష్ ప్రతిపాదనలపై పలు దిగ్గజ కంపెనీలు సానుకూల సంకేతాలు ఇచ్చాయి. లోకేష్ భేటీల నేపథ్యంలో జనవరిలో దావోస్‌లో జరిగే పెట్టుబడుల సదస్సులో పెద్ద ఎత్తున ఒప్పందాలు జరిగే అవకాశం ఉంది. లోకేష్ పర్యటన విజయవంతంపై ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక వర్గాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. అమెరికాలో లోకేష్ బిజీబిజీగా గడిపారు. దిగ్గజ కంపెనీలతో భేటీ అవుతూ ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ఇది మంచి అవకాశం అంటూ పారిశ్రామిక వేత్తలకు వివరించారు. ఈ క్రమంలో ఏపీలో పరిశ్రమల ఏర్పాటుకు దిగ్గజ కంపెనీలు ముందుకు వస్తున్నట్లు తెలుస్తోంది. కంపెనీలు వస్తే రాష్ట్రంలో చాలా మందికి ఉపాధి లభించే అవకాశం ఉంది. జగన్ హయాంలో ఎక్కడా కూడా పరిశ్రమలు పెట్టేందుకు ఎవరూ ముందుకు రాని పరిస్థితి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఏపీ అభివృద్ధే లక్ష్యంగా దూసుకెళ్తోంది. అయితే జగన్ అమెరికా వెళ్లినా, ఢిల్లీకి వెళ్లినా స్వప్రయోజనాల కోసమే తప్ప రాష్ట్ర అభివృద్ధి గురించి ఆలోంచించిన పరిస్థితి లేదు. గత ఐదేళ్లలో పెట్టుబడుల ఊసే లేని నవ్యాంధ్రకు పెట్టుబ దులను తీసుకురావడమే లక్ష్యంగా ఏపీ మంత్రి లోకేష్ అమెరికా పర్యటన సాగింది. ప్రముఖ దిగ్గజ కంపెనీల అధిపతులతో విస్తృతంగా చర్చించారు. ఏపీలో ఏఏ రంగాలలో పెట్టుబడులకు అవకాశం ఉందో వివరించారు. ముఖ్యంగా ఐటీ, ఎలక్ట్రానిక్స్ పునరుద్పాదక ఇంధనం, ఎలక్ట్రానిక్ కార్లు, రియల్‌ఎస్టేట్ రంగంలోని ప్రముఖులతో సంప్రదింపులు జరిపి అమరావతి మొదలుకుని ఉత్తరాంధ్ర, గోదావరి, దక్షిణ కోస్తా, రాయలసీమ ప్రాంతాల అభివృద్ధికి దోహదపడే విధంగా ఆయా రంగాల్లో అవకాశాలపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఆయన పర్యటనలో సీఎంవో సంయుక్త కార్యదర్శి కార్తికేయ మిశ్రా కూడా పాల్గొన్నారు. గత నెల 25వ తేదీన హైదరాబాద్ నుంచి అమెరికా వెళ్లిన లోకేష్ మర్నాటి నుంచి వరుసగా వారం రోజుల పాటు అనేక సంస్థల సీఈవోలు, అధినేతలతో సమావేశమయ్యారు. శుక్రవారం అట్లాంటాలో ఎన్టీఆర్ విగ్రహావిష్కరణతో తన పర్యటనను ముగించుకున్న లోకేష్ భారత కాలమానం ప్రకారం ఈరోజు (శనివారం) ఉదయం స్వదేశానికి బయలుదేరుతారు.

# గప్పాలు కొట్టడం ఆపండి

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్ర రాజకీయాల్లో దుమారం రేపింది.అటు వైఎస్ జగన్, ఆయన చెల్లెలు, ఇటు ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధినేత్రి వైఎస్ షర్మిల మధ్య మాటల యుద్ధం నడిచింది.ఇప్పుడీ వివాదంపై నుంచి తన ఫోకస్‌ను మళ్లించారు షర్మిల. ప్రజా సమస్యలపై దృష్టి పెట్టారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సారథ్యంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న తెలుగుదేశం- జనసేన- భారతీయ జనతా పార్టీ సంకీర్ణ కూటమి ప్రభుత్వం వైఫల్యాలను ఎండగట్టే ప్రయత్నాల్లో ఉన్నారు.విద్యుత్ ఛార్జీలపై ఉద్యమించనున్నారు. ఈ నెల 5వ తేదీన రాష్ట్రవ్యాప్త ఆందోళనలకు పిలుపునిచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ తరఫున ధర్నాలు, రాస్తారోకోలు, బైఠాయింపులు నిర్వహించనున్నట్లు షర్మిల వెల్లడించారు. పార్టీ శ్రేణులందరూ ఇందులో పాల్గొనాలని సూచించారు.ప్రతి సంవత్సరం మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తూ పేద కుటుంబాల్లో దీపం పెట్టామని గప్పాలు కొట్టుకుంటున్న కూటమి సర్కార్.. విద్యుత్ సర్దుబాటు ఛార్జీలతో మరో వైపు వాతలు పెడుతోందని షర్మిల విమర్శించారు. ఒక చేత్తో ఇచ్చి మరో చేత్తో లాక్కోవడం అంటే ఇదేనని మండిపడ్డారు.ఉచిత సిలిండర్ల పథకం కింద ఏడాదికి ఇచ్చేది 2, 685 కోట్ల రూపాయలు కాగా.. ప్రజల దగ్గర నుంచి కరెంటు బిల్లుల రూపంలో ముక్కుపిండి అదనంగా వసూలు చేసేది రూ. 6,000 కోట్లని ఆరోపించారు. ఇంకా 3,000 కోట్ల రూపాయల భారం ప్రజలపై అదనంగా పడుతోందని అన్నారు.దీపం - 2 కింద వెలుగులు పక్కన పెడితే- కరెంటు బిల్లుల రూపంలో కుటుంబాల్లో కూటమి ప్రభుత్వం కారు చీకట్లను నింపుతోందని షర్మిల ధ్వజమెత్తారు. ఇదంతా గత వైసీపీ ప్రభుత్వంపై నెట్టేసి, తమకు సంబంధం లేదని, బిల్లుల వసూళ్లకు అనుమతి ఇచ్చింది ఏపీఈఆర్సీనే తప్ప.. తాము కాదని కూటమి చెబుతోండటం కుంటి సాకులే తప్ప మరొకటి కాదని అన్నారు.గత ప్రభుత్వం తొమ్మిది సార్లు ఛార్జీలు పెంచిందని, తాము అధికారంలోకి వచ్చాక ఒక్క రూపాయి కూడా అదనపు భారం మోపమని, అవసరమైతే 35 శాతం ఛార్జీలను తగ్గిస్తామని హామీలు సైతం చంద్రబాబు, పవన్ కల్యాణ్ హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని షర్మిల డిమాండ్ చేశారు. వైసీపీ ప్రభుత్వానికి కూటమి ఏంటి తేడా? అంటూ ఆమె నిలదీశారు.అయిదేళ్లల్లో వైసీపీ ప్రభుత్వం 35, 000 కోట్ల రూపాయల భారం మోపితే, చంద్రబాబు ప్రభుత్వం కూడా ఆ భారాన్ని కొనసాగించడం మొదలు పెట్టిందని మండిపడ్డారు. 6,000 కోట్ల రూపాయల భారం ప్రజలపై మోపడం భావ్యం కాదని, కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ నుంచి సాయం తీసుకుని రావాలని అన్నారు.

## కేరళ ఎక్స్‌ప్రెస్ ఢీకొని..

- రైల్వే ట్రాక్‌పై పనిచేస్తున్న నలుగురు దుర్మరణం

**తిరువనంతపురం,నవంబర్ 2 :** కేరళ ఎక్స్‌ప్రెస్ ఢీకొని నలుగురు పారిశుద్ధ్య కార్మికులు మృతి చెందారు. శనివారం(నవంబర్ 2) మధ్యాహ్నం 3:30 సమయంలో షోరనూర్ రైల్వే స్టేషన్ సమీపంలో ఈ ఘటన చోటుచేసుకుంది. మృతులు షోరనూర్ వంతెన సమీపంలోని రైల్వే ట్రాక్‌పై చెత్తను తొలగిస్తున్న సమయంలో ఈ ప్రమాదం జరిగింది. సిబ్బంది ట్రాక్‌కి ఇరువైపులా చెత్తను తొలగిస్తున్న సమయంలో ఈ ప్రమాదం జరిగినట్లు రైల్వే అధికారులు తెలిపారు. శుభ్రపరుస్తున్న ట్రాక్‌పైనే రైలు వెళ్తుందని వారు ఊహించలేదని, ట్రైన్ వేగంగా దూసుకు రావడంతో తప్పించుకోలేకపోయారని వెల్లడించారు. మృతుల్లో ఇద్దరు మహిళలు, ఇద్దరు పురుషులు ఉన్నారు. వీరిని తమిళనాడులోని సేలంకు చెందినవారిగా గుర్తించారు. ఈ ఘటనలో ముగ్గురి మృతదేహాలు లభ్యం కాగా, నాలుగో వ్యక్తి మృతదేహం నదిలో పడిపోయింది. దాన్ని వెలికితీసేందుకు సిబ్బంది గాలింపు చర్యలు చేపట్టారు

## 'మెట్రో' రెండు దశకు గ్రీన్ సిగ్నల్

**పరిపాలనా అనుమతులు మంజూరు**



**హైదరాబాద్,నవంబరు 2 (ఆంధ్రపత్రిక):** హైదరాబాద్ మెట్రో రైలు రెండో దశ పనులకు మార్గం సుగమమైంది. రెండో దశ నిర్మాణానికి రాష్ట్రం ప్రభుత్వం పరిపాలనా అనుమతులను జారీ చేసింది. ఈ రెండో దశలో 76.4 కిలోమీటర్ల మేర మెట్రో రైలు నిర్మాణ పనులు చేపట్టేందుకు అనుమతి లభించింది. ఈ మేరకు ప్రభుత్వం జీవోను జారీ చేసింది. ఇందులో నాగోల్ నుంచి శంషాబాద్, ఎల్‌బి నగర్ నుంచి హయత్ నగర్, రాయదుర్గం నుంచి నియో పోలీస్, మియాపూర్ నుంచి పటాన్‌చెరు కారిడార్లు ఉన్నాయి. మెట్రో రెండో దశకు అంచనా వ్యయం రూ. 24,269 కోట్లు.గా ఉంటుందని భావిస్తున్నారు. ఇందులో రాష్ట్ర ప్రభుత్వం వాటా రూ. 7, 313 కోట్లు. హైదరాబాద్ మెట్రో మొదటి దశలో మూడు కారిడార్లలో కలుపుకుని మొత్తం 69 కిలోమీటర్ల మేర నిర్మాణం జరిగింది. మొదటి దశ ప్రాజెక్టుకు రూ. 22 వేల కోట్లు ఖర్చైంది. హైదరాబాద్ మెట్రో ద్వారా ప్రస్తుతం రోజుకు దాదాపు 5 లక్షల మంది ప్రయాణం చేస్తున్నారు. రెండో దశ కూడా అందుబాటులోకి వస్తే రోజుకు మరో 8 లక్షల మంది మెట్రోలో ప్రయాణించే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. రెండో దశ నిర్మాణ పనులు అయిదు కారిడార్లలో మొత్తం 76.4 కిలో మీటర్ల మేర జరగనున్నాయి. కేంద్ర- రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో పాటు పీపీపీ విధానంలో మెట్రో రెండో దశ పనులు జరగబోతున్నాయి. ఈ భాగస్వామ్యంలో రాష్ట్ర ప్రభుత్వం వాటా 30 శాతం అంటే రూ. 7, 313 కోట్లు. కేంద్ర ప్రభుత్వం వాటు 18 శాతం అంటే 4,230 కోట్లు. మిగిలిన 52 శాతం నిధులను రుణాలతో పాటు పీపీపీ విధానంలో సమకూర్చుతారు. అలాగే కొత్తగా నిర్మించబోయే ఫ్యూచర్ సిటీకి కూడా ఇందులో ప్రణాళిక చోటుచేసుకుంది.

## మౌలిక సదుపాయాలన్నీ కల్పిస్తాం..!

(మొదటి పేజీ తరువాయి)

సీఆర్‌డీఏ కమిషనర్ భాస్కర్ తెలిపారు. సమావేశం అనంతరం కమిషనర్ మాట్లాడుతూ.. " అమరావతికి రుణాలు ఇచ్చే సమయంలోనే ఇళ్లు కట్టాలని పలువురు కోరారు. బయట నుంచి వచ్చే వారికీ ఇళ్లు మంజూరు చేస్తాం. 10 మిలియన్ డాలర్ల పెట్టుబడి వస్తే మిలియన్ డాలర్ల రాయితీ ఇస్తారు. మౌలిక సదుపాయాలన్నీ కల్పిస్తాం.. ఇవన్నీ ఒప్పందంలో భాగమే. రైతులు చెప్పిన 90 శాతం అంశాలు ఒప్పందంలో ఉన్నావే. కోర్టు కేసులపై త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకుంటుంది. ఈ ఒప్పందాలు పూర్తయితే ఇంకా రుణాలు ఇచ్చేందుకు ముందుకు వస్తారు. దాదాపు రూ.30 వేల కోట్ల రుణం ఇచ్చేందుకు అవకాశం ఉంది. ఈ నెల 11న రుణాల మంజూరుపై సంతకాలు చేస్తారు. రుణాలు వచ్చిన వెంటనే అమరావతి నిర్మాణం ప్రారంభిస్తాం" అని కమిషనర్ వెల్లడించారు. అమరావతి నిర్మాణంలో భాగం అవుతున్నందుకు సంతోషంగా ఉందని ప్రపంచ బ్యాంకు ప్రతినిధి అన్నారు. ఇది ప్రజా రాజధాని అని.. వారి భాగస్వామ్యం అవసరం అని అభిప్రాయపడ్డారు. భవిష్యత్తులోనూ ప్రపంచ బ్యాంకు సహకారం ఉంటుందన్నారు.

# ఎర్రన్నకు ముఖ్యమంత్రి ఘన నివాళి

## శ్రీకాకుళం ఆర్అండ్‌బీ అతిథి గృహంలో చిత్రపటానికి పూలమాలలు



**శ్రీకాకుళం, నవంబరు 2 (ఆంధ్రపత్రిక):** కేంద్ర మాజీ మంత్రి, దివంగత నేత కింజరాపు ఎర్రన్నాయుడు 12వ వర్ధంతి సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఘనంగా నివాళు లర్పించారు. శుక్రవారం దీపం పథకం-2 ప్రారంభోత్సవం నేపథ్యంలో జిల్లాకు వచ్చిన ఆయన ఆర్ అండ్‌బి గృహంలో రాత్రి బస చేశారు. శనివారం ఆయన బసచేసిన ఆర్అండ్‌బీ అతిథి గృహం వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమంలో దివంగత నేత ఎర్రన్నాయుడు చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఎర్రన్నాయుడు కుటుంబ సభ్యులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ తనకి ఎంతో అత్యంత ఆప్తుడు, అనునిత్యం ప్రజల కోసం పరితపించిన ఎర్రన్నా యుడు ప్రజల సేవలోనే తుది శ్వాస విడిచారని గుర్తు చేసుకున్నారు. తెలుగు ప్రజలకు, మరీ ముఖ్యంగా శ్రీకాకుళం జిల్లా ప్రజల కోసం ఆయన చేసిన సేవలు మరువలేనివని, టీడీపీకి అంకిత భావంతో సేవలు అందించిన నాయకుడుగా ఆయన చిరకాలం గుర్తుండి పోతారని చెప్పారు. తరాలు గడిచినా తరగని ఖ్యాతి పొందిన ఆయనకు ఘన నివాళి అర్పిస్తున్నానని చంద్రబాబు చెప్పారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడు, ఎమ్మెల్యేలు కూన రవికుమార్, గొండు శంకర్, గౌతు శిరీష, బగ్గు రమణమూర్తి, బెందాళం అశోక్, జిల్లా పార్టీ అధ్యక్షుడు కలమట వెంకటరమణ, పట్టణ అధ్యక్షుడు మాదారపు వెంకటేశ్, దోల జగన్‌తో పాటు పలువురు టీడీపీ శ్రేణులు పాల్గొన్నారు.



తిరుమలలోని అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకొన్న ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఉత్తర ప్రదేశ్‌రాష్ట్రంలోని మధుర నియోజకవర్గ బీజేపీ పార్లమెంట్ సభ్యులు మరియు ప్రముఖ హీరోయిన్ హేమామాలిని వారి కూతురు ప్రముఖ బాలీవుడ్ హీరోయిన్ ఈషా డియోల్.

# గుంతలు లేని రోడ్డే మా ధ్యేయం



- గత పాలకుల వల్ల గర్భిణులు రోడ్ల మీదే ప్రసవాలు
- మంచి రోడ్లు నాగరికతకు చిహ్నం
- సంక్రాంతి వరకు గుంతల రోడ్లు కనిపించొద్దు :
- సీఎం నారా చంద్రబాబు

**అమరావతి, నవంబరు 2 (ఆంధ్రపత్రిక) :** రాష్ట్రంలో గుంతలు లేని రోడ్డే తమ ధ్యేయం అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. జిల్లాలో పర్యటించిన ముఖ్యమంత్రి పరవాడలో గుంతలు పడిన రోడ్లను పూడ్చే కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం స్థానిక ప్రజలను ఉద్దేశించి సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. గుంతలు లేని రోడ్లకు శనివారం అనకాపల్లి జిల్లాలోని వెన్నెలపాలెంలో శ్రీకారం చుట్టామని తెలిపారు. గుంతల రోడ్లు నరకానికి రహదారులు అని.. రోడ్ల మీద గర్భిణీలు డెలివరీ అయ్యారని..ఈ పాపం గత పాలకులదే అంటూ మండిపడ్డారు. గుంతల రోడ్ల వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగాయని ఎంతోమంది చనిపోయారని అయినా గత ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. ఐదేళ్లలో రహదారుల కోసం కేవలం రూ.1000 కోట్లు ఖర్చు పెట్టారన్నారు. మంచి రోడ్లు నాగరికతకు చిహ్నమని.. అభివృద్ధికి ఆనవాళ్లు మంచి రహదారులు అని చెప్పుకొచ్చారు. వచ్చే సంక్రాంతికి రాష్ట్రంలో గుంతలు లేని రోడ్లు ఉండాలన్నారు. వర్షం వస్తే గతంలో రోడ్లు స్విమ్మింగ్ పూల్‌ను తలపించే విధంగా ఉన్నాయన్నారు. రౌడీ రాజకీయాలు వద్దని.. అభివృద్ధి రాజకీయాలు కావాలని వెల్లడిరచారు.

"నేను ఎక్కడకు వెళ్ళినా పరదాలు లేవు, చెట్లు కొట్టడం లేదు. మళ్లీ రాష్ట్రానికి మంచి రోజులు వచ్చాయి. మంచి రోడ్లు వస్తాయి" అని తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాలను, మద్యాన్ని తాకట్టు పెట్టి డబ్బులు తెచ్చారని వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేయాలన్నారు. డబ్బులు ఊరికనే రావు... సంపద సృష్టిస్తే డబ్బులు వస్తాయన్నారు. రూ.860 కోట్లు తో రాష్ట్రంలో మొత్తం గుంతలు పూడుస్తున్నామన్నారు.రాష్ట్రంలో జగన్ విధ్వంసం సృష్టించారన్నారు. గాడి తప్పిన వ్యవస్థలను...గాడిలో పెడతానని తెలిపారు. రానున్న రోజుల్లో అన్ని రోడ్లు వేస్తామని ఇందుకోసం ఒక పక్కా ప్రణాళిక వేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.



శ్రీ కపిలేశ్వరాలయంలో కార్తీక మాస మహోత్సవాలు ప్రారంభం



రుషికొండపై నిర్మించిన భవనాలను మంత్రులు, ఎమ్మెల్యేలతో కలిసి పరిశీలించిన సీఎం చంద్రబాబు

# మల్లవరం గ్రామ అభివృద్ధికి కృషి చేస్తా

## రాష్ట్ర మంత్రి కొలుసు పార్థ సారధి





**నూజివీడు నవంబర్ 2 (ఆంధ్రపత్రిక) :** ఏలూరు జిల్లా భీమడోలు మండలం మల్లవరం గ్రామ అభివృద్ధి కి అవసరం అయితే 30లక్షలు రూపాయలు వ్యయం చేస్తామని రాష్ట్ర గృహ నిర్మాణం,సమాచార పౌర సంబందాల శాఖ మంత్రి శ్రీ కొలుసు.పార్ధసారధి గారు అన్నారు.భీమడోలు మండలం మల్లవరం గ్రామంలో యాదవ సంఘము నేత స్వర్గీయ శ్రీలి బోయిన.చిన సత్యనారాయణ గారి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొని ఆయన విగ్రహన్నీ ఆవిష్కరించారు.ఈ సందర్బంగా ఏర్పాటు అయిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ గ్రామంలో ఉన్న సమస్యలను తమ దృష్టికి తీసుకొని రావాలని,జిల్లా అధికారులుతో మాట్లాడి వాటిని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.ఉంగుటూరు శాసనసభ్యులు శ్రీ పీ.ధర్మరాజు గారు ఈ గ్రామం అభివృద్ధికి 10లక్షలు రూపాయిలు కేటాయిస్తానని అన్నారని,జిల్లా అధికారులు తో మాట్లాడి మిగతా నిధులను మంజూరు చేయిస్తానని మంత్రి హామీ ఇచ్చారు.ఈ గ్రామ అభివృద్ధికి స్వర్గీయ బోయిన.చిన సత్యనారాయణ చాలా కృషి చేశారని,ఆయన విగ్రహం గ్రామంలో ఏర్పాటు చేయటం మంచి పరిణామం అని,ఈ కార్యక్రమంలో పాల్గొనటం ఆనందంగా ఉందని మంత్రి శ్రీ పార్ధ సారధి గారు అన్నారు.ఉంగుటూరు శాసన సభ్యుడు శ్రీ పీ.ధర్మ రాజు మాట్లాడుతూ మల్లవరం గ్రామ అభివృద్ధికి సహకరించాలని మంత్రికి విజ్ఞప్తి చేసేరు.ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు శ్రీ బీద.మస్తాన్ రావు,మాజీ శాసనసభ్యుడు శ్రీ గంటా.మురళి,ఏలూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శ్రీ గన్ని.వీరాంజినేయులు, ఉమ్మడి కృష్ణా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీ రొంగడి.కృష్ణ యాదవ్,యాదవ సంఘం నాయుకులు శ్రీ గోపలకృష్ణ,శ్రీ నేరుసు.రాంబాబు, నెరుసు సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు







శనివారం విజయవాడలోని ఇంద్రకీలాద్రిపై ఉన్న కనకదుర్గ ఆలయంలో కార్తీక మాసం సందర్భంగా "గాజుల మహోత్సవం" సందర్భంగా కంకణ హారాన్ని సిద్ధం చేస్తున్న దృశ్యం

ఆంధ్రపత్రిక ఫొటోలు: సిహెచ్.విజయభాస్కర్



కనకదుర్గ ఆలయంలో కార్తీక మాసం సందర్భంగా భక్తులు పూజలు నిర్వహించారు.

Printed and Published by KANCHARLA RAMAIAH on behalf of Nageswara Rao Estates Private Limited,Printed at Jagati Publications Limited, Sakshi Press, SY.No.481, Phase-2, Jawahar Autonagar, Vijayawada-520007 Andhra Pradesh, and Published from D.NO.29-28-34, Dasari vari street, Suryaraopeta,Vijayawada-520002, KRISHNA DISTRICT-ANDHRA PRADESH, Editor : KANCHARLA RAMAIAH. Excutive editor V.VIJAYALAKSHMI. RNI no. 10721/65 Mobile:9849998069, Email:andhrapatrikadaily@gmail.com